మరవరాని మన చరిత్ర
రూ॥40/-
పేజీలు:40

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిలప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 07, సంచిక: 212 | బుధవారం | 03-07-2024 | కరీంనగర్ Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar పేజీలు: 8+8 | వెల రూ. 5.00

విజయవాడలో ఈనెల8న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సభకు సిఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న ఎపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

మహా విషాదం

యుపిలోని హత్రాస్‌లో తొక్కిసలాట

116 మందికిపైగా దుర్మరణం

ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఘటన

మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

రాష్ట్రపతి, ప్రధాని, రాహుల్‌గాంధీ సహా పలువురు దిగ్భ్రాంతి

హత్రాస్ : ఉత్తర్‌ప్రదేశ్‌లోని హత్రాస్ పెను విషాదం చోటుచేసుకుంది. ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారీ తొక్కిసలాటలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాదాపు 116 మంది ప్రాణాలు కోల్పోయారు. రతిభాన్‌పుర్‌లో జరిగిన సత్సాంగ్ కార్యక్రమ సమయంలో తొక్కిసలాట జరగడంతో ఈ దుర్ఘటన సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వారిలో మహిళలు చిన్నారులు ఉన్నారు. వెంటనే వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ దుర్ఘటనపై హాథ్రస్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశీష్ కుమార్ మాట్లాడుతూ.. 'జిల్లా అధికార యంత్రాంగం ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేస్తోంది. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నాం. 120 మంది వరకు మృతిచెందినట్లు వైద్యులు చెబుతున్నారు. ఇది ఓ ప్రైవేటు కార్యక్రమం. సబ్ డివిజినల్ మెజిస్ట్రేట్ అనుమతి ఇచ్చారు. అధికారులే భద్రతా ఏర్పాట్లు చేశారు. కానీ, మిగతా ఏర్పాట్లను నిర్వాహకులే చేసుకున్నారు. క్షతగాత్రులు, మృతుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలపైనే దృష్టిసారించాం'' అని తెలిపారు. దీనికితోడు ఎటా జిల్లాకు చెందిన 27మంది మృతి చెందినట్లు అక్కడి అధికారులు ధ్రువీకరించారు.''ఇప్పటివరకు పలు మృతదేహాలను పోస్టుమార్టం కోసం తీసుకువచ్చారు. గాయపడినవారికి చికిత్స అందుతోంది. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడవుతాయి' అని ఇటా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉమేశ్ త్రిపాఠి మీడియాకు వెల్లడించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారని అధికారులు తెలిపారు.

రంగంలోకి సిఎం

తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఉత్తర్‌ప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వెంటనే సహాయక చర్యలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. సహాయక చర్యలను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలిస్తున్నారు. సహాయక చర్యలు వేగవంతం చేయడానికి ఇద్దరు మంత్రులు, చీఫ్ సెక్రటరీ, డిసిపిని ఘటనాస్థలికి పంపారు. వీరంతా ప్రత్యేక విమానంలో హత్రస్‌కు వెళ్లారు. అంతేకాకుండా ఈ ఘటనపై నివేదిక సమర్పించాలని హోం శాఖ అదనపు కార్యదర్శి దీపక్ కుమార్‌ను సిఎం ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున, క్షతగాత్రులకు రూ.50 చొప్పున పరిహారం అందించాలని సిఎం యోగి ఆదేశాలు జారీ చేశారు. ఈవెంట్ నిర్వాహకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కూడా ఆదేశాలు ఇచ్చారు. హత్రాస్ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తదితరులు విచారం వ్యక్తం చేశారు.

అన్నింటిపై పట్టుండాలి

ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలి

ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దు

వారానికో రోజు క్షేత్ర స్థాయి పర్యటన

నెలకోసారి జిల్లా అధికారులతో సమీక్ష

ఐఎఎస్ అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం

ప్రజాపక్షం / హైదరాబాద్

ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఐఎఎస్ అధికారులందరూ విధిగా తమ పరిధిలోని శాఖలు, విభాగాలపై పట్టు సాధించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రజా పాలనను అందించేందుకు అందరూ బాధ్యతగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలను ఎప్పటికప్పుడు నేరుగా సిఎంఓతో పంచుకోవాలని, ఒక్కో అధికారి ఒక్కో ఫ్లాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని అన్నారు. తమ శాఖల పనితీరును మెరుగుపరిచేందుకు అవసరమైన ప్రక్షాళన చేసుకోవాలని తరువాయి 2లో

సమాజాన్ని పీడిస్తున్న డ్రగ్స్

3 లో

ఇది ఊతకర్రల ప్రభుత్వం

మోదీ సర్కార్‌పై విరుచుకుపడిన ప్రతిపక్షాలు

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా బిజెపి నాయకులు అవలంభించిన 'అహంకార, ప్రతీకార' చర్యల వల్లే ప్రధాని నరేంద్రమోదీకి ప్రజాదరణ తగ్గిందని ప్రతిపక్ష నాయకులు అన్నారు. ఫలితంగా కేంద్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరిచేందుకు కూటమిలోని భాగస్వాములపై ఆధారపడాల్సి వచ్చిందని విమర్శించారు. మంగళవారం లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చలో తృణమూల్ కాంగ్రెస్ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ మాట్లాడారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలు దేశంలో మార్పునకు నాంది పలికాయని, కేంద్రంలో అస్థిర ప్రభుత్వం, బలమైన ప్రతిపక్షం ఏర్పడడానికి కారణమయ్యాయని అన్నారు. ప్రధాని మోదీ ఇప్పుడు ప్రభుత్వాన్ని నడపడానికి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టిడిపి, నితీశ్ కుమార్ నేతృత్వంలోని జెడియు అనే రెండు ఊతకర్రలను ఉపయోగించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. కాంగ్రెస్ సభ్యుడు కెసి వేణుగోపాల్ తరువాయి 2లో

అభివృద్ధిని చూసే అధికారమిచ్చారు

సానుభూతి కోసమే రాహుల్ కొత్త డ్రామా

లోక్‌సభలో ప్రధాని మోదీ

మణిపూర్, నీట్ అంశాలపై మాట్లాడాలన్న ప్రతిపక్షాలు

నినాదాలతో నిరసన తెలిపిన విపక్ష ఎంపిలు

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలు పరిపక్వతతో తీర్పునిచ్చారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వరుసగా మూడోసారి తాము అధికారంలోకి రావడంతో కొందరు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని కాంగ్రెస్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో జరిగిన చర్చకు ప్రధాని మోదీ మంగళవారం సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విమర్శల దాడి చేశారు. ఎన్ని అసత్యాలు చెప్పినా లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మళ్లీ ఘోర ఓటమి తప్పలేదని, వారి బాధను అర్థం చేసుకోగలనని హేళన చేశారు. దేశ ప్రజల తమ అభివృద్ధిని చూసే మరోసారి అధికారం ఇచ్చారని తరువాయి 2లో

213 మంది ఖైదీలకు క్షమాభిక్ష

నేడే విడుదల

ప్రజాపక్షం/హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డికి ఖైదీల కుటుంబ సభ్యులు దరఖాస్తు

సత్ప్రవర్తన నేపథ్యంలో ముందస్తు విడుదల

రాష్ట్ర ప్రభుత్వం 213 మంది ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించింది. దీర్ఘకాలంగా జైళ్లలో మగ్గుతున్న తమ కుటుంబ సభ్యులను విడుదల చేయాలంటూ ఖైదీల కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా పాలనలో దరఖాస్తులు అందజేశారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ఆధారంగా ఖైదీల ముందస్తు విడుదలకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. దరఖాస్తులను పరిశీలించిన సీనియర్ అధికారులు, అర్హులైన వారి వివరాలను హైలెవల్ కమిటీ ముందుంచారు. హైలెవల్ కమిటీ విడుదలకు అర్హులైన ఖైదీల తరువాయి 2లో

రేపు భారత్ బంద్

విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు

ప్రజాపక్షం/హైదరాబాద్

నీట్ పరీక్షను రద్దు చేసి,తిరిగి పరీక్షను నిర్వహించాలని,పేపర్ లికేజీ కుంభ కోణంపై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జీతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 4న చేపట్టనున్న 'భారత్‌బంద్'ను జయప్రదం చేయాలని విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి పిలుపునిచ్చింది. 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రధాని మోదీ మౌనం వీడాలని డిమాండ్ చేసింది. రాష్ట్రాలకే నీట పరీక్ష నిర్వహించుకునే అధికారం కల్పించాలని శాసనసభలో తీర్మానం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరింది. ఐక్య కార్యాచరణ సమితి నాయకులు ఎంఎల్‌సి బల్మూరు వెంకట్(ఎన్ఎస్‌యుఐ), పుట్టలక్ష్మణ్, పుట్ట లక్ష్మణ్(ఎఐఎస్ఎఫ్), కల్లూరు ధర్మేంద్ర(ఎఐవైఎఫ్), సయ్యద్ సలీంపాష(టివైఎస్), మాసంపల్లి అరుణ్‌కుమార్ (విజెఎస్), రజనీ కాంత్, మమత(ఎస్ఎఫ్ఐ), ప్రదీప్, సాగర్ (పివైఎల్), కోట రమేష్ (డివైఎఫ్ఐ), రామకృష్ణ, శ్రీకాంత్ (పిడిఎస్‌యు) తదితరుల ప్రతినిధిబృందం తరువాయి 2లో

కొలువుల జాతర

ఆర్‌టిసిలో 3035 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి

ప్రజాపక్షం/హైదరాబాద్/కరీంనగర్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ (టిజిఎస్ ఆర్‌టిసి)లో ఖాళీగా ఉన్న 3035 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆర్‌టిసి ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపిన అన్ని పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ 3035 పోస్టుల్లో 2000 డ్రైవర్, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూపరింటెండెంట్(మెకానిక్), 84 డిప్యూటీ సూపరింటెండెంట్(ట్రాఫిక్), 25 డిపో మేనేజర్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, 23 అసిస్టెంట్ ఇంజనీర్(సివిల్), 15 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్, 11 సెక్షన్ ఆఫీసర్(సివిల్), 7 మెడికల్ ఆఫీసర్(జనరల్), 7 మెడికల్ ఆఫీసర్(స్పెషాలిస్ట్) పోస్టులు ఉన్నాయి.

పదేళ్ల తర్వాత టిజిఎస్ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీ

టిజిఎస్ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 3035 పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం తరువాయి 8లో

భారీ ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్‌లో 11మంది మావోయిస్టులు హతం

అడవిని జల్లెడ పడుతున్న 1400 మంది బలగాలు

ప్రజాపక్షం/భద్రాచలం

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరో సారి దద్దరిల్లింది. ఆ రాష్ట్రంలోని నారాయణ్‌పూర్ జిల్లా కుర్రెవాయి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 11 మంది మావోయిస్టులు హతమయ్యారు. 1400 మందితో కూడిన డిఆర్‌జి, సిఆర్‌పిఎఫ్, ఎస్టిఎఫ్, పోలీసు బలగాలు అడవిని జల్లెడపడుతున్నాయి. ఈ క్రమంలో మావోయిస్టులు అబూజ్ మడ్ దండకారణ్యంలో తారసపడటంతో ఇరు వర్గాల మధ్య భీకర ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. సుమారు ఉదయం 10 గంటల నుండి మొదలైన కాల్పులు సాయంత్రం వరకు కొనసాగాయి. మావోయిస్టుల వైపు నుండి కాల్పులు ఆగిపోవడంతో ఘటనా తరువాయి 8లో

6న ప్రజాభవన్‌లో తెలుగు రాష్ట్రాల

ముఖ్యమంత్రుల సమావేశం

ఎపి సిఎం ప్రతిపాదనకు సిఎం రేవంత్‌రెడ్డి సానుకూల స్పందన

చంద్రబాబును ఆహ్వానిస్తూ లేఖ

ప్రజాపక్షం / హైదరాబాద్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మధ్య గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ముందడుగు వేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని ఇరు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం తరపున చంద్రబాబును తాము సాదరంగా ఆహ్వానిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జూలై 6న హైదరాబాద్‌లోని మహాత్మాజ్యోతిరావు పూలే భవన్‌లో సమావేశం ఏర్పాటు చేసుకుందామని చంద్రబాబు నాయుడుకు రేవంత్‌రెడ్డి తరువాయి 8లో

నేపాల్‌లో ప్రభుత్వ మార్పునకు రంగం సిద్ధం

చేతులు కలిపిన సిపిఎన్–యుఎంఎల్, నేపాలీ కాంగ్రెస్

ప్రధాని పదవి నుండి దిగిపోయేందుకు ప్రచండ నిరాకరణ

ఖట్మండు : నాటకీయ పరిణామాల నేపథ్యంలో నేపాల్ ప్రధానమంత్రి పుష్పకుమార్ దహల్ (ప్రచండ)ను గద్దె దింపేందుకు ఆ దేశంలోని రెండు అతి పెద్ద పార్టీలు నేపాలీ కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ – యునిఫైడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్ (సిపిఎన్–యుఎంఎల్) చేతులు కలిపాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వ స్థానంలో నూతన 'జాతీయ ఏకాభిప్రాయ ప్రభుత్వం' ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. అయితే, ప్రధాని పదవి నుండి వైదొలిగేందుకు ప్రచండ మంగళవారం నాడు తిరస్కరించారు. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవుబా, సిపిఎన్–యుఎంఎల్ చైర్మన్, మాజీ ప్రధాని కె.పి.శర్మ ఓలీ నూతన సంకీర్ణాన్ని ఏర్పాటు చేసేందుకు సోమవారం అర్ధరాత్రి అంగీకారానికి వచ్చినట్లు విదేశాంగ మాజీ మంత్రి నారాయణ్ ప్రకాశ్ సౌద్ వెల్లడించారు. పార్లమెంటు కాలపరిమితి మిగిలి ఉన్న కాలంలో ప్రధానమంత్రి పదవిని దేవుబా (78), ఓలీ(72)లు చెరి ఏడాదిన్నర చేపట్టాలనే ఒప్పందానికి వచ్చారని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధుల సభలో అతి పెద్ద పార్టీ నేపాలీ కాంగ్రెస్‌కు 89 స్థానాలు, సిపిఎన్–యుఎంఎల్‌కు 78 స్థానాలు ఉన్నాయి. ఈ రెండు పార్టీల స్థానాలు కలిపితే 167 స్థానాలు తరువాయి 2లో

ఖాన్ యూనిస్‌పై ఇజ్రాయెల్ బాంబుల దాడి

తొమ్మిది మంది దుర్మరణం,
50 మందికి గాయాలు
ఖాళీ చేయమన్న గంటల్లోనే దాడులు
బిక్కు బిక్కు మంటూ తరలి వెళ్ళిన పాలస్తీనీయులు

పాలస్తీనా భూభాగం దక్షిణ గాజాలోని రెండవ అతి పెద్ద నగరం ఖాన్ యూనిస్‌లో మరోసారి బాంబుల మోత మోగింది. స్థానిక ప్రజలను ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఆదేశించిన గంటల వ్యవధిలోనే ఇజ్రాయిల్ రక్షణ బలగాలు కాల్పులకు దిగాయి. కాల్పుల్లో మొత్తం 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు పాలస్తీనా ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. చని నపోయిన వారిలో ఇద్దరు మహిళలు, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. 50 మందికిపైగా సామన్యులు గాయాలపాలయ్యారు. ఖాన్ యూనిస్ నగరాన్ని ఖాళీ చేయాలంటూ పాలస్తీనియన్‌లను ఇజ్రాయెల్ సోమవారమే ఆదేశించింది. కొద్ది గంటల వ్యవధిలోనే దాడులకు పాల్పడింది. ఖాన్ యూనిస్‌లోని నిస్సార్ ఆస్పత్రిలో ఉగ్రవాదులు ఉన్నారని ఇజ్రాయెల్ సేనలు సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అక్కడికి చేరుకున్నాయి. చాలా వరకు రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని, ఈ ప్రక్రియ చివరి దశలో ఉండగానే సైన్యం బాంబుదాడులు చేసిందని నిస్సార్ ఆస్పత్రి డైరెక్టర్ తెలిపారు. అయితే, 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. మరోవైపు అక్కడికి దగ్గర్లోని యూరోపియన్ ఆస్పత్రి చుట్టుపక్కల భవనాలపైనా ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఆ భవనాలన్నీ నేలమట్టమయ్యాయి. అయితే, ఈ దాడుల్లో ఇప్పటి వరకు ఎంత మంది ప్రాణాలు కోల్పోయారన్న దానిపై స్పష్టత లేదు. ఖాన్ యూనిస్ జనాభా 14 లక్షలు. గాజా జనాభాలో సగం ఇక్కడే ఉండేది. ఖాన్ యూనిస్ ప్రాంతం నుంచి తమ సైన్యాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ఇజ్రాయెల్ దళాలు ఏప్రిల్ మాసంలో ప్రకటించాయి. తమ స్వంతిళ్ళకు దూరంగా తలదాచుకున్న వేలకుటుంబాలు తిరిగి ఖాన్ యూనిస్‌కు చేరుకున్నాయి. ఇజ్రాయెల్ అకస్మాత్తుగా మరోసారి ఖాళీ చేయాలని ప్రకటించి, గంటల వ్యవధిలో కాల్పులకు దిగడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు, ఇబ్బందులకు గురయ్యారు.

మారిటానియా అధ్యక్షుడిగా ఘజౌవనీ తిరిగి ఎన్నిక

మారిటానియా అధ్యక్షుడు మహమద్ ఔల్ద్ చీక్ ఎల్ ఘజౌవనీ(67) రెండసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో ఆయనకు 56.12 శాతం ఓట్లు పోలయ్యాయని, ఆయన ప్రత్యర్థి, బానిసత్వ వ్యతిరేక ఉద్యమకారుడు బిరామ్ దా అబీద్‌కు 22.10 శాతం ఓట్లు పోలయ్యాయని ఆ దేశ ఎన్నికల కమిషన్ సోమవారం ప్రకటించింది. గత శనివారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో గత ఎన్నికలంటే తక్కువగా 55.39 శాతం ఓట్లు పోలయ్యాయి. ఎన్నికల్లో ఓడిపోయిన అబీద్ తాను ఎన్నికల ఫలితాలను గుర్తించబోనని, ప్రభుత్వం ఫలితాలను తారుమారు చేసిందని ఆరోపించారు. ప్రస్తుతం ఆఫ్రికా యూనియన్ అధ్యక్షుడిగా కూడా ఉన్న ఘజౌవనీ వాయువ్య ఆఫ్రికాలోని మారిటానియా దేశంలో ఇతర శక్తుల దాడులు జరగనీయబోమన్నారు. పునరుత్పాదక ఇంధనంలో పెట్టుబడులు పెడతామని, బంగారం, యురేనియం, ఉక్కు గనుల వెలికితీతను విస్తరిస్తామని ఆయన వాగ్దానం చేశారు.

క్షిపణి ప్రయోగం విజయవంతం ఉత్తర కొరియా వెల్లడి

తాము నాలుగున్నర టన్నులను అత్యంత భారీ (సూపర్ లార్జ్) వార్‌హెడ్‌ను మోసుకెళ్లే ఉపరితల క్షిపణిని విజయవంతంగా ప్రయోగించినట్లు ఉత్తరకొరియా ప్రకటించింది. హ్వాసాఫో–11 డిఎ–4.5 క్షిపణి ఎగిరే స్థితిని నిర్ధారించుకునేందుకు పరీక్షించామని, దాని అత్యధిక దూర స్థాయి 500 కిలోమీటర్లను చేరుకొని లక్ష్యాన్ని అందుకుందని ప్యాంగ్యాంగ్ అధికారిక వార్తా సంస్థ కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (కెసిఎన్) మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

పెద్ద కంపెనీలు మానవ హక్కులు కాపాడలేకపోతున్నాయి

ప్రపంచంలోని 2వేల అత్యంత ప్రభాశీలమైన కంపెనీలలో 90 శాతం మానవ హక్కులను పరిరక్షించడంలో విఫలమవుతున్నాయని వరల్డ్ బెంచ్ మార్కింగ్ అలయెన్స్ సంస్థ వెల్లడించింది. అమెజాన్, బిఎండబ్ల్యు, నెస్లే, రియో టింటో, ఫైజర్, షీన్, స్టాండర్డ్ చార్టర్డ్ వంటి కంపెనీలలో సామాజిక ఆకాంక్షలకు అనుగుణంగా మానవ హక్కులు, పని పరిస్థితులు, కార్పొరేట్ నైతికతను పాటించడంలో విఫలమవతున్నాయని పేర్కొంది. ఈ నివేదిక మంగళవారం నాడు విడుదలైంది.

సుప్రీంకోర్టు తీర్పు ప్రమాదరకమైన ఆనవాయితీ : బైడెన్



విచారణ నుండి అమెరికా మాజీ అధ్యక్షులకు మినహాయింపు ఉంటుందని ఆ దేశ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రమాదరకమైన ఆనవాయితీ నిలుస్తుందని అమెరికా అధ్యక్షులు జో బైడెన్ అన్నారు. ఇది దేశ చట్టాలను తక్కువ చేసినట్లేనని, నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థిని తిరస్కరించడం ద్వారా సుప్రీం కోర్టు తీర్పుపై తమ అసమ్మతిని తెలియజేశాలని మంగళవారం వైట్ హౌజ్‌లో మీడియాతో మాట్లాడుతూ అమెరికన్ ప్రజలకు పిలుపునిచ్చారు. 2020 అధ్యక్ష ఎన్నికల్లో ప్రజాతీర్పును మార్చివేసేందుకు యత్నించారనే అభియోగాలను ఎదుర్కొంటున్న అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్‌కు అనుకూలంగా సుప్రీం కోర్టు సోమవారం నాడు తీర్పు ఇచ్చింది. నేరాభియోగాల విచారణల నుంచి మాజీ అధ్యక్షులకూ మినహాయింపు ఉంటుందని పేర్కొంది. ఈ తీర్పును 9 మందితో కూడిన ధర్మాసనంలో ఆరుగురు న్యాయమూర్తులు సమర్థించగా, ముగ్గురు న్యాయమూర్తులు వ్యతిరేకించారు. కోర్టు తాజా నిర్ణయంతో నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికలలోపు న్యాయస్థానాల్లో ట్రంప్‌ను విచారించే అవకాశాలు ఉండవు. అమెరికా రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి సుప్రీం కోర్టు తీర్పు పెద్ద విజయమని, అమెరికా పౌరుడిగా ఇందుకు గర్విస్తున్నానని అంతకు ముందు ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. పోటీలో కొనసాగేందుకే బైడెన్ మొగ్గు : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకునేందుకు ప్రస్తుత అధ్యక్షుడు, డెమోక్రాటిక్ అభ్యర్థి జో బైడెన్ సుముఖంగా లేనట్లు తెలిసింది. ఇటీవల క్యాంప్ డేవిడ్‌లో బైడెన్ తన కుటుంబ సభ్యులు ఈ విషయం చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా మరోసారి అధ్యక్ష పదవిని దక్కించుకోవడానికి పోరాటాన్ని కొనసాగించాల్సిందిగా భార్య జిల్, కుమారుడు హంటర్, మనుమలు సహా సూచించినట్లు వార్తలు వెలువడ్డాయి.

ఏకమవుతున్న అతి మితవాద వ్యతిరేక ఓట్లు

ఫ్రాన్స్ ఎన్నికల బరి నుండి
తప్పుకున్న 180 మంది అభ్యర్థులు

ఫ్రాన్స్‌లో ఆదివారం జరగనున్న రెండవ రౌండ్ ఎన్నికల్లో అతి మితవాద పార్టీ 'ఆర్ఎన్'ను అధికారంలో రాకుండా నిలువరించేందుకు ప్రత్యర్థి పార్టీలు అవగాహనకు వస్తున్నాయి. 'ఆర్ఎన్' వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండేందుకు వీలుగా 180 మందికి పైగా అభ్యర్థులు పోటీ నుండి తప్పుకున్నారు. మొత్తం 577 స్థానాలు కలిగిన నేషనల్ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో మెజారిటీకి 289 సీట్లు అవసరం. తొలి రౌండ్‌లో ఏర్పాటికి మెజారిటీ రాకపోవడంతో రెండవ రౌండ్ ఎన్నికలు అనివార్యమయ్యాయి. దీంతో విశాల గణతంత్ర కూటమి అవసరమని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మ్యాక్రోన్ పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన అంతర్గత సమావేశంలో 'ఆర్ఎన్'ను అడ్డుకునేందుకు వామపక్ష అభ్యర్థులు బలంగా ఉన్న చోట వారికి మద్దతు తెలుపుదామని అన్నట్లు సమాచారం. రెండవ రౌండ్‌లో మితవాద వ్యతిరేక పార్టీల ఓటు చీలకుండా ఉండేందుకు తాము మూడవ స్థానంలో నిలిచిన నియోజకవర్గాల ఉండి అభ్యర్థులను విరమించుకుంటామని ఇప్పటికే వామపక్ష కూటమి ప్రకటించింది. ఈ నేపథ్యంలో 180 మందికి పైగా అభ్యర్థులు పోటీ నుండి ఉపసంహరించుకుంటున్నారు. 2002 ఎన్నికల సందర్భంగా నాటి అతి మితవాద పార్టీని నిలవరించేందుకు గణతంత్ర కూటమి రెండవ రౌండ్‌లో సహకరించుకొని, ఆ పార్టీని ఓడించింది.

రేపు భారత్ బంద్

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని టిజెఎస్ కార్యాలయంలో 'భారత్‌బంద్'కు సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బల్మూరు వెంకట్ మాట్లాడుతూ పదేళ్ల మోదీ పాలనలో 70 పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయని ఆరోపించారు. 25 రోజులుగా నీట్ పేపర్ లీకేజీ ఆందోళనలు జరుగుతున్నాయని, పార్లమెంటులో ప్రతిపక్షాలు చర్చకు పట్టుబడుతున్నాయని, అయినా ప్రధాని మోదీకి చీమ కుట్టినట్టు కూడాలేదని మండిపడ్డారు. పేపేర్ లికేజీ జరుగుతున్న రాష్ట్రాలు అన్ని బిజెపి పాలిత రాష్ట్రాలేనని, అందుకే మోదీ మౌనంగా ఉంటున్నారని విమర్శించారు. సయ్యద్ సలీంపాష మాట్లాడుతూ నీట్ సమస్యపై సిబిఐ దర్యాప్తు సక్రమంగా జరగడం లేదని, అందుకే సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలన్నారు. పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ నీట్‌పరీక్షను రద్దు చేయాలని నిరసన చేపట్టిన విద్యార్థులపైన నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ 24లక్షల విద్యార్థులకు సంబంధించిన అంశంపైన ప్రధాని మోదీ స్పందిచకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మాసంపల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ నీట్ బాధిత విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. రజనీకాంత్ మాట్లాడుతూ నష్టపోయిన విద్యార్థులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మార్పునకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

అవుతాయి. ప్రజాప్రతినిధుల సభలో మొత్తం 275 స్థానాలో మెజారిటీకి 138 స్థానాలు సరిపోతాయి. మెజారిటీ కంటే రెండు పార్టీల సంకీర్ణానికి ఎక్కువ సీట్లు ఉన్నాయి. ఉభయ పార్టీల మధ్య నూతన రాజకీయ కూటమికి అవసరమైన ప్రాతిపదికపై నేపాలీ కాంగ్రెస్, సిపిఎన్–యుఎంఎల్ నేతలు శనివారం నాడు చర్చల ద్వారా పునాది వేసారు. దీంతో ప్రచండ నేతృత్వంలోని నాలుగు నెలల ప్రభుత్వానికి ఇచ్చిన మద్దతును సిపిఎన్–యుఎంఎల్ ఉపసంహరించుకుంది. అయితే, ప్రధానమంత్రి పదవిని వదులుకునేందుకు ప్రచండ ససేమీరా అంటున్నారు. బలువతర్‌లో జరిగిన సిపిఎన్ (మావోయిస్ట్ సెంటర్) ఆఫీస్ బేరర్‌ల సమావేశంలో తాను అవిశ్వాస ఓటింగ్‌నైనా ఎదుర్కుంటానే తప్ప రాజీనామా చేయబోనని ప్రచండ చెప్పినట్లు ఆ పార్టీ కార్యదర్శి గణేశ్ షా పిటిఐకి వెల్లడించారు. ప్రచండ (69) ఏడాదిన్నర కాలంలో మూడు అవిశ్వాస తీర్మానాలలో నెగ్గారు. గడిచిన 16 సంవత్సరాలలో నేపాల్ 13 ప్రభుత్వాలను చూసింది. మంగళవారం కుదిరిన ఒప్పందం ప్రకారం సిపిఎన్–యుఎంఎల్ అధినేత ఓలీ తొలుత ప్రధాన మంత్రి పదవి చేపట్టే అవకాశం ఉంది. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత నేపాల్‌లో రాజకీయ సుస్థిరత కోసం అవసరమైన రాజ్యాంగ సవరణలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఇరు పార్టీల ఒప్పందం ప్రకారం ఓలీ హయాంలో ప్రధాని పదవితో పాటు కీలకమైన ఆర్థిక, ఇతర శాఖలను సిపిఎన్ – యుఎంఎల్ తీసుకుంటుంది. నేపాల్ కాంగ్రెస్ వంతు వచ్చినపుడు ఆ పార్టీకి కీలక పదవులు దక్కుతాయి. రాజకీయ నాయకుల అవినీతి కేసులకు సంబంధించిన ఫైళ్ళను ప్రధాని ప్రచండ తెరవడంతో రెండు పార్టీల నూతన కలయిక ఏర్పడిందని ఉప ప్రధాని రవి లామిఛ్ఛానే ఆరోపించారు. కొంతకాలంగా సంకీర్ణంలో భాగస్వామిగా ఉన్న ఓలీ, ప్రధాని ప్రచండల మధ్య నెలకొన్న విబేధాలు, బడ్జెట్ కేటాయింపు సందర్భంగా ఓలీ బాహాటంగా అసంతృప్తి వ్యక్తం చేయడంతో బైటపడ్డాయి. దేవుబా, ఓలీ మధ్య రహస్య సమావేశం నేపథ్యంలో ఆందోళనకు గురైన ప్రచండా వెంటనే ఓలీని కలిసి ఆయన లేవనెత్తిన అంశాలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని పదవి నుండి తక్షణమే దిగిపోవాలన్న ఓలీ ప్రతిపాదనను ప్రచండ నిరాకరించారు. నేపాలీ రాజ్యాంగం ప్రకారం విశ్వాస ఓటును కోరేందుకు ప్రధానికి 30 రోజుల అవకాశం లభిస్తుంది. దీంతో రాజకీయంగా ఇతరులను తనవైపు తిప్పుకునేందుకు అవకాశముంది. ఇప్పటికే ప్రచండ మూడు విశ్వాస ఓటింగ్‌లలో గెలుపొందారు. ఈ నేపథ్యంలోనే నూతనంగా ఏర్పడబోయే ప్రభుత్వం తాము అధికారంలోకి రాగానే విశ్వాస తీర్మానం గడువును తగ్గించాలని భావిస్తున్నట్లు సమాచారం.

కొత్త చట్టం.. ఎక్సైజ్‌శాఖలో తొలి కేసు నమోదు

ప్రజాపక్షం/హైదరాబాద్: కొత్తగా అమలులోకి వచ్చిన నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్ (ఎన్‌డిపిఎస్) కింది మేడ్చల్ ఎక్సైజ్ ఈఎస్ పరిధిలో తొలి కేసు నమోదు అయ్యింది. వివరాల్లోకి వెళితే.. విశాఖపట్నంకు చెందిన విజయలక్ష్మి విశాఖ నుంచి గంజాయిని తీసుకువచ్చి హైదారాబాద్‌లో అమ్మకాలు సాగిస్తుంది. సమాచారం అందుకున్న మేడ్చల్ డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ పవన్‌కుమార్‌రెడ్డి తన సిబ్బంది ఫతేనగర్ నుంచి బాలనగర్ వెళ్లె ప్రాంతంలో ప్లై ఓవర్ కింద వాహనాల తనిఖీ చేపట్టారు. గంజాయిని మరోకరికి అమ్మకాలు జరపడానికి వెలుతున్న బైక్‌ను నిలిపి వారిని తనిఖీ చేయగా వారి వద్దా 2.1 కేజీల గంజాయి లభించింది. నార్కోటిక్ డ్రగ్స్ పరిధిలోకి ఈ కేసు రావడంతో కొత్త చట్టం ప్రకారం వీడియో తీయించి కేసు నమోదు చేశామని సిఐ నర్సిరెడ్డి తెలిపారు. కేసులో విజయలక్ష్మి తోపాటు రంగారెడ్డి జిల్లా మాడుగుల గ్రామానికి చెందిన సాయితేజను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ పవన్‌కుమార్‌రెడ్డితోపాటు సిబ్బంది చెన్నయ్య, జ్యోతి, వెంకటేశ్వర్‌రావు ఉన్నారు

నేడే విడుదల

(మొదటి పేజీ తరువాయి)

జాబితాను క్యాబినెట్ ముందు ఉంచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ ఖైదీల విడుదలకు ఆమోదముద్ర వేసింది. అనంతరం ఆ జాబితాకు గవర్నర్ ఆమోద ముద్ర వేయడంతో ఖైదీల ముందస్తు విడుదలకు రాష్ట్రప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈఉత్తర్వుల ప్రకారం చర్లపల్లి జైలు నుంచి 213 మంది ఖైదీలు బుధవారం విడుదల కానున్నారు. వీరిలో 205మంది యావజ్జీవ శిక్షపడిన వారు, ఎనిమిది మంది తక్కువ కాలం శిక్షపడిన వారు. వీరందరికి జైలులో వివిధ వృత్తులకు సంబంధించిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చారు. మెరుగైన ప్రవర్తనతో సమాజంలో కలిసిపోవడానికి వారందరికీ కౌన్సెలింగ్ ఇప్పించారు.

అన్నింటిపై పట్టుండాలి

(మొదటి పేజీ తరువాయి)

సిఎం సూచించారు. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలతో ముందు కు సాగాలని సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో ఫ్లాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం అన్నివిభాగాల కార్యదర్శులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈసమీక్షలో పాల్గొన్నారు. మొత్తం 29విభాగాలకు చెందిన ఐఎఎస్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. త్వరలోనే వారానికో జిల్లా పర్యటనకు వెళుతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రభు త్వ పథకాలు, అభివృద్ధి పనులతో పాటు క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాల అమలు తీరును స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. అక్కడి ప్రజలను కలుసుకునేలా తన పర్యటన ఉంటుందని అధికారులను అప్రమత్తం చేశారు. త్వరలోనే తన జిల్లా పర్యటనల షెడ్యూలు విడుదల చేస్తామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు పలువురు ముఖ్యమంత్రులతో పనిచేసిన అనుభవమున్న అధికారులు ఇప్పటికీ కీలక విభాగాల్లో ఉన్నారని, ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వ ప్రాధాన్యాతలను గుర్తించి అధికారులు తమ పనితీరును చాటుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు మేలు జరిగే పనులు చేయాలనే సంకల్పంతో విధులు నిర్వహించాలని, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని కోరారు. సచివాలయం నుంచి క్షేత్రస్థాయి వరకు అందరూ తమ విభాగాలపై పట్టు సాధించాలని, అధికారులు విధిగా పరిపాలనపైనే దృష్టి సారించాలని ఆదేశించారు. తమ శాఖల పనితీరును మెరుగుపరిచేందుకు అవసరమైతే అధికారులు, సిబ్బంది ప్రక్షాళన చేసుకోవాలని సిఎం సూచించారు. ప్రజలకు సుపరిపాలనను అందించేందుకు అధికారులు క్రమశిక్షణ పాటించాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వాలని సిఎం చెప్పారు. వేళాపాళలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి రోజు టైమ్ ప్రకారం సెక్రటేరియట్‌లో అందుబాటులో ఉండాలని కోరారు. కేవలం ఆఫీసులకు పరిమితం కాకుండా తమ విభాగం పనితీరును పర్యవేక్షించేందుకు వారానికి ఒక రోజు విధిగా జిల్లాలకు క్షేత్ర పర్యటనకు వెళ్లాలని ఆదేశించారు. నెలకోసారి అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, సంబంధిత విభాగం చేపట్టిన కార్యక్రమాలు, జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. చాలా జిల్లా ల్లో కలెక్టర్లు ఆఫీసులు దాటడంలేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐఎఎస్ అధికారులు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని, తమ అనుభవంతో సుపరిపాలన విధానాలు అమలు చేయాలని సూచించారు. విధిగా కలెక్టర్లు కూడా క్షేత్ర పర్యటనకు వెళ్లేలా చూడాలని సిఎస్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ సేవలందించే అన్ని విభాగాలను అప్పుడప్పుడు విజిట్ చేయాలని చెప్పారు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు, అనూహ్యంగా జరిగే సంఘటనలు, దుర్ఘటనలన్నింటా అధికారులు సత్వరమే స్పందించాలని కోరారు. వ్యక్తుల ఇష్టాయిష్టాలతో ప్రభుత్వానికి సంబంధంలేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. వ్యక్తిగతంగా అధికారులపై రాగద్వేషాలేమీలేవని, కేవలం పనితీరు ఆధారంగానే అధికారులకు తదుపరి ఉన్నత అవకాశాలుంటాయని, బాగా పనిచేసే వారికి ప్రోత్సాహకాలుంటాయని సిఎం అధికారులకు భరోసా ఇచ్చారు. లేనిపోని సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, ముఖ్యమంత్రి కార్యాలయం ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని చెప్పారు.

అధికారమిచ్చారు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. సానుభూతి పొందేందుకు రాహుల్‌గాంధీ కొత్త డ్రామా మొదలుపెట్టారన్న మోదీ... ఆయనతో ఏమీ కాదని దేశానికి తెలుసునన్నారు. 'సానుభూతి పొందేందుకు రాహుల్‌గాంధీ కొత్త డ్రామా మొదలుపెట్టారు. కానీ వేలకోట్ల రూపాయల అవినీతి కేసులో ఆయన బెయిల్‌పై బయట ఉన్నారనే నిజం దేశానికి తెలుసు. ఓబీసీ ప్రజలను దొంగలుగా అభివర్ణించిన కేసులో రాహుల్‌కు శిక్ష పడింది. సుప్రీంకోర్టులో బాధ్యతారాహిత్య ప్రకటన చేయడం వల్ల క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్ లాంటి వ్యక్తిని అవమానించినందుకు ఆయనపై కేసు ఉంది. ఆయనతో ఏమీ కాదని దేశానికి తెలుసు' అని మోదీ అన్నారు. దేశ అభివర్ధితోనే భావితరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వగమని మోదీ చెప్పారు. మోదీ ప్రసంగం మొదలు పెట్టగానే మణిపూర్, నీట్ అంశాలపై ప్రధాని మాట్లాడాలని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఈ దశలో స్పీకర్ ఓంబిర్లా మాట్లాడుతూ... ప్రతిపక్ష నేతగా ఎంపీలను ఆందోళన చేయమనడం సరికాదంటూ రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు. అయినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు తగ్గలేదు. వారి ఆందోళనల మధ్యే తన ప్రసంగాన్ని కొనసాగించిన ప్రధాని మోదీ తమ పదేళ్ల పాలన బాగుంది కాబట్టే ప్రజలు మూడోసారి అవకాశం ఇచ్చారని తెలిపారు. 'పదేళ్ల పాలనలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. స్వతంత్ర భారత దేశంలో ఇంత తక్కువ సమయంలో ఇంతమంది ప్రజలు పేదరికం నుంచి బయటపడేసిన సఫల ప్రయత్నమే ఈ ఎన్నికల్లో ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించడానికి కారణం. 2014లో మేము తొలిసారి విజయం సాధించి వచ్చినప్పుడు, ఎన్నికల సమయంలోనూ అవినీతిని సున్నా శాతానికి తీసుకెళతామని చెప్పాం. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా భారత సామర్థ్యం పెరిగింది. ప్రపంచంలో భారత్ గౌరవం పెరిగింది. మా ప్రతి విధానం, మా ప్రతి నిర్ణయం, మా ప్రతి చర్య ఏకైక లక్ష్యం భారత్ ప్రథమం' అన్నారు. ఎన్డీఏ బుజ్జగింపు రాజకీయాలు చేయదన్న మోదీ...ప్రజలందరినీ సంతప్తి పరిచేలా ప్రభుత్వ పాలన ఉంటుందని వెల్లడించారు. 2014 కంటే ముందు ఉగ్రవాదులు దేశంలో దాడులు చేస్తున్నా ప్రభుత్వం మౌనంగా ఉండేదని కాంగ్రెస్ ను ఉద్దేశిస్తూ మోదీ విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం రావడం వల్లనే ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు. కాగా ప్రధాని మాట్లాడుతున్నంతసేపూ లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూనే ఉన్నారు. దీంతో ప్రధాని ప్రసంగానికి అంతరాయం కలిగించడానికి వ్యతిరేకంగా లోక్ సభ ఓ తీర్మానం ఆమోదించింది. అనంతరం నిరవధికంగా వాయిదా పడింది.

ఇది ఊతకర్రల ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ బిజెపి నాయకులు హిందూమతాన్ని నమ్మేవారు కాదని, ఎన్నికల్లో గెలవడానికి మాత్రమే మతాన్ని ఉపయోగించారన్నారు. బిజెపి ప్రధానిని దేవుడి కంటే పెద్దగా అభివర్ణించిందని, ఇది అతి పెద్ద హిందూ వ్యతిరేక చర్య అని ఆరోపించారు. హిందూ సంప్రదాయం ప్రకారం దేవుడిని మించిన వారు ఎవరూ లేరని.. అందుకే ఈ ఎన్నికల్లో దేవుడు మిమ్మల్ని శిక్షించాడని వేణుగోపాల్ ఎద్దేవా చేశారు. గత 10 సంవత్సరాలలో బిజెపియేతర రాష్ట్రాలలోని ప్రతిపక్షాలు లేదా ముఖ్యమంత్రుల ద్వారా సామరస్యమైన సమస్యలను వినలేదని తృణమూల్ సభ్యుడు విమర్శించారు. తమరాష్ట్రంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీని, తమిళనాడులో ఎంకె స్టాలిన్‌ను జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌ను, అరవింద్ కేజ్రీవాల్‌ను, మహారాష్ట్రలో ఉద్ధవ్ థాక్రేను, ఉత్తరప్రదేశ్‌లో అఖిలేష్ యాదవ్‌ను, కర్ణాటకలో సిద్ధరామయ్యను ద్వేషించడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి నాయకులకు అహంకారం ఉంటే ఉండవచ్చుగానీ, ఇప్పుడు మీకు మీరే పరిక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈఅహంకారం, ఈద్వేషం, ఈ ప్రతికార చర్య ప్రధానమంత్రి ప్రజాదరణను దెబ్బతీశాయన్నారు. ఈ నేపథ్యంలోనే మోదీ ఇప్పుడు ఆ రెండు ఉతకర్రలతోనే దేశమంతా పర్యటించాలని, అదే విధంగా విదేశాలకూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని చురకలంటించారు. కేంద్రం నుంచి తాము ఏమీ కోరకోవడం లేదని, తమకు ఏం కావాలో అది పోరాడి సాధించుకుంటామన్నారు. రాష్ట్రపతి ప్రసంగంలో 'స్థిరత్వం', 'పూర్తి మెజారిటీ' వంటి పదాలను ఉచ్చరించడం ప్రభుత్వ అభద్రతా భావాన్ని ప్రతిబింబిస్తుందని వేణుగోపాల్ అన్నారు. లోక్‌సభలో బిజెపి సంఖ్య 303 నుంచి 240కి తగ్గిందని, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఇన్‌కమ్ ట్యాక్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఎన్నికల యంత్రాంగ

సమాజాన్ని పీడిస్తున్న డ్రగ్స్

* ఇటీవల హత్యలు, ఇతర నేరాల వెనుక గంజాయి ప్రభావం
* సైబర్ క్రైమ్, డ్రగ్స్ నివారణలో సమర్థంగా పని చేసిన వారికి ప్రమోషన్లు
* ఈ సమస్యలపై అవగాహనకు చిత్ర పరిశ్రమ ముందుకు రావాలి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజాపక్ష/హైదరాబాద్: ప్రస్తుతం సమాజాన్ని పట్టి పీడిస్తున్న అతి పెద్ద సమస్యలు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు హత్య, అత్యాచారాలు పెద్ద నేరాలుగా ఉండేవని, హత్యతో ఒకరే చనిపోతారని, కానీ మాదక ద్రవ్యాల (డ్రగ్స్) ప్రభావంతో ఒక తరం పనికిరాకుండా పోతుందన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు 14 కార్లు, 54 ద్విచక్ర వాహనాలు, తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరోకు (టీజీ న్యాబ్) 27 కార్లు, 59 ద్విచక్ర వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ వాహనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమాలకు చిరునామా అయిన తెలంగాణలో డ్రగ్స్ మాట వినిపించ కూడదని పోలీసు అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ పదేళ్ల నిర్లక్ష్యంతో గంజాయి వినియోగం గల్లీగల్లీలో పెరిగిపోయిందని విమర్శించారు. కళాశాలలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ గంజాయి అమ్మకాలు సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత వర్గాల వారే కాకుండా పేదలు, మధ్యతరగతి వారు సైతం గంజాయికి బానిసలు అవుతున్నారని, ఇటీవల హత్యలు, చిన్న పిల్లలపై దాడులకు కారణమైన వారిని పరిశీలిస్తే వారిలో అత్యధికులు గంజాయికి బానిసలైనవారిననే తేలిందన్నారు.

సైబర్ మోసాలు, నేరాల బారిన పడిన వారికి సహాయం అందించేందుకు 1930 పేరుతో 24 గంటలు పని చేసే కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. కొద్ది కాలంలోనే సైబర్ సెక్యూరిటీ బ్యూరో రూ.31 కోట్లను నేరగాళ్ల నుంచి రాబట్టి బాధితులకు అందజేసిందని వెల్లడించారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ సరఫరాను అరికట్టడంలో సమర్థంగా పని చేసిన పోలీసు సిబ్బందికి ప్రమోషన్లు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాగళ్లను పట్టుకున్న వారిని, సైబర్ నేరాలు అడ్డుకున్నవారికి, డ్రగ్స్ సరఫరాను అడ్డుకున్న వారిని, డ్రగ్స్ సరఫరా చేసే వారిని పట్టుకున్న వారికి ప్రమోషన్లు కల్పించే విధివిధానాలు తయారు చేయాలని డిజిపి రవిగుప్తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనే మాట వినిపిస్తుంటుందని, ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులతో ఉండాలని, నేరగాళ్లతో కాదని ముఖ్యమంత్రి అన్నారు.

సినిమాల ప్రదర్శనకు ముందు...

డ్రగ్స్‌తో కలిగే నష్టాలపై ఇటీవల ప్రముఖ నటుడు చిరంజీవి ఓ వీడియో తీసి పంపారని, ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి సినిమా ప్రదర్శనకు ముందు ఆ సినిమాలో నటించే తారాగణంతో సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ఫలితాలపై అవగాహన కల్పించే ఒకటిన్నర రెండ నిమిషాలు నిడివి గల్గిగన వీడియోలను తీసి ఉచితంగా ప్రదర్శించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రదర్శిస్తేనే సినిమా టిక్కెట్ ధరల పెంపు, ఇత ర అనుమతులు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. మీడియా సామాజిక బాధ్యతగా ఈ అంశాన్ని పరిగణించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు వేంనరేందర్ రెడ్డి, డిజిపి రవి గుప్తా, ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి బి.శివధర్‌రెడ్డి, టిజి న్యాబ్ డిజి సందీప్ శాండిల్య, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు శ్రీనివాసరెడ్డి, అవినాష్ మహంతి, తరుణ్ జోషి తదితరులు పాల్గొన్నారు.

ఇడి విచారణకు హాజరైన ఎంఎల్ఎ మహిపాల్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఢిల్లీలో ఇడి విచారణకు హాజరయ్యారు. మైనింగ్ తవ్వకాల్లో అక్రమాలకు పాల్పడ్డారంటూ ఇటీవల సోదాలు చేసిన ఇడి.మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడిపై కేసు నమోదు చేసింది. రెండు రోజులపాటు మహిపాల్ రెడ్డి ఇంట్లో సోదాలు నిర్వహించిన ఇడి అధికారులు 300 కోట్ల రూపాయల వరకు ప్రభుత్వానికి నష్టం చేశారని ప్రకటించారు. సంతోష్ శాండ అండ గ్రానైట్ పేరుతో మహిపాల్ రెడ్డి వ్యాపారం చేశారని, 39 కోట్ల రూపాయల వరకు టాక్స్ ఎగ్గొట్టారని ఇడి ఆరోపించింది. కాగా ఈ కేసులో ఇంతకు ముందే ఒకసారి ఢిల్లీకి వెళ్లి వచ్చిన మహిపాల్ రెడ్డి తాజాగా మళ్లీ విచారణకు హాజరయ్యారు.

ఆలయాల అభివృద్ధి కోసం సమన్వయ కమిటీ

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్రంలోని చారిత్రక, పురాతన ఆలయాల మరమ్మతులు, పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. దేవాదాయ శాఖ, ఆర్కియాలజీ శాఖలతో సంయుక్త కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని పలు ఆలయాలు శిథిలావస్థలో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వాటిలో కొన్ని దేవాదాయ శాఖ పరిధిలో ఉండగా, మరికొన్ని ఆర్కియాలజీ శాఖ అధీనంలో ఉన్నాయి. ఈ రెండు శాఖలు సమన్వయంగా పని చేసి ఆలయాల చారిత్రక, వారసత్వ సంపదను పరిరక్షించాలని ప్రభుత్వం భావించింది. ఇందుకు అనుగుణంగా రెండు శాఖలతో సంయుక్త కమిటీ ఏర్పాటు చేసింది. సంయుక్త కమిటీ చైర్‌పర్సన్‌గా దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి, కన్వీనర్‌గా హెరిటేజ్, ఆర్కియాలజీ శాఖ డైరెక్టర్ వ్యవహరిస్తారు. కమిటీ కో కన్వీనర్‌గా దేవదాయ శాఖ డైరెక్టర్, సభ్యుడిగా యాదాద్రి ఆలయ అభివృద్ధి సంస్థ సిఇఒగా జి.కిషన్ రావు, ప్రత్యేక ఆహ్వానితుడిగా ఆర్కిటెక్ సత్యనారాయణ మూర్తిని ప్రభుత్వం నియమించింది. రాష్ట్రంలో ఆలయాలకు అవసరమైన మరమ్మతులు, పునర్నిర్మాణం, ఇతర అభివృద్ధిపై కమిటీ ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది.

ప్రజాభవన్ ప్రజావాణికి విశేష స్పందన

ప్రజలు నుండి దరఖాస్తులు స్వీకరించిన డాక్టర్ చిన్నా రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన వస్తుంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలు సమర్పిస్తున్నారు. మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలు చిన్నారెడ్డిని, ప్రజా భవన్ అధికారులను కలిసి వినతిపత్రాలు అందచేశారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 601 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 142 , పౌరసరఫరాల శాఖకు సంబంధించి 87, మున్సిపల్ శాఖకు సంబంధించి 53, హోం శాఖకు సంబంధించి 47 దరఖాస్తులు, పంచాయతిరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు సంబంధించి 52, ఇతర శాఖలకు సంబంధించి 220 దరఖాస్తులు అందాయని అధికారులు చెప్పారు. డాక్టర్ చిన్నా రెడ్డితో పాటు ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్య ఇతర అధికారులు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించండంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

రాహుల్ ప్రసంగంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు : నిరంజన్

ప్రజాపక్షం/హైదరాబాద్: లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ ప్రజల గొంతుకై మాట్లాడిన తీరును దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని టిపిసిసి సినియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ తెలిపారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాహుల్‌గాంధీ ప్రసంగం ముఖ్యంగా కాంగ్రెస్ శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. గతంలోపప్పుఅని, షహెజాదేయని అవహేళనచేసిన, మోదీ, అమిత్షాముఖాలలోఆందోళన, కలవరపాటుస్పష్టముగాకనిపించిందని అన్నారు. రాహుల్‌గాంధీ తట్టుకోలేక మోదీ సభలో లేచి 'హిందువులకు అవమానం అంటూ మతాన్ని అడ్డుపెట్టుకుని మాట్లాడవలసివచ్చిందన్నారు.కరెన్సీరద్దు, కరోనా సమయంలో లాక్డౌన్, మణిపూర్లో ఆగని అగ్గి, అగ్నివీర్, తదితరఅంశాలపైఆయనమాట్లాడినతీరు ప్రశంసనీయమన్నారు. గుజరాత్ ఎన్నికలలో గెలుస్తామని ఛాలెంజ్ చేయడం అధికారపక్షానికి మింగుడు పడని లేదని పేర్కొన్నారు.

పంచాయతీలు, మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేయండి: హరీశ్‌రావు

ప్రజాపక్షం/హైదరాబాద్: పారిశుద్ధ్య కార్మికులకు, ఎంపిటిసి, జెడ్‌పిటిసిలకు వేతనాలు చెల్లించాలని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో చేసిన పనులకు గాను సర్పంచులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని,గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ప్రభుత్వ నిధులు విడుదల చేయాలని కోరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ వానా కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాలు, పట్టణాల్లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, పారిశుద్ధ్యం పెంపొందించాలని సూచించారు. ఖమ్మం లో రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధకరమన్నారు. రైతు మరణానికి కారణమైన వారిపై కేసులు నమోదు చేయకుండా, వీడియో తీసిన వారిపైన కేసులు పెడుతారా? అని ప్రశ్నించారు.

ప్రభాకర్ కుటుంబానికి రూ 25 లక్షల ఎక్స్‌గ్రెషియాను చెల్లించాలని,ఆ కుటుబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర విభజన సమస్యల పైన లేఖ రాయడం సంతోషకరమన్నారు. చంద్రబాబుపైన ఒత్తిడి చేసి ఏడు మండలాలు, లోయర్ సీలేరు తిరిగి తెలంగాణ రాష్ట్రానికి వచ్చేలా చేయాలని, ఆ తర్వాతనే విభజన హామీలపైన మాట్లాడాలని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ ఏడు నెలల పాలనలో గ్రామాలు, పట్టణాల్లో పాలన పడకేసిందని, నయా పైసా కూడా పల్లె, పట్టణాలకు విడుదల చేయలేదని ఆరోపించారు. సర్పంచులు,జిల్లా పరిషత్ కాలం ముగిసిందని, ఎన్నికలను నిర్వహించలేదన్నారు. పంచాయతీల్లో డబ్బులు లేక చెత్త ఎక్కడిక్కడ పేరుకుపోయిందన్నారు.

రైతులకు సేవచేయడం అదృష్టంగా భావించాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : దానం చేయడమే తప్ప మరేమి తెలియని రైతన్నలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ (టిజిఐఆర్‌డి)లో మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్ని జిల్లాల వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత రైతు సంక్షేమమని, దీనికి అనుగుణంగా పనిచేయాని అధికారులకు దిశా నిర్దేశనం చేశారు. రానున్న మూడు నెలలలోపు రూ.50 వేల నుంచి రూ. 60 వేల కోట్ల వరకు రైతుల రుణ మాఫీ, రైతు భరోసా, పంట భీమ, రైతూ భీమ, పథకాలకు ఖర్చు చేయబోతుందని తెలిపారు. ఇది ప్రభుత్వానికి భారమైనప్పటికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి సాహోసోపెతమైన నిర్ణయాలు అమలు చేస్తున్నామని, వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు బాధ్యతతో నిబద్ధతతో విధులను నిర్వర్తించాలని కోరారు. రానున్న 10 ఏళ్లలో అన్ని వనరులు పుష్కలంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయ రంగాన్ని అగ్రగామిగా నిలబెట్టే గురుతర బాధ్యత మనందరిపై ఉందన్నారు. రైతులకు అన్ని విధాలు తోడుగా ఉంటూ ఆర్థికంగా నిలబెట్టడ ద్వారా వారు మళ్లీ తలెత్తుకొని జీవించేలా చెయ్యాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, అందుకనే రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. రానున్న కాలంలో ఆర్థిక వెసులుబాటు ప్రకారం ఒక్కొక్కటిగా అన్ని పథకాలను పునరుద్ధరిస్తామని, ఇప్పటికే మట్టినమూనా పరీక్ష కేంద్రాలను తిరిగి వాడుకలోనికి తెచ్చి భుసార పరీక్షలు ప్రారంభించిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. వానాకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ విత్తనాల సరఫరా బాగా జరిగినప్పటికీ ఒకటి రెండు కంపెనీల విత్తనాల విషయంలో ఒక ట్రెండు జిల్లాల్లో ఇబ్బందులు తల్లెత్తితే ఆది రాష్ట్ర మంతాఉన్నట్లు ప్రచారం జరిగిందని, అందుకనే డిఎఓలు, డిహెచ్ ఎస్ఓలు రైతులను సంబంధించిన ప్రతివిషయంలో ముందుగా ప్రణాళిక వేసుకొని దాని ప్రకారం ముందుకు పోవాలని సూచించారు. రాష్ట్ర స్థాయి అధికారుల ప్రోత్సాహం, సహాయ సహకారాలు జిల్లా అధికారులకు ఎప్పుడు ఉంటాయాన్నారు. రైతు అందరికి అన్నం పెడతాడు అటువంటి వారికీ సేవ చేసే అవకాశం రావడం మనందరి అదృష్టంగా భావించి పనిచేయాల్సిందిగా మంత్రి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రములో ప్రకాష్ గౌడ్ ,వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ , వ్యవసాయ డైరెక్టర్ గోపి , ఉద్యానవన డైరెక్టర్ యాస్మిన్ బాష , కో ఆపరేటివ్ ఉదయ కుమార్ , వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచలకులు రఘురామి రెడ్డి, రాజేంద్ర నగర్, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మి బాయి, మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఆధికారులు పాల్గొన్నారు.

రైతులకు ఎళ్లవేళలా అండగా ఉండాలి

ప్రజాపక్షం/హైదరాబాద్ : రైతులకు ఎళ్ల వేళాల అన్ని విధాలు అండగా ఉండాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.రాజేంద్రనగర్‌లో రూ.7.90 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన సమీకృత ప్రయోగశాలల భవన సముదాయంను మంత్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంతకుముందే పాత ప్రయోగశాలలు సందర్శించడం జరిగిందని రాష్ట్ర స్తాయిలో ఉన్న ప్రయోగశాలలు దుస్థితి ఈ విధంగా ఉంటే జిల్లాలో ఉన్న వాటి పరిస్థితి ఏ విధంగా ఉన్నాయో అంచనా వేయెచ్చన్నారు. ఈ ప్రభుత్వం అన్నిటిని ఒక్కక్కటిగా ఆధునీకరించుకుంటూ వాటి సేవలను మరింత ప్రభావంతంగా వినియోగించుకునెల చేయనున్నమన్నారు.కొత్తగా ప్రారంభించిన ఎరువుల నియంత్రణ ప్రయోగశాలలో ఏడాదికి 6వేల నమూనాలు, విత్తనా పరీక్ష కేంద్రాంలో 8వేల నమూనాలు, భుసార పరీక్ష కేంద్రాంలో 20వేల నమూనాలు పరీక్ష చేసే సామర్థ్యాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రములో స్థానిక ఎంఎల్ఏ ప్రకాష్ గౌడ్ , వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ , వ్యవసాయ డైరెక్టర్ గోపి, ఉద్యానవన డైరెక్టర్ యాస్మిన్ , కో ఆపరేటివ్ డైరెక్టర్ ఉదయ కుమార్,రంగారెడ్డి జిల్లా కల్లెక్టర్ కె.శశాంక, వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు రఘురామి రెడ్డి, రాజేంద్ర నగర్ కార్పోరేటర్ అర్చన, వ్యవసాయ అదనపు సంచాలకులు విజయ్ కుమార్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్

ప్రజపక్షం / హైదరాబాద్: మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

సమస్యల పరిష్కారం కోసం ఈ నెలలో మొదటి వారంలో రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్, మున్సిపాలిటీ, నగర పంచాయతీలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని కార్మికులకు యూనియన్ పిలుపునిచ్చింది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల అందరికి కనీస వేతనం రూ.26 వేలను అమలు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని యూనియన్ కోరింది.

రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కౌన్సిల్ సమావేశం మంగళవారం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో గల ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు, మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి కె.ఏసురత్నం పాల్గొన్నారు.

సమావేశానికి పి.నర్సింగ్‌రావు అధ్యక్షత వహించారు. సమావేశంలో బాలరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ఆయన మండిపడ్డారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పాలకులు పెరిగే ధరలను అదుపు చేయలేక పోతున్నారని విమర్శించారు. కామారెడ్డి జిల్లాలో రాజకీయ నాయకుల మధ్య జరుగుతున్న పోరులో నాలుగు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న 30 మంది కార్మికులను విధుల నుండి తొలగించడం అన్యాయం అన్నారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కె.ఏసురత్నం మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, 2వ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని ఫిబ్రవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం ఇచ్చినా నేటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శులు వనంపల్లి జైపాల్ రెడ్డి , బొడ్డుపల్లి కిషన్, కాంతారావు, మధురమ్మతో పాటు వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

మనస్తాపంతో రైతు ఆత్మహత్య

అంతకుముందు సమస్యను వివరిస్తూ వీడియో

ప్రజాపక్షం/ ఖమ్మం / చింతకాని : తన సమస్యలపై వీడియో తీసి రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భూ వివాదంలో కొందరు వ్యక్తులు తనకు అన్యాయం చేస్తున్నారని నా పట్టా భూమిని ఆక్రమించుకుంటున్నారని ఆరోపిస్తూ తనకు న్యాయం జరగదన్న ఆందోళనకు గురై రైతు ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే... ఖమ్మం జిల్లా చింతకాని మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన బోజడ్ల ప్రభాకర్ (42) అదే గ్రామంలో ఏడున్నర ఎకరాల భూమి ఉంది. ఈ భూమి చెరువు పక్కనే ఉండడంతో చేపల సొసైటీ సభ్యులు చెరువు శిఖం ఆక్రమించారని ప్రభాకర్‌కు చెందిన భూమిని చెరువులో కలిపాలని గత కొంత కాలంగా ప్రయత్నిస్తున్నారు. భూమిపై ప్రభాకర్‌కు అన్ని హక్కులు ఉండడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో వివాదం న్యాయస్థానం కు చేరింది.

ఈ భూమిపై ప్రస్తుతానికి ఎవరు ఎటువంటి జోక్యం చేసుకోకుండా యథాతథ స్థితిని కొనసాగించాలని కోర్టు తెలిపింది. కాని ఆదివారం కొందరు ప్రభాకర్‌కు సంబంధించిన భూమిలో ప్రొక్లెన్లు, ఇతర యంత్రాలతో భూమిని చెరువులోకి కలిపేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ప్రభాకర్ సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ డేలో ఫిర్యాదు చేసేందుకు తండ్రి వీరభద్రయ్యతో కలిసి వచ్చాడు. కలెక్టర్ లేకపోవడంతో వీరభద్రయ్య ఇంటికి వెళ్లగా ప్రభాకర్ మాత్రం ఖమ్మం నగరానికి సమీపంలో ఒక మామిడి తోట వద్దకు వెళ్లి ఒక వీడియో చేశాడు. తన భూ వివాదానికి గ్రామంలోని కొంత మంది వ్యక్తులు కారణమని, నేను ఆత్మహత్య చేసుకుంటున్నానని పురుగు మందు డబ్బాతో వీడియో తీశాడు. ఆ వీడియోను కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులకు పంపి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు వెళ్లే సరికి ప్రభాకర్ అపస్మారక స్థితికి చేరుకున్నాడు. 108లో ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మంగళవారం పోస్టు మార్టం అనంతరం ప్రభాకర్ అంత్యక్రియలు స్వగ్రామం పోద్దుటూరులో నిర్వహించారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

మృతుని తండ్రి వీరభద్రయ్య తన మనవడు, మనరాలిని చూపిస్తూ జోలేపట్టి తమ కుటుంబానికి న్యాయం చేయాలని అడిగిన తీరు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరిని కంటనీరు పెట్టించింది. ఆత్మహత్య ఘటన ఖమ్మం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరగడంతో పోలీసులు మృతుని తండ్రి వీరభద్రయ్య ఫిర్యాదు మేరకు 10 మంది పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వీడియో పై భిన్న స్వరాలు : రైతు ప్రభాకర్ మృతి ఘటనకు సంబంధించి చేసిన వీడియోపై భిన్నస్వరాలు వినపడుతున్నాయి. కొందరు కావాలనే ఆత్మహత్యకు ప్రేరేపించారా, అది సెల్ఫీ వీడియోనా లేక ఎవరైనా వీడియో తీశారా అన్న దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వీడియో తీయడమంటే పరోక్షంగా ఆత్మహత్యను ప్రోత్సహించడమేనన్న భావన వ్యక్తమవుతుంది. ఈ సందర్భంగా రైతు ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. తాను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశానని తన భూమికి రక్షణ కల్పించాలని ఆయన వేడుకున్న తీరు పలువురిని కంటతడి పెట్టించడంతో పాటు ఆలోచింపజేసింది.

విచారణకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

* సంఘటనపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి
* బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు హుకుం
* రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దుఃమంత్రి తుమ్మల విజ్ఞప్తి

ప్రజాపక్షం / హైదరాబాద్: ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన రైతు బోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు ఆత్మహత్యపై మంగళవారం ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. రైతు బోజడ్ల ప్రభాకర్ తన మూడెకరాల భూమిని కాంగ్రెస్ నాయకులు నాశనం చేశారని, తన కుటుంబానికి న్యాయం చేయాలని సిఎంను. డిప్యూటీ సిఎంను కోరుతూ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది వైరల్ అయింది. ఈ సంఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి ఇందుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ ఘటనపై వెంటనే సమ గ్ర విచారణ జరిపించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా రైతు ఆత్మహత్య ఘటనపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఆరా తీశారు. తన పొలాన్ని కొందరు నాశనం చేశారంటూ వారిపై పిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని మనస్తాపంతో సెల్ఫీ వీడియో తీసి రైతు ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా తీవ్రంగా స్పందించారు. ఆత్మహత్య ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్య లు తీసుకోవాలని రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

విచారణ జరిపి తక్షణమే నివేదిక ప్రభుత్వానికి అందజేయాలని రెవెన్యూ పోలీస్ అధికారులను ఆదేశించారు. రై

ప్రజాపక్షం
బుధవారం, జులై 03

శుభారంభం కావాలి!

పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగి అప్పుడే దశాబ్ద కాలం గడిచిపోయింది. ఇరు రాష్ట్రాల ప్రజల మధ్య సోదర సంబంధాలవల్లనే ఉద్రిక్తతలు తలెత్తకుండా కాలం సాఫీగా సాగిపోతోంది. అయితే విభజన చట్టంలో పొందుపరిచిన సమస్యలు, జలవనరుల వివాదం, కొన్ని సరిహద్దు గ్రామాల విలీనం సమస్యలు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. తొలి ఐదేళ్లలో పాలక పార్టీలైన టిఆర్ఎస్, టిడిపి మధ్య సఖ్యత లేదు. రెండో ఐదేళ్లలో టిఆర్ఎస్–వైఎస్ఆర్ సిపి మధ్య మిత్రుత్వం ఆ సమస్యల పరిష్కారానికి దోహదం చేయలేదు. చర్చలకు చొరవలూ లేవు. ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లో పాలక పార్టీలు మారాయి. తెలంగాణలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలో టిడిపి–జనసేన–బిజెపి కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారు. ముఖ్యమంత్రులిరువురూ పూర్వాశ్రమంలో టిడిపిలో సహచరులు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడగానే చంద్రబాబునాయుడుకు లాంఛనంగా శుభాకాంక్షలు తెలియజేసిన రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాల అభివృద్ధికై రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కోరుకుంటున్నానన్నారు. దానికి జవాబుగా కావచ్చు, సాధ్యమైన సమస్యల సత్వర పరిష్కారం పట్ల ఆసక్తితో కావచ్చు – విభజన సమస్యలు చర్చించేందుకై ఈనెల 6న (శనివారం) హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డితో ముఖాముఖి సమావేశాన్ని ప్రతిపాదిస్తూ చంద్రబాబునాయుడు సోమవారం లేఖరాయటం, రేవంత్‌రెడ్డి మంగళవారమే సానుకూలత తెలియచేస్తూ ప్రత్యుత్తరం పంపటం ఆహ్వానించదగిన పరిణామాలు.

సమస్యలు స్థూలంగా రెండు రకాలు. ఒకటి, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014(సులభ పరిభాషలో విభజన చట్టం)లో పొందుపరచినప్పటికీ పరిష్కారం నోచని సమస్యలు, ముఖ్యంగా 9,10 షెడ్యూళ్లలో చేర్చబడిన సంస్థల ఆస్తులు – అప్పుల పంపిణీ సమస్యలు; రెండు, విభజనవల్ల ఉత్పన్నమైన సమస్యలు. ఉమ్మడి రాష్ట్ర అప్పుల పంపిణీ, ఉద్యోగుల పంపిణీ, హైదరాబాద్ పదేళ్లపాటు ఉభయ రాష్ట్రాల రాజధానిగా ఉండటం, ఆర్‌టిసి, సింగరేణి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి వంటి ఉమ్మడి సమస్యలు దాదాపు పరిష్కారమైనాయి. ఉద్యోగుల పంపిణీ తప్ప సంస్థల విభజన విషయంలో కేంద్రం తగినంత చొరవ చూపనందున అవి అట్లాగే ఉన్నాయి. అధికారుల స్థాయిలో కొన్ని చర్చలు జరిగినా ప్రభుత్వాలనుండి రాజకీయ చొరవ లేనందున అవి ఫలితమివ్వలేదు. పదేళ్ల ఉమ్మడి రాజధాని కాలం ముగిసినందున ఇన్నేళ్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతిలో ఉన్న గెస్ట్‌హౌస్‌లు, క్వార్టర్లు వంటివాటిని తెలంగాణాకు వెంటనే అప్పగించటానికి ఎటువంటి అభ్యంతరం ఉండనవసరం లేదు.

కృష్ణానదీజలాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 800 టిఎంసిల్లో రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణాకు 240 టిఎంసిల కేటాయింపు జరిగింది. తమకు 50శాతం వాటా రావాలని తెలంగాణా ప్రభుత్వం కొట్లాడుతోంది. రెండు రాష్ట్రాల మధ్య కాదు – కర్నాటక, మహారాష్ట్రలను కలుపుకుని నాలుగు రాష్ట్రాల మధ్య జలాల పునఃపంపిణీ జరగాలని ఆంధ్రప్రదేశ్ అడ్డుపుల్ల వేసింది. ఈ సమస్య మళ్లీ బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌కు చేరింది. ట్రిబ్యునళ్లు, లేదా సుప్రీంకోర్టు తుది నిర్ణయం చేయాల్సిన ఇటువంటి క్లిష్టమైన సమస్యల పరిష్కారాన్ని అలావుంచి మిగతా అనేక సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవచ్చు. కావలసింది ఇరు రాష్ట్రాల అధినేతల మధ్య సదవగాహన, ఇచ్చిపుచ్చుకునేతత్వం. అయితే రెండు రాష్ట్రాల్లోను ప్రజలను విశ్వాసంలోకి తీసుకుని పాలకపార్టీలు ఏది ఇచ్చాం, ఏది తెచ్చాం అనేది ఎప్పటికప్పుడు వివరిస్తూ ఉండాలి. లేకపోతే ప్రతిదాన్నీ వక్రీకరించి ప్రజలను గందరగోళపరిచి లబ్దిపొందేందుకు ప్రతిపక్ష పార్టీలు సిద్ధంగా ఉంటాయి. ఏదిఏమైనా, ముఖ్యమంత్రుల చొరవ ఆహ్వానించదగింది. అయితే ఈ సమస్యలు ఒక రోజులోనో, ఒక సమావేశంలోనో పరిష్కారం కావు. రాజకీయ స్థాయిలో సుహృద్భావం ఉన్ననాడు ఇరుపక్షాల అధికారులు స్నేహపూర్వక వాతావరణంలో వివరమైన చర్చలు కొనసాగించగలుగుతారు – వెనకా ముందుగా పరిష్కారాలు లభిస్తాయి.

రైతు పథకాలను వాస్తవ సాగుదారులకు అందించాలి

ఉజ్జిని రత్నాకరరావు
9490952646

తెలంగాణ రాష్ట్రం అప్పులు రూ.7 లక్షల కోట్లకు చేరినవి. ఈ అప్పులు తీర్చేటందుకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త అప్పులు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన డిసెంబర్ 7 నుండి జూన్ 17 వరకు రూ. 38,040 కోట్లు అప్పుల వడ్డీల కిస్తీలు (రీపేమెంట్) తిరిగి చెల్లింపు లు చేసినామని, రోజుకు రూ. 191 కోట్లు అప్పులు తీర్చడానికి వడ్డీ క్రింద చెల్లించాల్సి ఉందని రాష్ట్ర ఆర్థిక మంత్రి తెలుపుతున్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కిస్తీలను చెల్లిస్తూ పొదుపు చర్యలు పాటిస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు ఆరు గ్యారంటీల అమలుకు కట్టుబడి అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు.

రెండు లక్షల రుణమాఫీ :

రూ.2 లక్షల రుణమాఫీ ఆగస్టు 15 వరకు తప్పకుండా అమలు చేస్తామని జూన్ 21న క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి శ్రీ రేవంతరెడ్డి వెల్లడించారు. రెండవది 'రైతు భరోసా' కు విధి విధానాలు ఖరారు చేయటానికి నలుగురు మంత్రులతో ఉప సంఘాన్ని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ జూలై 15 నాటికి రాష్ట్రంలో పర్యటించి వివిధవర్గాల తోను,రైతు సంఘాల ప్రతినిధులతోనూ, ప్రజాప్రతినిధులతో విస్తృతంగా అభిప్రాయాలు సేకరించి వాటిని అసెంబ్లీ సమావేశంలో చర్చించి అమలు చేస్తామని ప్రకటించారు. ఈ రెండు రైతు సంక్షేమ పథకాల పూర్వపరాలు గమనిస్తే ఇవి ఓటు బ్యాంకు రాజకీయాలుగా ఉండకూడదు..ఎన్నో ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుంటూ అస్తవ్యస్థ మార్కెటింగ్ విధానంలో అనేక అష్ట కష్టాలు పడుతూ దేశ ప్రజలకు అన్ని రకాల పంటలు అందిస్తున్న రైతాంగానికి ఏ మేరకు సాయం అందించిన స్వాగతించాల్సిందే. వీటిని విమర్శించడం లేదు. కానీ, వీటిలోని లొసుగులను తొలగిస్తే ఈ పథకాలు సాగు జీవులకు నిజంగా మేలు చేస్తాయి అనేది వాస్తవం.

2009లో ఆనాటి కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వం దేశవ్యాప్తంగా వ్యవసాయ రుణాలు రూ.70 వేల కోట్లు మాఫీ చేయడం జరిగింది.

రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రూ.లక్ష లోపు రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. ఆ తరువాత ఏకకాలంలో కాకుండా విడతలవారీగా అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత జిఒనెం.148 ను 'రైతు బంధు' పేరుతో 1–7–2020 ద్వారా అమలుకు తెచ్చింది. ఈ జిఒ ప్రకారం పంట రుణ మాఫీ పథకం 2018 అమలు కోసం 1ఏప్రిల్ 2014నుంచి 2018 డిసెంబర్ 11ను కట్ ఆఫ్ తేదీగా నాటి కెసిఆర్ ప్రభుత్వం నిర్ధారించింది. అది కూడా మూడు విడతలుగా అమల్లోకి తెచ్చింది. అసలు, వడ్డీతో కలిపి కుటుంబానికి తొలి విడత రూ.25వేలు లోపు, ఆ తరువాత రూ. 50 వేల లోపు, 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రూ.లక్ష మాఫీ ప్రకటించినప్పటికీ అది అతి కొద్ది మందికి మాత్రమే అమలు చేసింది.

బ్యాంకుల రుణమాఫీ అనడంతో బ్యాంకు లోను కొన్ని వర్గాలకు ఉచిత ఆదాయ మార్గం అయింది. పంట అప్పే కదా..తీసుకున్నాక ఏదో రోజు మాఫీ అవుతుందని ధీమాతో చాలామంది తిరిగి చెల్లించడం కూడా మానేశారు. ఇక్కడే పంట

రుణమాఫీ దుర్వినియోగానికి తెరలేచింది. అసలు ఆ భూముల్లో పంటలు వేస్తున్నారా? లేదా.. అని క్షేత్రస్థాయి పర్యవేక్షణచేసే ఓపిక, బ్యాంకుల వద్ద వాకబు చేసే సమయం సిబ్బందికి లేదు. బ్యాంకు దృష్టిలో లోను అడిగేవారు పట్టేదారు అయితే చాలు. వారికి భూమి వినియోగం కన్నా సెక్యూరిటీ ముఖ్యంతో అప్పు ఇస్తున్నారు.

ఇక రైతు బంధు పథకం కింద గత ప్రభుత్వం 2018 నుండి 2023 వరకు రూ.75వేల కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు ప్రకటించారు. అయితే స్వయంగా వ్యవసాయం చేసుకునే వారికే అని నిబంధనలు ఉన్నప్పటికీ.. ఇట్టి డబ్బులో 50 శాతం అనర్హులకే అందిందని విమర్శలు వచ్చిన వి. వస్తున్న విమర్శలు నేపథ్యంలో..గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని... ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

రైతుబంధు నిధులు దుర్వినియోగం :

రైతుబంధు విషయానికొస్తే ప్రభుత్వనిధులు పెద్ద ఎత్తున దుర్వినియోగం అవుతున్నాయి.1) పట్టా భూమి కలిగియున్న ప్రతి రైతుకు రైతుబంధు ఇస్తామని గతంలో ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించింది. ప్రపంచంలో ఏ దేశంలో ఉన్న, అతని పేరు మీద పట్టా ఉంటె వ్యవసాయం చేయకున్న ఇస్తామని ప్రకటించింది. వ్యవసాయ యోగ్యం కానీ గుట్టలు, కొండలు, చెట్లు, అడవులు, పడావు పడిన భూములకు కూడా ఇస్తున్నారు. 2).రియల్ ఎస్టేట్, వ్యాపార వాణిజ్యాలు, పెద్దపెద్ద ఫామ్ హౌసులు, ఇండస్ట్రియలిస్టులు, సినీ పరిశ్రమాధిపతు లు, డబ్బు ఉన్న పెద్ద పెద్ద ధనవంతులు భూములు కొని పెట్టుకుంటున్నారు. వారు వ్యవసాయం చేయుట లేదు. వారు కూడా పొందినారు. 3). విద్య,వైద్య వ్యాపారం అయింది. కాలేజీలకు, వైద్య హాస్పిటల్స్‌కు, మెడికల్ కాలేజీలకు వందల ఎకరాల భూములు కొనుక్కొని.. కొంత భూమిని వారి పేర పెట్టుకొని రైతుబంధు పొందుతున్నారు. 4)భూములు కలిగి ఉన్నవారు వ్యవసాయం చేయకుండా, కొంత భూమిని కౌలుకు ఇచ్చుకొని, మరికొంత భూమిని పశువులు,మేకలు గొర్లకు మేపుకొనుటకు కౌలుకు ఇస్తున్నారు.. అట్టి భూములకు కూడా రైతుబంధు పొందుతున్నారు.5) కొన్ని గ్రామాల లో చెరువు శిఖం భూములు పట్టాలు కలిగి ఉన్నారు. వాటిని సేద్యం చేయటం లేదు. అయినా పట్టా ఉన్నదని రైతు బంధు పొందుతున్నారు. 6)కొంతమందికి సొంత ఊరిలోనూ, పక్క ఊరిలోనూ, ఇంకా ఇతర ప్రాంతాలలో భూములు ఉన్నాయి..అన్ని చోట్ల రైతుబంధు వస్తుంది.7) ఐఎఎస్, ఐపిఎస్, ఉన్నత అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు సంపాదించిన డబ్బులతో స్థిరాస్తిగా ఉంటుందని భూములను కొనుక్కున్నారు. వారికి కూడా ఇస్తున్నారు. 8)ఎన్నారై , దేశ విదేశాలలో డబ్బులు సంపాదించుకొని, వారి కొడుకులు, కుమార్తెల పేరుతో భూములు కొనుక్కొని ఉంచుకున్నారు. కానీ వ్యవసాయం చేయుట లేదు. వారికి రైతుబంధు ఇస్తున్నారు. 9)ప్రస్తుతం రాష్ట్రంలో ఐదు ఎకరాల లోపు వారే 90 శాతానికి పైగా రైతులు ఉన్నారు. వారి చేతిలో ఉన్న భూమి 12.85 లక్షల ఎకరాలు మాత్రమే. ఇందులో కూడా వాస్తవ వ్యవసాయం చేసేవారు 60శాతం మాత్రమే. మిగతావారు కౌలుకు ఇచ్చుకుంటున్నారు. 10) చాలామంది పేదలు, చేతి వృత్తుల వార్లు ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ వారికి నైజాం కాలం నుండి ఇనాముల పేరుతో భూములు ఉన్నాయి.. కానీ వాటిని వారి రికార్డులలో(ధరణి) సమగ్రంగా నమోదు చేయుట లేదు. వాటిని వారి పేరు మీద మార్పిడి చేసి, వ్యవసాయం చేసుకునే వారికి ఇవ్వాలి.11)చిన్న కమతాలు ఉన్న పేదలు ఒక ఎకరం, రెండు ఎకరాలు ఉన్నవారు అదనంగా 2,3,4 ఎకరాల వరకు లీజుకు (కౌలుకు) తీసుకొని వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ విధంగా తెలంగాణలో 18 శాతం కౌలు రైతులు ఉన్నారు.

గ్రామాలలో రెవిన్యూ కార్యదర్శి, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది స్వయానా వారు చేసుకుంటున్నా భూములను పరిశీలించి వారికందరికీ రైతు భరోసా ఇచ్చే విధంగా, బ్యాంకుల నుండి లోన్ వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలి.12)ఇప్పటివరకు రైతు బంధు పథకం కింద ఇచ్చిన వారి పేర్లను, వారు పొందిన అమౌంటు, గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ప్రదర్శించాలి. వీటిపై ఫిర్యాదులను స్వీకరించాలి అనర్హులైన వారికి ఇచ్చిన డబ్బులు వసూలు చేయాలి..

రైతు భరోసా అమలు చేయాలి :

నూతనంగా బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతుబంధును 'రైతు భరోసా' గా మార్చి ఎకరాకు రూ.10వేల నుంచి రూ. 15వేలకు పెంచింది. వాస్తవ సాగుదారులకి అందిస్తామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టతనిచ్చారు. మంత్రి వర్గ ఉపసంఘం కూడా రైతు భరోసా విధివిధానాలు నిర్ణయించేటప్పుడు పూర్తి వివరాలతో తెగువతో ముందడుగు వేయాలి. రైతుబంధులోని అనర్హులను కచ్చితంగా తొలగించాలి.. అర్హులందరికి వర్తించాలి. రాబోయే ఎన్నికలలో వారి ఓట్లు రాక పార్టీకి నష్టం రావచ్చు అని అసలే భావించకూడదు, భయపడకూడదు. అన్యాయంగా వస్తున్న సొమ్ముకు ఆశపడకుండా ప్రతి పౌరుడు నిజాయితీగా, చిత్తశుద్ధి తో ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. భూమి ఉందని, పంటలు వేయకున్నా మాఫీ కోసం బ్యాంక్ రుణం తీసుకోవడం, రైతు భరోసా కూడా ఆశించడం సాంఘిక నేరమే అవుతుంది.

ప్రభుత్వం తక్షణమే పథకాలపై కాలయాపన చేయకుండా విధి విధానాలతో సంస్కరణలు తేవాలి. ఈ పథకాల కోసం రాష్ట్ర బడ్జెట్ లో రూ.45కోట్లకు పైగా కేటాయిస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యం లో వీటికి కేటాయిస్తుంటే ఎవరూ అభ్యంతరం చెప్పడం లేదు, కాదనడం లేదు. కానీ అనర్హులకు ప్రజాధనం పోతుంటే ప్రతి పౌరుడు బాధపడుతున్నాడు. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం నిక్కచ్చిగా వ్యవహరిస్తే ప్రస్తుత ఆర్థిక లోటు తగ్గి మిగతా హామీలకు వెలుసుబాటు కలుగుతుంది.

సింగరేణి కొత్త గనుల వేలానికి కారకులెవరు?

వేల్పుల నారాయణ
9440433475

సింగరేణిని ప్రైవేట్‌పరం చేయడంలేదని కేంద్ర బిజెపి ప్రభుత్వం చెపుతుంది. బయటి ప్రపంచానికి ఇది వాస్తవమే అని పించవచ్చు. కాని అదేసమయంలో దేశంలోని ఇతర బొగ్గుగనులతో పాటు సింగరేణి కొత్త బొగ్గుగనులను కూడా కేంద్రం వేలం వేస్తుంది. ఆ వేలం ద్వారా ప్రైవేట్ కార్పోరేటర్లకు సింగరేణి కొత్త బ్లాకులను అప్పగించాలని చూస్తుంది. ఆ వేలంలో సింగరేణి ఇతర ప్రైవేటు కంపెనీలతో పాల్గొని ప్రైవేట్ వారికంటే ఎక్కువ మొత్తంలో బిడ్డింగు వేస్తేనే కొత్త గనులు దక్కించుకునే అవకాశం ఉంది. లేకుంటే సింగరేణికన్నా ఎక్కువ మొత్తం వేసిన ప్రైవేటు యజమానులు సింగరేణి గనులు దక్కించుకోవచ్చు.

ఇప్పటివరకు సింగరేణి ప్రాంతంలో ఎక్కడైనా ఏ కొత్తగనినైనా ప్రారంభించే అధికారం హక్కు సింగరేణికి, రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే ఉండేది. 1920లో దక్కన్ కంపెనీ సింగరేణి కాలరీస్ కంపనీగా మారినప్పుడు గోదావరి పరీవాహక ప్రాంతంలోని బొగ్గు నిక్షేపాలపై హక్కులన్ని సింగరేణికి కల్పించారని, అప్పటినుండి సింగరేణికి మాత్రమే ఈ ప్రాంతంలో బొగ్గు త్రవ్వకాలు చేసుకునే హక్కు ఉందని కార్మిక సంఘాలు అంటున్నాయి. అందువల్లనే సింగరేణిలో ప్రైవేట్ మైనింగు తవ్వకాలకు అవకాశం ఇప్పటివరకు లేదు. సింగరేణికి నైజాం కాలంనుండి వస్తున్న ఈ హక్కును కాలరాసి వేలంద్వారా ప్రైవేట్ వారికి ధారాదత్తం చేస్తున్నదెవరు? దానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్నదెవరు? 51శాతం రాష్ట్రం, 49 శాతం కేంద్రం వాటాతో జాయింట్ వెంచర్ ప్రభుత్వరంగ పరిశ్రమగా విలసిల్లుతున్న పరిశ్రమ ఇది.

39 గనులతో 40 వేల ఉద్యోగులు, కార్మికులతో బొగ్గు త్రవ్వకాల్లో ఆధునిక సాంకేతికతతో, ప్రతి ఏడు ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ, వేల కోట్ల లాభాలను ఆర్జిస్తూ పురోగమనంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న సింగరేణికి భవిష్యత్తులో కొత్తగనులు రాకుండా, ఎలాంటి విస్తరణకు అవకాశం లేకుండా తనకు తానే కుంచించుకు పోయేవిధంగా కుట్రపన్నుతున్నదెవరు? ఎవరి పాత్ర ఎంతున్నదనేది ప్రజలు తెలుసుకోవాల్సి ఉంది.

భారతదేశంలో వివిధ ప్రైవేట్ యాజమానుల ఆధీనంలో నడుస్తున్న బొగ్గు కంపెనీలను జాతీయ ప్రయోజనాల దృష్ట్యా,ప్రజా ప్రయోజనం దృష్ట్యా అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ సాహోసోపేతంగా 1.5.1973 బొగ్గు గనుల జాతీయీకరణ చట్టం ద్వారా బొగ్గు పరిశ్రమను జాతీయం చేశారు.1975 లో కోల్ ఇండియా సంస్థ(సిఐఎల్)ను ఏర్పాటు చేసి ఆయా రాష్ట్రాల్లో దేశ వ్యాపితంగా ఉన్న బొగ్గు కంపెనీలన్నిటిని దాని యాజమాన్యంలోకి తీసుకువచ్చారు. అప్పటికే సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వ సంస్థగా ఉండడం వల్ల కోల్ ఇండియాతో సంబంధం లేకుండానే ఇప్పటివరకు స్వతంత్రంగా కొనసాగుతుంది. ఆతర్వాత దేశంలో, విద్యుత్తు, సిమెంటు, ఇనుము తదితర మౌలిక పరిశ్రమలు ప్రభుత్వ రంగంలోను, ప్రైవేట్ రంగంలోను రావడం వల్ల ఆయా సంస్థలు తాము స్వంతంగా తమ పరిశ్రమలకు అవసరమైన బొగ్గు గనులను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి కావాలనే డిమాండ్‌తో 1976లో, 1993లో, 1996లో, 1973 బొగ్గుగనుల జాతీయకరణ చట్టానికి సవరణలు చేసి స్వంత పరిశ్రమలకు అనుబంధంగా బొగ్గు గనులు తవ్వుకోవడానికి క్యాప్టివ్ మైన్సుగా అనుమతి కల్పించింది.కాని దీని ద్వారా స్వంతంగా బొగ్గు వాడుకోవాలి తప్ప అమ్ముకొని వ్యాపారం చేయడానికి వీలు లేదు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సింగరేణి బొగ్గు తీయడం కష్టంగా ఉన్నదని, తీస్తే లాభదాయకం కాదనే నెపంతో అనిశెట్టి పల్లి, పెనుగడప, శ్రావణ పల్లి, పునుకుల చెలుక, గుండాల గనులను ప్రైవేట్ కు క్యాప్టివ్ గనులుగా ప్రైవేట్ వారికి ఇవ్వడానికి కేంద్రం ప్రకటించింది. అప్పుడు సింగరేణి వ్యాపితంగా ఎఐటియుసితో పాటు ఇతర కార్మిక సంఘాలు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించడంతో ఆ ప్రయత్నం విరమించుకున్నారు.

కేంద్ర ప్రభుత్వం 2005లో క్యాప్టివ్ మైనింగ్ క్రింద భూపాలపల్లి జిల్లాలోని తాడిచెర్ల బొగ్గు బ్లాకును రాష్ట్ర విద్యుత్ సంస్థ జెన్‌కోకు కేటాయించింది. జెన్ కోకు కేటాయించిన గనిలో బొగ్గు ఉత్పత్తి చేపట్టేందుకు అప్పటి సీఎం వైఎస్ఆర్ హయాంలో పిఎల్ఆర్ ప్రైవేట్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారు. బొగ్గు తీసేందుకు ఆ గనిని అపార అనుభవమున్న సింగరేణికి అప్పగించాలని, ప్రైవేటు కంపెనీకి కాంట్రాక్టు ఇవ్వడాన్ని నిరసిస్తూ 2011 లో సింగరేణి కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేశాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ ప్రైవేటుకు ఇవ్వడాన్ని వ్యతిరేకించింది. ఉద్యమానికి స్పందించిన అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య పీఎల్ఆర్ కంపెనీకి ఇచ్చిన కాంట్రాక్టును రద్దుచేసి తాడిచర్ల బొగ్గు తవ్వకాలు సింగరేణి చేపట్టాలని సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండికి లెటర్ రాశారు. కార్మికులకు ఉపాధితో పాటు సింగరేణి కంపెనీకి లాభాలు తెచ్చిపెడుతుందనుకున్న తాడిచెర్ల బ్లాక్ ను తెలంగాణ రాష్ట్రం వచ్చాక టిఆర్ఎస్ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా 2015లో జెన్ కో ద్వారా ఎఎంఆర్ అనే ప్రైవేట్ కంపనీకి అప్పగించారు. కార్మిక సంఘాలు ఆందోళన చేసినా వినలేదు.

ఎంఎండిఆర్ చట్టసవరణకు బిఆర్ఎస్ మద్దతు:

అప్పటికే లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ పరిశ్రమలను తన కార్పోరేట్ మిత్రులకు ధారాదత్తం చేసేందుకు వాటిని ప్రైవేటుపరం చేయడానికి పూనుకున్న బిజెపి ప్రభుత్వం కోల్ ఇండియా పరిధిలో, సింగరేణి పరిధిలో

గల బొగ్గుగనులను కూడా మెల్లమెల్లగా ప్రైవేటీకరించే ప్రయత్నాలు ప్రారంభించింది.అందువల్లనే దీనికి అడ్డంకిగా ఉన్న చట్టాలను మార్చడానికి పూనుకుంది.

అప్పటి వరకు దేశవ్యాపితంగా ఉన్న సహజవనరులు, ఖనిజాలు తవ్వితీసి అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్ మెం టు చట్టం 1957 ప్రకారం గనులు తవ్వడానికి అనుమతులిచ్చేవారు.దీనితోపాటు1973 లో తీసుకువచ్చిన బొగ్గుగనుల జాతీయీకరణ చట్టం ప్రకారం బొగ్గుగనులు నడిచేవి.ఈ రెండు చట్టాలను సవరించి ప్రైవేటీకరణకు అనుకూలంగా మార్చేందుకు 'బొగ్గ గనుల ప్రత్యేక నిబంధనలు'బిల్లు 2014ను అప్పటి బొగ్గ శాఖ మంత్రి పీయూష్ గోయల్ 10 డిసెంబర్ 2014న లోక్‌సభలో ప్రవేశపెట్టారు.బొగ్గు గనుల జాతీయీకరణ చట్టం 1973లో గనులు, ఖనిజాల అభివృద్ధి మరియు నియంత్రణ చట్టం 1957(ఎంఎండిఆర్)లో అనేక ప్రైవేటీకరణ అనుకూల సవరణలతో ఈ బిల్లు 21 అక్టోబర్ 2014న పార్లమెంటులో ఆమోదంపొందింది.ఆతర్వాత 2015 లో చట్టంగా వచ్చింది.

జాతీయీకరణ చట్టం ప్రకారం క్యాప్టివ్ మైన్సుగా అనుమతి పొంది తమ స్వంత అవసరాలకు మాత్రమే బొగ్గును వినియోగించుకోవాల్సి ఉండే విధానం మార్చి బొగ్గును బహిరంగ మార్కెట్‌లో విక్రయించేందుకు ప్రైవేట్ కంపెనీలను అనుమతించేలా ఈ బిల్లు వీలు కల్పించింది. అదేవిధంగా దేశంలో ఎక్కడైనా కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను పబ్లిక్ వేలం లేదా ప్రభుత్వం అవసరమనుకుంటే వేలం లేకుండా నామినేషన్ ద్వారా కేటాయించే వీలు కల్పించింది.

అంటే అప్పటివరకు తెలంగాణలో సింగరేణి హక్కుగా ఉన్న కొత్త గనులన్ని కేంద్రం తన ఆధీనంలోకి తెచ్చుకుంది.

ఐతే తెలంగాణలోని సింగరేణి ఉనికికి ప్రమాదంగా ఉన్న ఈ బిల్లును 2014 లో పార్లమెంటులో ప్రవేశ పెట్టినప్పుడు తెలంగాణాలో ఉన్న సింగరేణి సంస్థకు చెందిన ఎంతో ఖర్చు చేసి బొగ్గు నిక్షేపాల అన్వేషణ జరిపి తవ్వకానికి సిద్ధంగా ఉన్న గనులు కూడా వేలం వేసి ప్రైవేటీకరించే ఆస్కారముందని తెలిసి కూడా అప్పటి టిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు వారి ఎంపిలు బిజెపి తో ఎలాంటి అవగాహన చేసుకున్నారో కాని దీన్ని వ్యతిరేకించలేదు. మౌనంగా బిల్లుకు మద్దతు తెలిపారు. తెలంగాణకు,సింగరేణి భవిష్యత్తుకు అన్యాయం చేశారు.

ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 1920 జూన్ లో బొగ్గు గనులను కమర్షియల్ వ్యాపార పద్ధతిలో వేలం వేసే ప్రక్రియను ప్రధాని మోదీ ప్రారంభించారు.1920 నుండి 1923 వరకు కేంద్ర బొగ్గు శాఖ తొమ్మిది సార్లు వేలం నిర్వహించి 107 గనులు అమ్మివేసింది. 2021లో వేలం ప్రక్రియలో సింగరేణికి చెందిన బొగ్గు గనులు కూడా వేలంలో పెట్టడం వల్ల రాష్ట్ర వ్యాపితంగా బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో, కార్మికుల్లో పెద్ద ఎత్తున నిరసన రావడంతో దిద్దుబాటు చర్యగా వేలం వ్యతిరేకిస్తున్నామని నిరసన తెలుపుతూ, వేలం లేకుండానే సింగరేణి గనులు నామినేషన్ పద్ధతిలో సింగరేణికే కేటాయించాలని కేంద్రంపై కెసిఆర్ ఒత్తిడి తీసుకువచ్చినా వేలం ప్రక్రియ ఆగలేదు. ఒకదిక్కు సింగరేణి కంపనీ ఇక్కడ గనుల వేలంలో పాల్గొన వద్దని ఆదేశించి మరో దిక్కు సింగరేణి కంపెనీ ఒరిస్సా బొగ్గు గనుల వేలం పాటలో పాల్గొనేందుకు ఆదేశించి ద్వంద్వ నీతిని అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసింది. వేలం పాటలో పాల్గొని సింగరేణి ఒరిస్సాలోని నైనీ ఓపెన్ కాస్టు బొగ్గుగనిని దక్కించుకుంది.సింగరేణి వేలం పాటలో అప్పుడు కోయగూడెం3,సత్తుపల్లి3,రెండు కొత్త బ్లాకులను ప్రైవేట్ కంపెనీలు దక్కించుకున్నాయి.కారణాలు ఏమైనా ఇంకా ప్రైవేట్ వ్యక్తులు పనులు ప్రారంభించలేదు.

రాష్ట్రంలో ఎన్నికలు జరిగి బిఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రేసు అధికారంలోకి వచ్చింది. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చింది. ఎన్నికల సమయంలో సింగరేణిని ప్రైవేటీకరించబోమని, సింగరేణి అభివృద్ధికి కృషిచ

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు(బుధవారం) జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులకు ఫ్రీ బస్సు సౌకర్యంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కు చట్టాన్ని అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకా రం వికలాంగులకు రూ. 6వేల పింఛన్, ప్రభుత్వ పథకాల్లో ఐదుశాతం రిజర్వేషన్ ఇవ్వాలన్నారు.సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు శిరంశెట్టి రామారావు, వీరబోయిన వెంకన్న,నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా జూలై 4న ఖమ్మంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సదస్సు గోడపత్రికను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నైజాం, రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు కొమురయ్య అన్నారు. విప్లవకారుల ఐక్యతే లక్ష్యంగా రెండు న్యూడెమోక్రసి పార్టీలు ఉమ్మడిగా జరుపుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య వర్ధంతి సభకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంట్ల సైదులు, పోలేబోయిన కిరణ్, సింహాద్రి, సామా నర్సిరెడ్డి, బొల్లె వెంకన్న, ఎర్ర ఉమేష్, బండి రవి, దండి ప్రవీణ్, భీంరెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్

ప్రజాపక్షం/నల్లగొండ: నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవు తున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు ప్ర తి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, అదే విధంగా జులైలో ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ ముష్కన్10 కార్యక్రమంలో మాట్లాడుతూ జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొ టెక్షన్ డిపా ర్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా ఈ ఆప రేషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎవరైనా బాలల స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించినా, వెట్టి చాకిరీ చేయిం చినా అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చ రించారు. అడిషనల్ ఎస్‌పి రాములు నాయక్, ఎస్‌బి డిఎస్‌పి రమేశ్, డిసి ఆర్‌బి డిఎస్‌పి సైదా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కృష్ణ, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీ సర్ సక్కుబాయి,అసిస్టెంట్ లేబర్ ఆఫిసర్ రాజు, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కార్యాలయాలలో శానిటేషన్ డ్రైవ్

ప్రజాపక్షం/నల్లగొండ: ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రతలో భాగంగా జిల్లా వ్యా ప్తంగా అన్ని కార్యాలయాలలో బుధ, గురువారాలు రెం డు రోజులు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఈ విషయమై జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కార్యాలయాలలో శానిటేషన్ సరిగా ఉండటం లేదని, టాయి లెట్లు సరిగా లేవని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఇలాంటి ఫిర్యాదులు రాకుండా ఉండేందుకుగాను ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. అన్ని జిల్లా కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత సంబంధిత జిల్లా అధికారితో పాటు, సిబ్బంది పైన ఉందని, వారి కార్యాలయాలను శుభ్రంగా ఉంచడమే కాకుండా, కలెక్టర్ కార్యాలయంలోని అన్ని కారిడార్లు శుభ్రంగా ఉంచాలన్నారు. రెండు రోజులపాటు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఈ టెలి కాన్ఫెరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి పూర్ణచంద్ర , అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మి, పరిపాలన అధికారి మోతిలాల్ ,జిల్లా ఇన్ఫార్మాటిక్ అధికారి గణపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం ప్రభుత్వ బాధ్యత

ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: పేదలకు మెరుగైన ఆరోగ్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొక్క ఆధ్వత్ రెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2.50 లక్షల ఎల్‌ఓసి మంజూరు చేసి మంగళవారం ఆయన నివాసంలో అందజేశారు. బాధిత కుటుంబం ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, మండల నాయకులు చిలుకల సంతోష్ యాదవ్, గ్రామ నాయకులు కొడిమాల మహిపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డును అప్ గ్రేడ్ చేయాలి

ప్రజాపక్షం / అయిజ : మున్సిపాలిటీలోని వ్యవసాయ సబ్ మార్కెట్‌ను పూర్తి స్థా యిలో అప్ గ్రేడ్ చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్రా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన బిజెపి నాయకులతో కలసి శిదిలమైన సబ్ మార్కెట్ యార్డును సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు వ్యవసాయ మార్కెట్‌కు 32 గ్రామాల ప్రజలు పండించిన కూరగాయలు తీసుకొస్తారని ఉదయం కూరగాయల మార్కెట్ నడుస్తుందని, గురువారం పశువుల సంత పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. అక్కడ రైతులకు తాగునీరు. పశువులకు తాగునీరు అందుబాటులో ఉండవు అని మండిపడ్డారు. అలాగే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని దళారీల నుండి రైతులను కాపాడాలని తూకంలో మోసాలు జరగకుండా చూడాలన్నారు. పట్టణ మండల అధ్యక్షులు నరసింహాశెట్టి, గోపాల కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్‌రెడ్డి, బిజెపి నాయకులు బీమ్‌సేన్ రావు, బి.వెంకటేష్, జి. వెంకటేష్,యాదవ్, వీరేష్ గౌడు, లక్ష్మ ణచారి, అశోక్,రామకృష్ణ, భీమన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యాలయం కూల్చండి

పేదోడి ఇల్లు కూల్చినప్పుడు పార్టీ ఆఫీసును ఎందుకు కూల్చరు?

* జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా నిర్మించిన బిఆర్ఎస్ కార్యాలయం
* మున్సిపల్ అధికారులపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం

ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి : పేదోడు ఇల్లు నిర్మించుకుంటే మూకుమ్మడిగా దాడి చేసి కూల్చేస్తారు.. వంద కోట్ల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని ఎలాంటి అనుమతులు లేకుండా పార్టీ కార్యాలయం నిర్మాణం చేస్తుంటే ఏం చేస్తున్నారు.. పేదలకు ఒక న్యాయం.. అధికారంలో ఉన్న పార్టీలకు ఒక న్యాయమా.. రాబోయే రోజుల్లో పేదోడు రోడ్ల మీద ఇల్లు కట్టుకున్నా ఎవరు అడుగొద్దు అంటూ తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. హైదరాబాద్ రోడ్డు విటి కాలనీలో వందల కోట్ల విలువ చేసే వ్యవసాయ యాంత్రీకరణ కార్యాలయ స్థలంలో అట్టి కార్యాల యం కూల్చివేసి బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పార్టీ కార్యాలయం నిర్మాణం చేసుకున్నారు. నాడు పార్టీ కా ర్యాలయ నిర్మాణం సమయంలో ప్రతిపక్షంలో ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమంగా నిర్మించిన బిఆర్ఎస్ కార్యాలయం కూల్చేస్తామని నాడే హెచ్చరించారు. అన్నట్లుగా నల్లగొండ జిల్లా కేంద్రంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలలో పాల్గొన్న ఆయన మున్సిపల్ పర్మిషన్ లేకుండా ప్రభుత్వ స్థలంలో నిర్మాణం చేసిన బిఆర్ఎస్ కార్యాలయం కూల్చివేయాలంటూ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, కమీషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ లను హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలో ఓ పేదవాడు పర్మిషన్ లేకుం డా ఇల్లు నిర్మించుకుంటే కూల్చేస్తారు. కానీ వంద కోట్ల ఆస్తి విలువ కలిగిన ప్రభుత్వ భూమిలో పార్టీ కార్యాలయం కట్టుకుంటే ఎందుకు కూల్చడం లేదని కమీషనర్‌ను ప్రశ్నించారు. నోటీసులు ఇస్తూ చేతులు దులుపుకోవడం కాదని, వెంటనే అ కార్యాలయాన్ని కూల్చేయాలని, ఇది ప్రభుత్వం ఆర్డర్‌గా భావించాలని సూచించారు. అయితే రాజకీయంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో 20 ఏళ్లుగా ఎంఎల్‌ఏగా, మంత్రిగా, మరో ఐదేళ్లుగా భువనగిరి పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయన హాయాంలో ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులను నిర్మించారే తప్పా ఎక్కడ కూడా ప్రైవేట్ పరం చేయకుండా ఆస్తులను కాపాడుకుంటూ వచ్చా రు. అయితే బిఆర్ఎస్ హాయాంలో తమ పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని అతి తక్కువతో లీజుకు తీసుకొని మున్సిపాలిటీ పర్మిషన్ లేకుండా భవన నిర్మాణం చేయడంపై కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతి లేకుండా నిర్మాణం చేసిన బిఆర్ఎస్ కార్యాలయం కూల్చాలని హుకూం జారీ చేయడంతో జిల్లాలో రాజకీయ చర్చలు మొదలయ్యాయి. బిఆర్ఎస్ కార్యాలయంపై మంత్రి ఆదేశాలను అమలు చేస్తారా.. లేదా అనే దానిపై వేచి చూడాల్సిందే.

మండలాభివృద్ధికి సహకరించాలి

డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాపక్షం/మునుగోడు : మునుగోడు మండల అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొని మండలంలో నెలకొన్న సమస్యలపై మాట్లాడారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం కేంద్రమైన మునుగోడు మండలం అత్యంత వెనుకబాటుకు గురైందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. మండలంలో ప్రధానంగా ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులను ఎత్తివేయాలని అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల భవనానికి ఎంఎల్‌ఏ నిధులనుండి ఆ భవనానికి పెయింట్ వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జడ్పిటిసి నారబోయిన స్వరూపారాణి రవి, వైస్ ఎంపిపి అనంత వీణ లింగస్వామి, మండల అభివృద్ధి అధికారి పూజ, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

స్కూల్ సీజ్‌లో ఆంతర్యం ఏమిటి?

విద్యార్థి సంఘ నాయకులు

ప్రజాపక్షం/తిరుమలగిరి: మున్సిపల్ కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయించడంతో గత రెండు రోజుల క్రితం స్కూల్‌ను సీజ్ చేసిన విద్యాశాఖ అధికారులు తిరిగి రెండు రోజుల్లోనే ఎత్తివేయడంలోని ఆంతర్యం అమిటని విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల తీరును తప్పుపడుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కోఆర్డినేటర్ హరీష్ మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అధిక ఫీజులతో పాటు పుస్తకాలు విక్రయిస్తున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఆరోపణలపై విద్యార్థి సంఘ నాయకులు స్కూల్‌ను సందర్శించి పుస్తకాలు విక్రయిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. ఇదే విషయం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌కు ఫిర్యాదు చేయడంతో స్థానిక అధికారులతో స్కూల్‌ను సీజ్ చేసిన అధికారులు రెండు రోజుల్లో తిరిగి ఎత్తివేసినట్లు తెలిపారు. మండలంలో ప్రైవేట్ యాజమాన్యాలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ దోచుకుంటున్నా అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు నవీన్, వంశీ, వేణు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్అన్నారు. మంగళవారం మహిళా శిశు, వికలాంగుల, వ యోవృద్ధుల శాఖపై జిల్లా అధికారులు, సిడిపిఓలు, బిఆర్‌బి కోఆర్డినేటర్లతో సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ మహిళ సాధికారత, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అధికారులు పూర్తి బాధ్యతతో పని చేయాలని చెప్పారు. మహిళలకు సంబంధించిన సఖి సెంటర్, మహిళా సాధికారత కేంద్రం, బాలరక్ష, వికలాంగుల వయోవృద్ధుల విభాగాలపై సమీక్షించారు. జిల్లా సంక్షేమ అధికారి వి వెంకటమరణ, సిడిపిఓలు పారిజాత, కిరణ్మయి,డిసిపిఓ రవి, అధికారులు వినోద్ కుమార్, హేమలత, చైతన్య పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యం మరువలేనిది

జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

ప్రజాపక్షం/యాదాద్రి: జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యం మరువలేనిదని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షుల ఐదేళ్ల పదవీ కాలం ముగింపు సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు సిహెచ్ నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న), జిల్లా కలెక్టరు హనుమంత్ కె.జెండగే ముఖ్య అతిథులుగా హాజరైనారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, సమ స్యల పట్ల ప్రజాప్రతినిధులు అధికారుల భాగస్వామ్యంతో విశేష కృషి చేశారన్నారు. శాసనమండలి సభ్యులు సి.హెచ్.నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న) మాట్లాడుతూ బల్వంతరాయ్ మెహతా కమిటీ వలన స్థానిక సంస్థలు ఏర్పడి గ్రామాల అభివృద్ధికి తోడ్పడ్డాయని, గ్రామ సర్పంచుకు ప్రభుత్వానికి అనుసంధాన వ్యవస్థలని అన్నారు. జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామాలను బలపేతం చేయడానికి మూడు అంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ ఏర్పడిందని, గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు బాగా కృషి చేసినందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. అజెండానే ధ్యేయంగా గ్రామాల సమస్యల సాధనకు కృషి చేశారని, కరోనా సమయంలో కూడా ధైర్యంగా గ్రామాలలో ప్రజాసమస్యలు, అభివృద్ధి పనుల పట్ల సమీక్షించుకుంటూ పని చేశారన్నారు. ప్రజా ప్రతినిధులు ఎక్కువగా ప్రజల మధ్య ఉంటారు కాబట్టి పదవీ కాలం తరువాత కూడా మీరు సంక్షేమ కార్యక్రమాల అమలు పట్ల సూచనలు ఇవ్వాలన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బికూ నాయక్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎన్.శోభారాణిలు పాల్గొన్నారు. అనంతరం జెడ్పిటిసిలు, ఎంపీపీలు, కోఆప్షన్ మెంబర్లకు సన్మాన ం నిర్వహించారు.

ప్రజల ఆరోగ్యం కాపాడడంలో వైద్యుల పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే

ప్రజాపక్షం/భువనగిరి : ప్రజల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధతో వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జండగే అన్నారు. డాక్టర్ బిసి రాయ్ జన్మదినోత్సవం డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం రాత్రి భువనగిరి పట్టణంలోని వి కన్వెన్షన్‌లో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనం ఎలాంటి పరిస్థితి ల్లో డాక్టర్ దగ్గరికి వెళ్లిన గాని డాక్టర్స్ మన ప్రాణాలను కాపాడడానికే శతవిధాల ప్రయత్నం చేస్తారని తెలిపారు.డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లు అందరూ కూడా తమ కుటుంబంతో ఉత్సాహంగా, ఆటపాటలతో, గడపకుండా కొత్త విషయాలను తెలుసుకునే విధంగా కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. డాక్టర్ గిరిధర్ ప్రసాద్ హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్ గురించి డిజిటల్ స్క్రీన్ మీద వివరించారు. డిఎంహెచ్వో డాక్టర్.యశోద, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ విజయ్ భార్గవ్, కార్యదర్శి,డాక్టర్ కృష్ణ చై తన్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బా లాజీ ,రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, రెడ్ క్రాస్ డివిజన్ కమిటీ చైర్మన్ సద్ది వెంకట రెడ్డి, డాక్టర్ స్నేహ శాంతి,డాక్టర్ చల్లా జయశ్రీ,రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్లు శేక్ హమీద్ పాశ, అంజయ్య, రాంబాయి, జంపాల అంజయ్య, ఎస్పి ఉపేందర్, ఎస్పీ స్పందన,బండారు జయశ్రీ, లావణ్య, సిస్టర్ వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను విస్తరించడమే ప్రభుత్వ ఉద్దేశం

ప్రజాపక్షం/బొమ్మలరామారం : మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలను విస్తరించడమే పల్లె దవఖానాల ఉద్దేశమని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని రామలింగంపల్లిలో 20 లక్షల నిధులతో నిర్మించిన పల్లె దవఖానను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మారుమూల గ్రామీణ పేద ప్రజలకు నాణ్యమైన కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల విద్యా, వైద్య రంగం ఎంతో వెనుకబడిందని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రామలింగంపల్లికి చెందిన యాదవులు రామిలింగంపల్లి గ్రామ పరిధిలో ఉన్న కెమికల్ కంపెనీలు వదులుతున్న విషపదార్థాల వల్ల కలుషితమైన నీరు చెరువులలో కలవడం వల్ల తమ మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని తక్షణమే విచారణ జరిపి విష పదార్థాలను కలుషితమైన నీటిని వదులుతున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తక్షణమే విచారణ జరిపించి విష పదార్థాలను వదులుతున్న కెమికల్ కంపెనీలపై చర్యలు తీసుకునే విధంగా అధికారులకు ఆదేశాలు ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు హేర్వ హేమంత్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ యాంజాల మండల వైద్య అధికారి శ్రవణ్ కుమార్, గ్రామ కార్యదర్శి రవీందర్ రెడ్డితో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అన్ని విధాలుగా మండలం అభివృద్ధి

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ప్రజాపక్షం/తుర్కపల్లి : అలేరు నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుందామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ఆలేరు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మంగళవారం తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనానికి, తుర్కపల్లి మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వ్యాపార సముదాయాలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విశ్రాంతి షెడ్డు నిర్మాణానికి, జగ్య తండాలో సీసీ రోడ్డు పనులకు, వాసాలమర్రి గ్రామంలో 3 మల్టీపర్పస్ భవన నిర్మాణాలకు,గంధమల్ల గ్రామంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పిఎసిఎస్ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. రైతు బీమా, రైత బంధు పలు సంక్షేమ పథకాలకు రైతులకు య థావిధిగా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, గిద్దె కరుణాకర్, మోహన్ బాబు నాయక్ ,పలుగుల నవీన్ కుమార్, తహసిల్దార్ దేశ నాయక్ ,ఎంపీడీవో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్లు,పాల్గొన్నారు.

కొత్త చట్టాల ప్రకారమే కేసు నమోదు

ప్రజాపక్షం / గద్వాల : జిల్లా పరిధిలోని రాజోలి మండల కేంద్రానికి చెందిన బటికేరి శ్రీనివాసులు అను వ్యక్తి జూలై 01న ఆనారోగ్య, కుటుంబ సమస్యలతో జీవితంపై విరక్తి చెంది సుంకేసుల డ్యాంలోకి దూకి మృతి చెందాడు. ఈ విషయమై అతని కుమారుడు బటికేరి బసవరాజు ఫిర్యాదు మేరకు భారతదేశ కొత్త చట్టాల ప్రకారం జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం రాజోలి ఎస్సై జగదీష్ సెక్షన్ 194 బిఎన్ఎస్ఎస్ (భారతీయ నాగరిక్ సురక్ష సంహిత చట్టవ) ప్రకారం కేసు నమోదు చేశారు. రైటర్స్‌కు ఏవైనా సందేహాలు ఉంటే శిక్షణకు వెళ్ళి వచ్చిన ఎక్స్పర్ట్ ఉన్నతాధికారులను సంప్రదించి ముందుకెళ్ళాలని ఆయన సూచించారు.

సరిలేని వ్యాపకం..!

సం"పూర్ణ" దోపకం...!!
మారని పోలీసు తీరు

సీతారామ ప్రాజెక్టుతో మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామలం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీని రెండు నెలల లోపు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని డోర్నకల్ మండలంలో చాప్లా తండా గ్రామం వద్ద సీతారామ ప్రాజెక్టు కాలువ పనులను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఇతర అధికారులతో కలసి మంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు డిజైన్‌ను మ్యాప్ ద్వారా ఇప్పటివరకు జరిగిన పనులు, కొనసాగుతున్న కెనాళ్ల పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావడానికి కావాల్సిన నిధులు, ఎదురవుతున్న సమస్యలను ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. తమ ప్రభుత్వం రైతులకు నేస్తంగా పనిచేస్తుందని, వారి ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతో మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామలం అవుతుందని వెల్లడించారు. విద్యకు కూడా పెద్దపీట వేస్తున్నామని వివరించారు. పేదవారికి వైద్యం అందించే కార్యక్రమాలను ఆరు గ్యారెంటీలలో భాగంగా ఆయా వర్గాలకు అందగా ప్రభుత్వం ఉంటుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వం వచ్చి 90 రోజులలో సుమారు 30వేల ప్రభుత్వ ఉద్యోగులు ఇచ్చామన్నారు. ప్రాణాళిక బద్ధంగా సాగునీరు రైతులకు అందించే సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రణాళికలతోనే పనులు చేపట్టక పోవడం వల్ల సాగునీటి సరఫరా జరిగే పరిస్థితే లేదన్నారు. ఆగస్టు వరకు ఖమ్మం జిల్లాలో రెండు మైనర్ ప్రాజెక్టులకు గోదావరి నీటిని తరలించే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. ఆగస్టు 15లోపు నాగార్జున సాగర్ ఆయకట్టులో సుమారు ఒక లక్షాయాభై అయిదు వేల ఎకరాలను, మీడియం ప్రాజెక్టులైన వైరా, లంకా సాగర్ రెండు ప్రాజెక్టు పరిధిలో ఉన్న ఆయకట్టుతో పాటు మైనర్ ఇరిగేషన్‌లో ఉన్న ఆయకట్టు చెరువులను కూడా లింక్ కెనాళ్లను అనుసంధానం చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆర్డీఓ అలివేలు, డీఎస్పీ తిరుపతి రావు, కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, అంబటి వీరభద్రం, కాలం రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టియూడబ్ల్యూజె) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అన్నారు. మంగళవారం హైదరాబాదులోని టియూడబ్ల్యూజె కార్యాలయంలో టియూడబ్ల్యూజె (ఐజెయు) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ వీరిని కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు వృత్తిలో నైపుణ్యం పెంపొందేందుకు మీడియా అకాడమీ ద్వారా ప్రత్యేక శిక్షణ శిబిరం ఏర్పాటు చేయాలని కోరగా అతి త్వరలో కొమురం భీం జిల్లాలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఇటీవల టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన విరహత్ అలీ, టియూడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డికు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఎంఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండి అహ్మద్, ఎంఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ ప్రతినిధులు ఖాజా మొయినుద్దీన్ , సయ్యద్ అర్ఫాజ్ అలీ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ : నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకొని, సరైన వసతులు కల్పించి ఉన్నతమైన విద్యను అందించే కేంద్రాలుగా మార్చాలని ఎఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ అన్నారు. మంగవారం ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు జనార్దన్ ఎఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తూ పేద, మధ్య తరగతి ప్రజలను పట్టించుకోలేదని అన్నారు. మధ్యహ్న భోజన పథకానికి అధిక నిధులు కేటాయించి, విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఎంఇఒ, అటెండర్, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిద్దుల సుమన్,ఆకారపు శ్రావణ్‌కుమార్,నీరుగంటి శ్రీనివాస్,రమేష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రాష్ట్రంలో ఉన్నది రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి సర్సింగారావు అధ్యక్షతన నిర్వహించిన రైతుల మహాజన సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, అర్హులైన రైతులందరికీ రైతు భరోసా, రుణమాఫీ అమలు జరుగుతుందని తెలిపారు. ఆగష్టు 15 లోపు ఏకకాలంలో రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తుండటమే రైతు ప్రభుత్వానికి గొప్ప నిదర్శనమని అన్నారు. ఈ సమావేశాలల్లో పాల్గొన్న పలువురు పలు గ్రామాల రైతులు మాట్లాడుతూ, ఐదెకరాల నుండి పదెకరాల లోపు భూమి కలిగి ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుండి రైతు భరోసా పథకం అందేలా చూడాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా, మరికొందరు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందేలా చూడాలని కోరారు. వాస్తవంగా సాగు చేసుకునే రైతులతో పాటు కౌలు రైతులకు సహాయం చేసి, రైతు భీమాను కొనసాగించేలా చూడాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ తమ సూచనలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి అధికారులు ప్రత్యేక కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం దేవాదాయశాఖ అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రావు, అసిస్టెంట్ కమిషనర్ సునీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ రావు, ఏఈ దుర్గాప్రసాద్, భూపాలపల్లి డివిజన్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీక్షాలో అధికారులతో నియోజకవర్గంలోని పలు దేవాలయాలపైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చర్చ జరిపారు. ముఖ్యంగా రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయ అభివృద్ధి, చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలోని నాపాక ఆలయ అభివృద్ధితో పాటు పలు దేవాలయాల అభివృద్ధికి సంబంధించి చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నదని, అందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు సూచించారు.

మంత్రి పొన్నంను కలిసిన కాంగ్రెస్ నేతలు

ప్రజాపక్షం/గజ్వేల్ : రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మంగళవారం గజ్వేల్ కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆయనను కలిసి నియోజకవర్గ పరిధిలోని నామినేటెడ్ పోస్టులను త్వరగా భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు నరేందర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, లక్ష్మారెడ్డి, సర్దార్ ఖాన్, రాములు గౌడ్, శివారెడ్డి, యాదగిరి తదితరులు ఉన్నారు.

చెరువు ప్రమాదకరంగా ఉన్నా నిర్లక్ష్యం ఎందుకు?

అధికారులపై ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆగ్రహం

ప్రజాపక్షం/ఆత్మకూరు : కోతకు గురై ప్రమాదకర స్థితిలో ఉన్న ఆత్మకూరు చెరువును రైతుల ద్వారా తెలుసుకుని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఐబి ఈఈ సునీతతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ద చెరువు కట్ట కోతకు గురై ప్రమాదకరంగా ఉన్నా ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేశారంటూ ఐబీ అధికారులపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్ట కోతకు గురై ప్రమాదకరంగా ఉందని ఎమ్మెల్యే రేవూరి దృష్టికి రైతులు తీసుక పోవడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ, ఐబీ అధికారులతో కలిసి కోతకు గురైన చెరువు కట్టను పరిశీలించారు. సుమారు రెండు కిలోమీటర్లు అధికారులతో కలిసి ఎమ్మెల్యే చెరువు కట్ట, దెబ్బతిన్న మత్తడి, తూములను, కోతకు గురైన కట్టను అనువణువు పరిశీలించి ఐబి డిఇ వేణుగోపాల్, ఎఇ జ్యోతి రాణిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండేళ్ల నుంచి చెరువు కట్ట ప్రమాదకరంగా మారుతుందని వెంటనే మరమ్మతులు చేయాలని అధికారుల దృష్టికి తీసుకపోయినా పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యేకు వివరించారు. విధులలో వైఫల్యంపై ఐబీ డీఈ వేణుగోపాల్, ఏఈ జ్యోతిరాణిలపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఆత్మకూరులో అతి పెద్ద చెరువు ఆయకట్టు వెయ్యి ఎకరాలకు పైన ఉంటుందని, ఈ చెరువు కింద ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, కామారం, చౌళ్లపల్లి గ్రామాల రైతులు పంటల సాగు చేసుకుంటున్నారన్నారు. మత్స్యకారులకు చేపల పెంపకానికి ఎంతో ఉపయోగపడే చెరువుపై ఇంత నిర్లక్ష్యమా అంటూ అధికారులను ప్రశ్నించారు. చెరువు నిండి కట్ట తెగితే ప్రమాదం జరిగే పరిస్థితి ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాశ్వత మరమ్ముతులు కోసం వెంటనే నివేధిక తయారుచేసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ,ఏఈతో పటు కాంగ్రెస్ నాయకుడు బీరం సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజుగౌడ్, శ్రీనివాస రెడ్డి, సొసైటి చైర్మన్ ఏరుకొండ రవిందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కమలాపురం రమేశ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మండల కిసాన్ రైతు అధ్యక్షుడు రేవూరి జయపాల్‌రెడ్డి, మత్స్య సహకార సంఘం చైర్మన్ భయ్యా తిరుపతి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాజా, పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వాల రవి, మాజీ సర్పంచ్ షేక్ ఇమామ్, సందీప్, షేక్ ఖాసీం,ఎస్టీ షరీఫ్, దామెర రాజు తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు పంపిణీ

ప్రజాపక్షం/కౌడిపల్లి : మండల పరిధిలో తిమ్మాపూర్ గ్రామంలో గౌడ సంఘం ముదిరాజ్ సం ఘం భవనలు ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అలాగే పరిధిలో కొట్టాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కొడగండ్ల ప్ర భాకర్ ప్రమాదవశాత్తు మూడు నెలల క్రితం మరణించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో మాజీ సిఎం కెసిఆర్ సహకారంతో పార్టీ తరపున 2 లక్షల రూపాయల బీమా చెక్కు ను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మృతుని భార్యకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, జడ్పిటిసి కవిత అమర్ సింగ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్, రైలాపూర్ ఎంపీటీసీ స్వప్న కిషోర్ గౌడ్, మాజీ సర్పంచ్ పద్మ కిష్టయ్య, నాసాన్పల్లి మాజీ సర్పంచ్ అల్మాయపేట ఎల్లమ్మయ్య, నాయకులు మహిపాల్ రెడ్డి, పోల నవీన్, సాయ గౌడ్, కొండల్ రెడ్డి, బింది రమేష్ గౌడ్, తిమ్మాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సత్తయ్య, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నైముద్దీన్ సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వరద నీటిపై ఎప్పటికప్పుడు సమాచారమివ్వాలి

కలెక్టర్ టిఎస్ దివాకర

ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి : అధికారులు వరద నీటిపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కన్నాయిగూడెం ఎంపిడిఓ కార్యాలయంలో వన మహోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మొక్కను నాటి నీళ్లు పోశారు. అనంతరం మండల విద్యా వనరుల కేంద్రంలో మండల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మండలంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు సీజన్‌లో పెద్దయెత్తున మొక్కలను నాటి వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలలో గోదావరి వరద నీటిని నిలువ చేసే అవకాశం లేకపోవడంతో ఈ వర్షాకాలంలో నేరుగా దాని ప్రభావం సమ్మక్క సారలమ్మపై ఉంటుందన్నారు. కాబట్టి స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి నది వరద నీటిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరదలు సంభవిస్తే లోతట్టు ప్రాంతాల నుండి ఎగువ ప్రాంతాలకు ప్రజలను తరలించాలని అన్నారు. ఇప్పటికే జిల్లాలో నాలుగు బోట్స్ సిద్ధంగా ఉన్నాయని, అదనంగా మరో రెండు బోట్స్‌ను తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అనంతరం సమ్మక్క సాగర్ ప్రాజెక్టు తుపాకులగూడెం బ్యారేజ్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా బ్యారేజ్‌కు 59 గేట్లు ఉన్నవని, కేపాసిటి 6.94 టిఎంసి, ప్రస్తుతం 32 గేట్లు ఓపెన్ చేయనైందని 0.76 టిఎంసి వాటర్ ఫ్లో అవుతుందని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ముప్పనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం భవనం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సమ్మక్క, వైస్ ఎంపిపి భాస్కర్, మండల ప్రత్యేకాధికారి వెంకట నారాయణ, తహసీల్దారు సలీం, ఎంపిడిఓ అనిత, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిఓ, ఎంఈఓ, సిడిపిఓ, ఏఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/మహాదేవపూర్ : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల శర్మ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌళిక సదుపాలయాలను, వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి కాని మరుగుదొడ్లు పనిచేయడం లేదని రోగులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆసుపత్రిలో మౌళిక సదుపాయాలకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. మండలంలోని మారుమూల ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం మండలంలోని మొట్‌పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో మండల పరిషత్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని, కాళేశ్వరం నుండి కుట్లం వెళ్లే రహదారి పాడైపోవడంతో పరిశీలించి నిర్మాణానికి అయ్యే అంచనా వ్యయానికి ప్రతిపాదనలు పంపాలని పంచాయత్‌రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ర్యటన ఉన్నందున చేపట్టే కార్యక్రమ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట చంద్రశేఖర్,తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్,ఎంపిడిఓ చంద్రశేఖర్,పంచాయత్రాజ్ ఈఈ దిలీప్, డిఈ సాయిలు, ఏఈ రవిందర్, సిడిపిఓ రాధిక, ఎంపిపి రాణీ బాయి తదితరులు పాల్గొన్నారు.

వెంటనే అటవీ భూములకు సర్వే పూర్తి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి: అటవీ భూములకు హద్దులను నిర్ధారించుటకు, అక్రమణలను తొలగించుటకు ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు జిల్లాలో జాయింట్ సర్వేను పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతనలో జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా 23738 హెక్టార్ల అటవీ విస్తీర్ణం 77 ప్రాంతాలలో కలదని, అటవీ శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు జాయింట్ సర్వే పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అటవీ బ్లాక్‌లను గుర్తించి వివాదాలను తొందరగా పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ రికార్డులలో అటవీ బ్లాక్‌లను చేర్చాలన్నారు. వన్యప్రాణుల సంరక్షణకు, వేసవి కాలంలో మంటల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాస్, సిద్దిపేట ఆర్డీవో సందానందం , ఫారెస్ట్ రేంజ్ అధికారులు తదితరులు ఉన్నారు.

శ్రీచైతన్య పాఠశాలను సీజ్ చేయాలి

ఎఐఎస్ఎఫ్ డిమాండ్

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని శ్రీచైతన్య పాఠశాలను సీజ్ చేయాలని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించగా జిల్లా విద్యాశాఖాధికారికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి ఎంఇఒను పంపించారు. ధర్నా నిర్వహించిన అనంతరం మండల విద్యాశాఖాధికారి రవిందర్‌కు ఎఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పాఠ్యపుస్తకాల అక్రమ దందాపై, అధిక ఫీజులపై విద్యాశాఖాధికారులు యాజమాన్యానికి నోటీసులు అందించారు. అలాగే 8,9,10 తరగతి సెక్షన్‌లకు అనుమతి లేకపోవడంతో ఆ తరగతుల క్లాస్ రూమ్‌లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్ మాట్లాడుతూ శ్రీచైతన్య పాఠశాల గత నాలుగు సంవత్సరాల నుండి 8,9,10 తరగతులకు ప్రభుత్వ అనుమతి లేకుండా నడిపిస్తున్నదని అన్నారు. దీని వల్ల ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. అలాగే పాఠ్యపుస్తకాల అక్రమ దందాపై, అధిక ఫీజులపై విద్యాశాఖాధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ముల్కనూరు గ్రామంలో శ్రీచైతన్య ఉద్యోగి ఇంట్లో వ్యాపారాన్ని కొనసాగిస్తూ దోపిడికి పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి శ్రీచైతన్య పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల అక్రమ దందాపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి రవితేజ, నాయకులు ఎస్. మనోజ్,వి. నరేష్, ఎం.సందీప్, ఎం.కళ్యాణ్, యు.వినయ్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 4155.88 కోట్లు

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : జనగామ జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 4155.88 కోట్లుగా నిర్ధారించారు. ప్రభుత్వం గుర్తించి యూనిట్స్‌కే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తీర్మాణించారు. మంగళవారం జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా సమన్వయ సమావేశంతో పాటు జిల్లా స్థాయి సమీక్ష సమావేశం కలెక్టరేట్‌లో జరిగింది. 2024–25 సంవత్సరానికి వార్షిక రుణ ప్రాణాళిక రూపొందించారు. ఈ సందర్భంగా 2023–24వ సంవత్సరంలో తీసుకున్న రుణ లక్ష్యాలు, ప్రగతిపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. బ్యాంక్ అధికారులు సమగ్ర నివేధిక అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక రుణ ప్రగతి లక్ష్యాలను సాధించేందుకు తగిన వనరులు ఉన్నాయన్నారు. రుణ ప్రగతికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, యూనిట్స్ లక్ష్యాల సాధింపుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బ్యాంకర్లను ఆదేశించారు. గతీ వార్షిక రుణ ప్రణాళిక 3102.76 కోట్లు కాగా 2979.83 కోట్లు మంజూరు చేసి 96.04 శాతం సాధించామన్నారు. నాబార్డ్ ఆధ్వర్యంలో ఆవ్వాకల్చర్ చేపట్టడం జరిగిందదని అన్నారు. 6990 మైక్రో రుణాలు 6వేల పాడి పరిశ్రమ యూనిట్లతో పాటు 1200 పౌల్ట్రీ యూనిట్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా శక్తి సంఘాలను జిల్లా అధికారులతో బ్యాంక్ అధికారులు కలిసి గ్రామ పంచాయితీ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహిస్తూ విక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ యూనిట్లు వాటి వలన వచ్చే లాభాలు, బ్యాంక్‌లు ప్రజలకు చేరువవ్వడం వంటి వాటిపై అధికారులను వివరంగా వివరించారు. నాబార్డు ఏజిఎం చంద్రశేఖర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మొగులప్ప, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, జిల్లా పరిశ్రమల అధికారి రమేష్, పశు సంవర్ధక శాఖ అధికారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

ప్రజాపక్షం/తొర్రూరు : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని ప్రజల సమస్యలను పరిష్కారానికై కృషి చేస్తామని తొర్రూరు పట్టణ కాం

భూ సర్వే పనులు సకాలంలో పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : జిల్లాలో ఉన్న భూ సమస్యల పరిష్కారం, వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ సంబంధించిన భూ సర్వే ప్రక్రియ వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో భూ సర్వేపై మండల సర్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ వివాదాల పరిష్కారం కోసం సరిహద్దు సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ఎన్టిపిసి భూ సేకరణ నిమిత్తం సదరు భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయో తెలియజేస్తూ ఎంజాయ్మెంట్ సర్వే రైతుల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో భూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాస్, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

5న కలెక్టర్ ఆఫీసు ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : తెలంగాణ లో ఉన్న నూతన బొగ్గు గనులను వేలం కు వ్యతిరేకంగా మరియు నూతన గనులను సింగరేణి కి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఎఐటియుసి పిలుపు మేరకు జూలై 5 నుంచి 12 వరకు సింగరేణి వ్యాప్తంగా జరిగే ఆందోళన కార్యక్రమాల్లో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు కోరారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని రీజనల్ ల్యాబ్ మరియు ఎక్స్ ప్లోరేషన్ లో జరిగిన ఉద్యగుల సమావేశంలో వారు పాల్గొని కార్మికుల, ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రీజనల్ ల్యాబ్, ఎక్స్ ప్లోరేషన్ లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎం.ఎ.గౌస్, ఎం.సత్యనారాయణ, దాతు సత్యనారాయణ తో పాటు ఉద్యోగులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

జైపూర్ గురుకులంలో వన మహోత్సవ కార్యక్రమం

మొక్కలు నాటిన అధికారులు ప్రజాప్రతినిధులు

ప్రజాపక్షం / జైపూర్ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున జైపూర్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో జైపూర్ మండల అధికారులు ప్రజాప్రతినిధులు మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరు చెప్పి అనేక అవకతవకలకు పాల్పడిందని. హరితహారం లో పెట్టిన ఏ ఒక్క ముక్క కూడా బ్రతికిన ఆనవాళ్లు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చదనాన్ని పెంచుతూ అడవుల విస్తీర్ణాన్ని పెంచడానికి వన మహోత్సవ కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తమ ఇంటి పరిసరాల్లో తమ ఊరిలో మొక్కలు నాటడంతోపాటు మొక్కలను బ్రతికించే బాధ్యత కూడా తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఎంపిడిఒ సత్యనారాయణ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బాలభాస్కర్ నాయకులు కల్కి రమేష్. రాజు మాజీ ఎంపిటిసి లక్ష్మణ్ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పార్టీ ఇన్‌చార్జీగా రవీందర్ రెడ్డిని కొనసాగించాలి

ప్రజాపక్షం / బాన్సువాడ : బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా ఏనుగు రవీందర్ రెడ్డిని కొనసాగించాలని కోరుతూ మంగళవారం నసురుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామ కాంగ్రెస్ నాయకులు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడి ఓడిన ఏనుగు రవీందర్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ తీసుకు వచ్చారని ఇన్‌చార్జిగా తాను ఉంటేనే కార్యకర్తలకు మనోధైర్యం ఉంటుందని అధిష్టానం ఆలోచించి ఇన్‌చార్జిగా రవీందర్ రెడ్డిని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉడుతల నాగరాజు గౌడ్, ఎంపిటిసి కుమ్మరి నారాయణ, మాజీ సర్పంచ్ నారగౌడ్, కిషోర్ యాదవ్, సుభాష్, జానేద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

ప్రజాపక్షం/ రామగిరి : రామగుండం 3 ఏరియా లోని గనులకు సంబంధించి భద్రత, బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణాపై ఆర్జీ3 జీ.ఎం ఎన్. సుధాకర రావు మంగళవారం జి. ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఓసిపి 1, ఓసిపి 2 ఉ పరితల గనుల ఉత్పతి, ఉత్పాదకత, రవాణా, ఓ.బీ(మట్టి వెలికితీత) లక్ష్యా ల అంశాలపై చర్చించారు. ఆర్జీ 3 ఏరియావివిధవిభాగాలపనితీరును విశ్లేషించారు. ఈ సందర్భంగా వివిధ గనుల అధికారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు, అలాగే నిర్దేశించిన బొగ్గు రవాణా చేయడానికి అనుగుణంగా తమ వంతు కృషి చే స్తూ, లక్ష్యాలను భద్రతతో సాధించాలి.ఫైనాన్స్ ఏ.జీ.ఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధాకృష్ణ, కె.రాజేందర్, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, డీ.జీ.ఎం.ఐ.ఈ.డీ కే.చంద్ర శేఖర్, ఏరియా సర్వే అధికారి డి. జనార్ధన రెడ్డి, పర్యావరణ అధికారి పి.రాజా రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ లు ఆర్.శ్రీనివాస్, ఎం.నాగరాజు, మేనేజర్లు ఉదయ్ హరిజన్, కే.వి.రామరావు, నాణ్యత అధికారి బీ.వి.సత్య నారాయణ, వివిధ విభాగాల అధిపతులుపాల్గొన్నారు.

చిరుధాన్యాల మార్కెట్‌ను అభివృద్ధి చేయాలి

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : సరైన పోషక విలువలు కలిగిన చిరుధాన్యాల మార్కెట్ ను మరింత అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండల కేంద్రంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజరాజేశ్వరి మిల్లెట్ యూనిట్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిరుధాన్యాలు అత్యధికంగా పోషక విలువలు కలిగి ఉంటాయని, అంగన్‌వాడి కేంద్రాలకు పంపిణీ చేయడం ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. యూనిట్ నిర్వహణకు వినియోగించిన పెట్టుబడి, పని చేస్తున్న వర్కర్లు, అంగన్‌వాడీలకు చేస్తున్న పంపిణీ వివరాలను పరిశీలించి మార్కెట్టు మరింత అభివృద్ధి చేసేలా కృషి చేయాలని తెలిపారు. నాను సంచులు వినియోగించాలని, నిషేధిత ప్లాస్టిక్ ను నిరోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, డిపిఎం సారయ్య, ఎపిఎం శ్రీనివాస్, సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాపక్షం /మెట్ పల్లి : మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మెట్ పల్లి పట్టణంలో మంగళవారం మున్సిపాలిటీలో ముంపు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. డ్రైనేజి వ్యవస్థను శుభ్రంగా ఉంచుటకు ఎప్పటికప్పుడు శానిటేషన్ చెయించాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు ఉండకుండా ఇండ్లలోకి నీరు వెళ్ళకుండా నీటిని దారి మళ్లించి పెద్ద డ్రైనేజిని నిర్మించడానికి తగిన చర్యలు తీసుకొవాలని అధికారులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా పక్షం/పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి పట్టణ అభివృద్ధి తన ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పట్టణంలోని 04 & 23 వార్డులను మంగళవారం రోజున ఉదయం స్థానిక మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లతో కలిసి పెద్దపల్లి పట్టణ సమస్యల పరిష్కారానికై వార్డులను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని 4 , 23 వార్డుల్లో సమస్యలను అడిగి తెలుసుకుంటూ వార్డులోని సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని, వార్డుల్లో డ్రైనేజ్ సమస్య రోడ్డు సమస్యలు రానున్న రెండు నెలల్లో పూర్తి చేస్తామని గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే పెద్దపల్లి పట్టణం సమస్యలా వలయంగా తయారు కావడం జరిగిందనీ, అమృత్ పథకంలో రూ. 22 కోట్లతో చేపట్టే పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. పట్టణంలో ఎక్కడ కూడా సమస్యలు లేకుండా చేసి, త్రాగు నీటి, రోడ్ల, డ్రైనేజీ, పరిశుభ్రత సమస్యలు రాకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు. పెద్దపల్లి పట్టణంలో సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నిరు. అనంతరం నాలుగవ వార్డు సందర్శనలో భాగంగా స్థానిక కౌన్సిలర్ కొంతం శ్రీనివాస్ రెడ్డి ఇటీవల కాలంలో గుండెపోటు తో మరణించగా వారిని స్మరించుకుంటూ వారి నివాసంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వివిధ శాఖల అధికారులు, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

బిజెపి ఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ప్రజాపక్షం/దిల్వార్‌పూర్: ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని బీజేఎల్పీ నేత నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం రోజున దిలావర్‌పూర్ మండలంలోని లోలం గ్రామంలో 'వన మహోత్సవం' కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని మొక్కలు నాటారు. వాతావరణంలో వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని లక్షలాదిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామాలలో వీధులలో బాధ్యతగా ప్రతి ఒకరు తమ పూర్వీకుల పేరిట కనీసం ఐదు మొక్కలను నాటాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల పట్ల అన్ని వర్గాలకు కనీస అవగాహన ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.గ్రామీణ ప్రాంతాలలో సుస్థిర పాలనను అందించేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రణాళిక బద్ధమైన రీతిలో ముందుకెళ్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అదనపు లోకల్ బాడీ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే నల్లా ఇంద్రకరణ్ రెడ్డి,ఎంపీడీవో, ఎం.పి.ఓ అజిస్ ఖాన్, ఏ.పి.ఓ దివ్యరెడ్డి, మంద మల్లేష్, కే.సాయన్న, వి.భుమయ్య, కార్యదర్శి శ్రావణ్ కుమార్, మహేష్, ఆయా శాఖల అధికారులు, రాజకీయ పార్టీ పదాధికారులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంఖుస్థాపన..

మండలంలోని గుండంపల్లి ఎక్స్ రోడ్డు జాతీయ రహదారి ఎన్‌హెచ్ 61 నుండి వయా గుండంపల్లి మీదుగా దిలవార్‌పూర్ వరకు కూ.10 కోట్ల నిధులతో రెండు వరుసల రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి,జెపిటిసి తక్కల రమణ రెడ్డి,ముత్యం రెడ్డి,చంద్రకాంత్,వీరేశ్,శైలేశ్వర్,శ్రీకాంత్ రెడ్డి తో పాటు గ్రామ ప్రజలు,విడిసి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో కలిసిన గురుశిష్యులు

నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరాను

ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం / బాన్సువాడ : నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని తాను ఎటువంటి పదవులు ఆశించడం లేదని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలోని ఆయన నివాసంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ మొదటిసారి వచ్చిన సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ పార్టీనుండే ప్రారంభమైందని, తన రాజకీయ చివరి దశలో కూడా కాంగ్రెస్ పార్టీతోనే ముగుస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలన చూసి ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, తన ఎమ్మెల్యే పదవి పూర్తయ్యేలోపు నియోజకవర్గంలో ప్రజలకు అన్ని పనులు చేశానని తృప్తి కలిగేందుకు అనునిత్యం ప్రజాసేవ చేస్తానన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమించిన కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు టికెట్ రాకుండా పార్టీ అధిష్టానాన్ని ధిక్కరించలేదని, క్రమశిక్షణ గల నాయకుడు కాసుల బాలరాజ్ అని కొనియాడారు. ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పుడు నాయకులపై ఆరోపణలు చేయడం సహజమని, ఇకపై నియోజకవర్గ అభివృద్ధికై కాసుల బాలరాజ్‌తో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. కాసుల బాలరాజుకు పార్టీ అధిష్టానం కార్పొరేషన్ ఛైర్మన్ పదవి కట్టబెడితే ఇక్కడున్న నాయకులు పదవి ఇవ్వవద్దని హైదరాబాద్‌లో ధర్నాలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు కోసం గత ముప్పై ఏళ్లుగా కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకే తాను పెద్దపీట వేస్తానని, ఎవరు అధైర్యపడవద్దని కార్యకర్తలకు సూచించారు. పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి కానీ కాసుల బాలరాజు దృష్టికి గాని తీసుకువచ్చి సమస్యను పరిష్కరించుకోవచ్చని ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉండి బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఒకప్పటి గురుశిష్యులు ఒకటి కావడంతో బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో నూతన జోష్ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలో చేరి మొదటిసారి బాన్సువాడ పట్టణానికి వచ్చిన సందర్భంగా కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, న్యాయవాది లక్ష్మి నారాయణ మూర్తి, కాంగ్రెస్ నాయకులు అలీబిన్ అబ్దుల్లా, మోసిన్, నార్ల సురేష్ గుప్తా, కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, అజీమ్, మోహన్ నాయక్, ఎజాస్, సాహెబ్, కొట్టం మనోహర్, రెంజర్ల సాయిలు, కొట్టం గంగాధర్ కౌన్సిలర్లు నార్ల నందకిషోర్ గుప్తా, రుక్మిణి, ఆయా పార్టీ మండలాల అధ్యక్షులు బోయిని శంకర్, తోట అరుణ్, సురేష్ బాబా, కొత్తిమీరకర్ లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం /మెట్‌పల్లి : పట్టణంలోని 4వ అంగన్ వాడి కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. భోజన నమోదు టైం ్ం భోజన పుడ్ స్టాక్ గర్భిణీలకు బాలింతలకు ఇచ్చే గుడ్డుల నాణ్యత ను పరిశీలించారు. ప్రి స్కూల్ పిల్లల హాజరు గర్భిణీలు బాలింతల హాజరు నమోదులు ఎస్‌హెచ్ టి ఎస్ మొబైల్ యాప్ పిల్లల ఎత్తు బరువులు పరిశీలించారు. మొబైల్ యాప్ లో పోషణ ఉన్న పిల్లలు ఎవరు ఉన్నారో యాప్ లో చెక్ చేశారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ నివేదిక పెరుగుదల పర్యవేక్షణ ను క్రమంగా ఎత్తులు బరువులు నమోదు చేయాలని సర్వేలోని తేడాలు ఉండరాదని అంగన్వాడి టీచర్లను ఆదేశించారు. గ్రామాలలో గ్రామ పంచాయితి సిబ్బంది అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షణా చేపట్టి ప్రస్కూల్ పిల్లల విద్య పెరుగుదల పర్యవేక్షణ చేపట్టి ఖచ్చితమైన నివేదికలు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ. జిల్లా సంక్షేమ అధికారి మ.పి.వి.వ ఆర్డీవో ,ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ మోహన్, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ మధు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్, కెటిఆర్‌లను కలిసిన జడ్పీ చైర్‌పర్సన్



ప్రజాపక్షం / నిజాంసాగర్: భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావ్‌ను, తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును కామారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ దఫేదర్ శోభరాజు, మాజీ జడ్పీ చైర్మెన్ దఫేదర్ రాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారు ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయక్షేత్రంలో కేసీఆర్, కేటీఆర్‌లను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు సైతం కేసీఆర్, కేటీఆర్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు.

పదవులు ఉన్నా, లేకున్నా ప్రజాసేవలో ముందుండాలి

ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

ప్రజాపక్షం / కోనరావుపేట : పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ముందు ఉండాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చంద్రయ్య గౌడ్, అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ సభ్యుల పదవీకాలం ముగిస్తున్న సందర్భంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, ఎంపీటీసీ,లను పదవి కాలం ముగియనున్న సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు.అనంతరం ప్రభుత్వ విప్,ను ఎంపీపీ, ఎంపీటీసీ,లు పంచాయతీ కార్యదర్శులు పూల బొకేలు ఇచ్చిశాలువాలతో సన్మానించారు, ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ముందుండాలని అప్పుడే ప్రజలలో గుర్తిం పు లభిస్తుందని తను 1995 నుండి ప్రజా జీవితంలో ఉన్నానని ఎంపీటీసీ, గా జిల్లా పరిషత్ సభ్యుడు గా జి ల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్, గా దేవస్థానం చైర్మన్, గా పదవుల్లో ఉండి ప్రజలకు సేవలు అందించానని ప్రజలకు మరింత దగ్గరయ్యానని పదవులు లేకపోయినప్పుడు కూడా ప్రజల మధ్యలో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని ప్రస్తుతం ఎమ్మెల్యేగా గెలిచి సిఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ పదవిలో ఉండడం ప్రజల ఆశీర్వాదంఅని అన్నారు.ఎంపీపీ చంద్రయ్య గౌడ్,కొలనూరు ఎంపిటిసి ఇస్తారి ప్రవీణ్, కొలనూరు లో ప్రభుత్వ పాఠశాల పూర్తిగా శిథిలావస్థలో ఉన్నదని విద్యార్థులు చదువుకుంటున్నారని ఏదైనా ప్రమాదం జరగకముందే వెంటనే నూతన భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత శ్రీనివాస్, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు

ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి: ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి,ఆసుపత్రిలోని అత్యవసర సేవల విభాగం,ల్యాబ్,డయాలసిస్ కేంద్రం, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ విభాగాలు, పయోవృద్ధుల ఫిజియోథెరపీ, ఆరోగ్యశ్రీ,జనరల్ వార్డు లను పరిశీలించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు,చికిత్సలకు సంబంధించి వివరాలను వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఆసుపత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న వైద్యచికిత్సల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.వైద్యులు సమయపాలన పాటించాలని,భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆరోగ్య మిత్ర సేవలు ప్రతి ఫ్లోర్ లో ఏర్పాటు చేయాలఅన్నారు. ఆసుపత్రి పర్యవేక్షకులు డా.రవీందర్, వైద్యులు ప్రసాద్, శ్రీనివాస్, దరహాస, అధికారులు, సిద్దంది తదితరులు పాల్గొన్నారు.

విద్యా వలంటీర్లను వెంటనే నియమించాలి

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్

ప్రజాపక్షం / కోనరావుపేట : టీఆర్‌టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జెడ్ పిహెచ్ఎస్ కోనరావుపేట పాఠశాలలో టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న బదిలీ షెడ్యూల్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునికి తీవ్ర నష్టం కలిగించిందన్నారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ బదిలీల్లో అంతర్గత సర్దుబాటు చేసిన తర్వాతనే ఖాళీ స్థానాలను పాఠశాల విద్యాశాఖ చూపెట్టిందని, తీరా ఇప్పుడు వారిని కూడా రిలీవ్ చేయకపోవడం సరికాదన్నారు. అవసరం మేరకు వెంటనే విద్యా వాలంటీలను నియమించి బదిలీ పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ పాఠశాల విద్య శాఖ కమిషనర్‌ను కోరారు. బదిలీలలో ఎస్జీటి లకు జరుగుతున్న నష్టాన్ని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా టిఆర్టిఎఫ్ నల్ల బ్యాడ్జీలతో నిరసన నిర్వహించిందన్నారు.

సమస్యలకు నిలయాలుగా ప్రభుత్వ పాఠశాలలు

మౌలిక వసతులు కల్పించాలంటూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎఐఎస్ఎఫ్ వినతులు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారాయని, సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ పిలుపు మేరకు నగరంలోని ఓల్డ్ హైస్కూల్‌ను సందర్శించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యకు బడ్జెట్‌లో 10 శాతం నిధులు కేటాయించాలని, మధ్యాహ్న భోజన పథకానికి మరిన్నినిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఎఇఒ పోస్టులను భర్తీ చేయాలని, పాఠశాలల్లో అటెండర్, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, సంపత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారథి అన్నారు. నర్సంపేట పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు పూర్తిస్థాయిలో అందక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ పాఠశాలలల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు పవన్, అజయ్, లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖిలా వరంగల్ : ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదాల్ల శరత్ అన్నారు. మంగళవారం ఖిలా వరంగల్ మండలంలోని రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలను ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 23 మంది టీచింగ్ పోస్టులు అవసరంపంటే ప్రస్తుతం 17 మంది టీచింగ్ స్టాఫ్ మాత్రమే ఉందని, 6 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. మధ్యాహ్న భోజన పరిస్థితి అంతంత మాత్రమే ఉందని తెలిపారు. పాఠశాలలో 384మంది విద్యార్థులు ఉన్నారని వారికి సరిపడా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మౌటం శివకుమార్, సంతోష్, అభిరామ్, ప్రభాష్ పాల్గొన్నారు.

నిర్మల్ టౌన్ : ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్న ప్రవేట్ పాఠశాలలు, కళాశాలపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కు ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ కైలాస్ మాట్లాడుతూ ఫీజుల దోపిడికి పాల్పడుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాల ని, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రవీణ్, అంబదాస్, దినేస్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రతినిధి : స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేసి విద్యార్థుల ను ఆదుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సి.రాజు డిమాండు చేశారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఏవో శంకర్‌కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సురేష్, రాఘవేందర్ పాల్గొన్నారు.

4న విద్యాసంస్థల బంద్

ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి : విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలని ఈనెల 4న జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక రావినారాయణరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జోసఫ్ మాట్లాడుతూ నెట్, నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనుక తీసుకోవాలని, టిఐఎస్ఎస్ ముంబై, ఐఐటీ ముంబై నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు, యూనివర్సిటీలలో స్వేచ్ఛ వ్యక్తీకరణ ప్రజాస్వామ్య అంచివేత చర్యలను ఆపాలని, పాఠశాలల మూసివేతను ఆపేయాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్రప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల బంద్‌కు పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలని, విద్యాసంస్థల బంద్‌లో విద్యార్థులు తల్లిదండ్రులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాతంగి దిలీప్, ఇందారపు అరవింద్, విష్ణు, చల్లూరి రక్షిత, రేవెల్లి రాధిక పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి విరుద్ధం

లోక్‌సభ రికార్డుల నుంచి తన వ్యాఖ్యలు తొలగింపుపై స్పీకర్‌కు రాహుల్‌గాంధీ లేఖ

న్యూఢిల్లీ : ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ సోమవారం లోక్‌సభలో చేసిన ప్రసంగం తీవ్ర దుమారం రేపుతోంది. ఆయన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరాలు ఎదురుకావడం వల్ల రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. దీనిపై స్పందించిన ప్రతిపక్ష నేత రాహుల్, మంగళవారం లోక్‌సభ స్పీకర్‌కు ఓ లేఖ రాశారు. ఈ చర్య పార్లమెంటరీ ప్రజాస్వామ్య నిబంధనలకు విరుద్ధమని రాహుల్ ఆరోపించారు. ఈ సందర్భంగా బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్ ప్రసంగాన్ని ప్రస్తావించిన రాహుల్, ఆయన ఎన్ని ఆరోపణలు చేసినా ఒక్క పదాన్ని కూడా తొలగించలేదని గుర్తు చేశారు. ఇలా ఎంపిక చేసిన వ్యాఖ్యలను తొలగించడం సరికాదని, వాటిని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. 'సభా కార్యకలపాల నుంచి అభ్యంతరకర వ్యాఖ్యలను తొలగించే అధికారం సభాపతికి ఉంటుంది. అయితే, లోక్‌సభ నిబంధనల ప్రకారం రూల్ 380 కింద వచ్చే పదాలను మాత్రమే తొలగించే హక్కు ఉంటుంది. కానీ, నేను చేసిన ప్రసంగంలో రూల్ 380 కిందకు వచ్చే పదాలను ఉపయోగించలేదు. అయినా సరే నా ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను తొలగించడాన్ని చూసి షాక్‌కు గురయ్యాను. నేను వాస్తవ పరిస్థితులు, నిజాలను మాత్రమే సభలో చెప్పాను. ఆర్టికల్ 105(1) ప్రకారం రాజ్యాంగం ఇచ్చిన హక్కు మేరకు ప్రతి ఒక్క సభ్యుడు ప్రజల గొంతును సభలో వినిపించాలి. ఇది ప్రతి ఒక్క సభ్యుడి హక్కు, దానినే నేను నిర్వర్తించాను' అని రాహుల్ లేఖలో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ తన ప్రసంగంలో నీట్ పరీక్ష అక్రమాలు, బిజెపి, మోడీ,ఆర్ఎస్ఎస్, హిందూ మతం, అగ్నివీర్ వంటి పలు అంశాలపై ప్రసంగించారు. 'జై సంవిధాన్' అంటూ చర్చను ప్రారంభించిన రాహుల్ గాంధీ దాదాపు ఒక గంట 40 నిమిషాల పాటు ప్రసంగించారు. ఆయన ప్రసంగిస్తున్నంత సేపు కేంద్ర మంత్రులు, ఎంపిలు పదేపదే అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

రాహుల్ వ్యాఖ్యలను తొలగించిన స్పీకర్

అంతకుముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సోమవారం లోక్‌సభలో చేసిన ప్రసంగంలో కొన్ని పదాలను స్పీకర్ రికార్డులను నుంచి తొలగించారు. అధికారపక్షం అభ్యంతరాలతో హిందూమతాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సహా బిజెపి, ఆర్ఎస్ఎస్, అగ్నివీర్, మోదీ, నీట్ పరీక్షల్లో అక్రమాలపై ప్రతిపక్ష నేత అన్న మాటలను తొలగిస్తున్నట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది.

మోదీ ప్రపంచంలో వాస్తవాన్ని తొలగించవచ్చు.. రియాల్టీలో కాదు

రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల్లో కొన్నింటిని తొలగించడంపై కాంగ్రెస్ ఎంపి, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. మోదీ ప్రపంచంలో వాస్తవాన్ని తొలగించగలరని.. వాస్తవానికి నిజాన్ని తొలగించలేరన్నారు. మోదీ ప్రపంచంలో సత్యాన్ని నిర్మూలించగలరు.. వారికి ఉన్న సంఖ్యాబలంతో అలా చేయగలరని.. వాస్తవానికి నిజం అనేది ఎప్పటికీ అలాగే ఉంటుందని.. దానిని ఎవరూ వాస్తవిక ప్రపంచంలో తొలగించలేరన్నారు. తాను చెప్పాల్సిందే సభలో చెప్పానని.. అది ఎవరు అవునన్నా.. కాదన్నా వాస్తవమన్నారు. వారు కోరుకుంటే సభ రికార్డుల్లో తన వ్యాఖ్యలను తొలగించవచ్చని.. అయితే సత్యం ఎప్పటికీ అలాగే నిలబడి ఉంటుందన్నారు. వాస్తవం ఎప్పటికీ వాస్తవంగానే ఉంటుందన్నారు. మోదీ ప్రపంచంలో వారు కోరుకున్నది చేసుకోవచ్చని చెప్పారు.

'నీట్' చర్చపై మోదీకి రాహుల్ లేఖ

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. నీట్ వ్యవహారంపై లోక్‌సభలో బుధవారం చర్చ జరిగేలా చూడాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా నీట్ అంశంపై చర్చకు ప్రధాని మోదీ నాయకత్వం వహిస్తే సముచితంగా ఉంటుందని విశ్వసిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. జూన్ 28న నీట్ వ్యవహారంపై పార్లమెంటు ఉభయ సభల్లో చర్చించాలని విపక్షాలు కోరగా.. అందుకు నిరాకరించారన్నారు. సోమవారం కూడా ఇదే అంశంపై మళ్లీ చర్చకు అడిగిన విషయాన్ని ఈ సందర్భంగా రాహుల్ గుర్తు చేశారు. దీనిపై ప్రభుత్వంతో చర్చిస్తామని స్పీకర్ విపక్షాలకు హామీ ఇచ్చారని లేఖలో పేర్కొన్నారు. నీట్ ఆశావహుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్.. ఈ వ్యవహారంపై నిర్మాణాత్మకంగా అడుగులు వేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. నీట్ పరీక్షపై తక్షణమే దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే ఇది మన ఉన్నత విద్యా వ్యవస్థలో కుళ్లును బహిర్గతం చేసిందన్నారు. గత ఏడేళ్లలో 70కి పైగా పేపర్ లీకేజీలు జరిగాయని, వీటితో 2కోట్ల మంది విద్యార్థులపై ప్రభావం పడిందని పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు ఈ అంశాన్ని పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు ధైర్యంగా, నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకుంటారని మనవైపే చూస్తున్నారని తెలిపారు. అందువల్ల పార్లమెంట్‌లో జరిగే చర్చ విద్యార్థుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు తొలి అడుగుగా ఉండాలన్నారు. నీట్ అంశం తీవ్రత దృష్ట్యా బుధవారం లోక్‌సభలో చర్చకు సులభతరం చేసేలా చూడాలని అభ్యర్థిస్తున్నట్లు లేఖలో తెలిపారు.

అభివృద్ధి, ప్రజాసంక్షేమమే ప్రధాన ఎజెండా

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/సుజాతనగర్ : ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండాగా అందరి సహకారంతో కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రజా సమస్యలపై సమీక్ష సమావేశంలో కూనంనేని మాట్లాడారు. గ్రామాలలో ప్రధాన సమస్యలైనా కరెంటు, రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, బ్రిడ్జిలు పనులను పూర్తి చేస్తామని తెలిపారు. మంగపేట గ్రామంలో ఇండస్ట్రీలను ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని, కేటీపీఎస్ మూసివేస్తే దాని స్థానంలో కొత్త ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో ఐటి హబ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైతులకు అందించడం కోసం అధికారులతో మాట్లాడుతున్నమని తెలిపారు. సుజాతనగర్‌లో జూనియర్ కాలేజీ ఏర్పాటు కోసం అధ్యయనం చేసి ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. వేపలగడ్డలోని స్మశాన వాటిక వెళ్లడానికి ఏర్పాటు చేస్తానన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే షబీర్‌పాషా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కూనంనేని ప్రయత్నిస్తున్నామన్నారు. పశువైద్యశాల ఏర్పాటు చేయాలని రోడ్లు, మంచి నీటి సమస్య తీర్చాలని, గొల్లగూడెం గ్రామంలో పాఠశాలకు వెళ్లడానికి రోడ్లను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే కూనంనేనిని కోరారు. పంచాయతీ కార్మికులు వివోఏలు తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాసాని ఐలయ్య, ఎమ్మార్వో గుడి చుట్టూ శిరీష, ఎంపిపి భూక్య పద్మావతి, ఎంపిడిఒ కరుణాకర్‌రెడ్డి, ఎంపిటిసిలు కసన బోయిన భద్రం, గణేష్, ఇరిగే షన్ డిఇ భాస్కర్, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు భూక్య దస్రు, శేఖర్, కుమారి హనుమంతరావు, జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, ధర్మారావు, వీర్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్, కుమారి కృష్ణ, బొడ్డు కేశవరావు, దండి నరసింహారావు, బాలు లక్ష్మీ నారాయణ, గోపి పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో ఉండే పార్టీలకు తిరుగులేదు

భద్రాద్రి కొత్తగూడెం(పాల్వంచ) : ప్రజాక్షేత్రంలో ప్రజలతో మమేకమై ఉండే పార్టీలకు తిరుగుండదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని పాండురంగాపురం తండా గ్రామంలో బానోత్ ధస్రు, బానోత్ రవి, బానోత్ ధర్జీ, మాజీ వార్డుమెంబర్ బానోత్ నీలా ఆధ్వర్యంలో 50కుటుంబాలు, పాతసూరారం గ్రామంలో సోడె మహేష్, సాధినేని శివకృష్ణ, రెడ్డిబోయిన సతీష్, నూనావత్ సుమన్ వీరా ఆధ్వర్యంలో 30కుటుంబాలు సిపిఐలో చేరాయి. ఈ సందర్భంగా వారికి జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాతో కలిసి కండువాలు కూనంనేని పార్టీలోనికి ఆహ్వానించి ప్రాథమిక సభ్యత్వాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అదుసుమెల్లి సాయిబాబు, మండలకార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, దుగ్గిరాల సుధాకర్, వంగా వెంకట్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, నాయకులు మన్యం వెంకన్న, భూక్యా రమేష్, ఇరుకులపాటి సుధాకర్, నెల్లూరి సతీష్, కొత్త సురేష్, జకరయ్య అవుల సతీష్, వైఎస్‌గిరి, వేములపల్లి రాజశేఖర్, బూక్యా విజయ్, ఎస్‌కే లాల్‌పాషా, జక్కుల సురేష్, అడెపు పెద్ద వెంకటరామయ్య, బండారి నాగేశ్వరరావు, గుగులోత్ దేవిడ్, జక్కుల వింగేశ్వర్, భరత్, వెంకట్ నారాయణ, సత్యనారాయణ, పులిగుజ్జు రాంప్రసాద్, లచ్చీరాం తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రప్రభుత్వం కుట్ర

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఉత్తర తెలంగాణకే గుండెకాయ లాంటి సింగరేణి సంస్థను బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని సిపిఐ జిల్లా సమితి సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం వేయడాన్ని వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక కొమురయ్య భవన్‌లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు గనుల ప్రైవేటుకరణ, బ్లాకుల వేలాన్ని నిలిపివేయాలని కోరారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే 60 సింగరేణి బ్లాకులను వేలం వేయడానికి ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలోశ్రావనపల్లి ఓసి ని వేలం వేయడానికి సిద్ధపడిందని ప్రైవేటీకరణ సింగరేణి మనుగడకు గొడ్డలి పేట్ లాంటిదన్నారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణ చేయడం వల్ల అనేకమంది ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడతారన్నారు. బొగ్గు గనులశాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా ప్రైవేటీకరణ అడ్డుకోవడం లేదని విమర్శించారు. జులై 5న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలని వామపక్షాల రాష్ట్ర కమిటీలు పిలుపునివ్వడం జరిగిందన్నారు. అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి కార్మికవర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు క్యాతరాజ్ సతీష్, నేరెళ్ల ఆజోసెఫ్, శ్రీకాంత్, పీక రవికాంత్ ఆరబోయిన వెంకటేష్ గోనాల తిరుపతి, అధరాజయ్య ఆకుదారి రమేష్, గడప శేఖర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

నీట్, నూతన జాతీయ విద్యావిధానానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం

రాష్ట్ర ప్రభుత్వానికి ఎఐఎస్ఎఫ్ వినతి

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీస్తున్న నీట్ పరీక్షతో పాటు రాష్ట్రాలను సంప్రదించకుండా తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానం 2020ను రద్దు చేయాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్‌లు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమిళనాడు తరహాలో రాష్ట్ర ప్రభుత్వం సైతం నీట్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని సిఎం రేవంత్‌రెడ్డిని వారు కోరారు. బిజెపి10 ఏళ్ల పాలనలో 70కి పైగా పేపర్ లీకేజీలు జరిగాయని ఆరోపించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి సిబిఐ విచారణ అంటున్నారని కానీ సిబిఐపై ఎవరికి నమ్మకం లేదని సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పూర్తిగా లోపభూయిష్టమని, ఈ చట్టంతో విద్యవిధానం మొత్తం ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయికరణ తప్పా మరేమి లేదన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ తీసుకువచ్చిన కేంద్ర నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా పోరాటాలు

వాసిరెడ్డి సీతారామయ్య

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : బొగ్గు గనులను వేలం వేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా సిపిఐ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ తెలిపారు. మంగళవారం నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నామినేషన్ పద్ధతిలో సింగరేణికి బొగ్గు బ్లాకులను కేటాయించాలన్నారు. గతంలో బిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్న ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన రెండు బావులను రద్దు చేయాలని, ఇల్లందులోని కోయగూడెం, సత్తుపల్లి ఒసి 3ని సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి చెందిన ఎంపి కిషన్‌రెడ్డికి బొగ్గు గనులశాఖ మంత్రి కేటాయించి, హైదరాబాద్ కేంద్రం గా బొగ్గుబ్లాక్‌ల వేలం ప్రక్రియ ప్రారంభించడాన్ని తప్పుపట్టారు. బొగ్గు గనుల వేలం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ వేలాన్ని నిలువరించలేకపోయారన్నారు. సింగరేణి భవిష్యత్తు దృష్ట్యా గోదావరి పరివాహక ప్రాంతంలోని శ్రావణ్ పల్లి బొగ్గు బ్లాక్ వేలంను నిలిపి, దానిని సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనుల వేలంకు వ్యతిరేకంగా ఈనెల 5న అన్ని కలెక్టరేట్ కార్యాలయాల ముట్టడి, రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేపడతామన్నారు. 6వ తేదీ నుండి అన్ని జిఎం కార్యాలయాలు, సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు 12వ తేదీ వరకు నిరాహారాల దీక్షలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి ఉప ప్రధానకార్యదర్శి కే.వీరభద్రయ్య, ఎస్కే బాజీసైదా, మోత్కూరి కొమురయ్య, రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల దాసు, లింగం రవి, అఫ్రోజ్ ఖాన్, మురళి చౌదరి, జి.నర్సింగరావు, మోతే లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర్‌కు ఆర్ఎంపిల వినతి

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్రంలో ఆర్ఎంపి, పిఎంపి శిక్షణను ఇచ్చి, సర్టిఫికెట్లను జారీ చేయాలని రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కోరింది. టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ నేతృత్వంలో రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక నాయకులు టి.రమేష్, శంకర్‌ముదిరాజ్, బాలబ్రహ్మచారి, వెంకట్‌రెడ్డి, హుస్సేన్, మోహన్ ల ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రిని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఆర్ఎంపి, పిఎంపిలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రికి వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం జారీ చేసిన జిఒనంబర్ 1273 ద్వారా వివిధ సెంటర్ల ద్వారా 12,900 మంది ఆర్ఎంపి, పిఎంపిలు శిక్షణ పూర్తి చేశారని, కానీ వారికి పరీక్షలు నిర్వహించి, సర్టిఫికెట్స్ జారీ చేయలేదని తెలిపారు. ఆర్ఎంపి, పిఎంపిలపై దాడులను అరికట్టాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి స్పందిస్తూ ఆర్ఎంపి, పిఎంపిల సమస్యలను ముఖ్యమంత్రి రేవం రెడ్డితో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ముఖ్యమంత్రుల సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి అధికారికంగా తన అంగీకారాన్ని ఓ లేఖ ద్వారా చంద్రబాబుకు పంపారు. సిఎం ఎక్స్ (ట్విట్టర్)లో ఓ పోస్టు కూడా చేశారు. తొలుత ఎపి సిఎం నారా చంద్రబాబు నాయుడు సమావేశానికి ప్రతిపాదించగా, అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కూడా అంగీకారం తెలిపారు. విభజన చట్టంలో ఇరు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చంద్రబాబు ప్రతిపాదించిన సమావేశానికి తాను అంగీకరిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరపున చంద్రబాబును తాము సాదరంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ''ఎపి అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్ల

ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్‌కు కార్పొరేటర్ వినతి

ప్రజాపక్షం/వనస్థలిపురం : వనస్థలిపురం డివిజన్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని, అందుకు నిధులు కేటాయించాలని ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను క్యాంపు కార్యాలయంలో వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డివిజన్‌లో పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీల సమస్యల పరిష్కారం కోసం ఉన్నత అధికారులతో కమిక్ష నిర్వహించి అవసరమైన నిధులు కేటాయిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్రిస్టయన్ కాలనీ హరి, నాగార్జున కాలనీ మోహన్‌రెడ్డి, వెంకటరమణ కాలనీ నవీన్, నీరంజన్ తదితరులు ఉన్నారు.

రైతుభరోసాపై మంత్రివర్గం ఉపసంఘం ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ

చైర్మన్‌గా ఉపముఖ్యమంత్రి, సభ్యులుగా ముగ్గురు మంత్రులు

ప్రజాపక్షం/హైదరాబాద్ : రైతులకు పెట్టుబడి సహాయానికి సంబంధించిన రైతు భరోసా పథకంపై ప్రభుత్వం మంత్రివర్గం ఉపసంఘం ఏర్పాటు చేసింది. ఇందుకు సంబంధించి మంగళవారం ప్రభుత్వం జారీ చేసింది. ఉపసంఘం చైర్మన్‌గా ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్కను, సభ్యులుగా మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొంగేలేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావును ప్రభుత్వం నియమించింది. గత జూన్ 22న జరిగిన రాష్ట్ర క్యాబినెట్‌లో రైతు భరోసాకు సంబంధించి ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఈమేరకు నిర్ణయం తీసుకుంది.

మహానగరానికి మంత్రి పదవి !

త్వరలో మంత్రివర్గ విస్తరణ

ఆశావహుల్లో మల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, దానం

ప్రజాపక్షం/హైదరాబాద్ : మంత్రివర్గంలో గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లానుంచి బెర్త్ ఎవరికి లభిస్తుందోనని ఆసక్తి నెలకొంది. త్వరలోనే మంత్రివర్గ విస్తరణ జరుగుతుందనే విషయంపై ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో ఎవరికి ప్రాతినిధ్యం దక్కుతుందనే విషయంపై రాజకీయ వర్గాలలో రకరకాల విశ్లేషణలు జరుగుతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలు దాదాపుగా నగరంలోనే కలగలిసి ఉండటంతో ఈ జిల్లాల నుంచి ఎవరిని మంత్రి పదవి వరించినా వారిని మహానగరానికి ప్రాతినిధ్యం వహించే వారిగానే పరిగణించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ రెండు జిల్లాల నుంచి ఎవరికీ మంత్రి పదవి లభించలేదు. జిహెచ్‌ఎంసి పరిధిలోకొచ్చే 24 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కరు కూడా ఎంఎల్‌ఎగా గెలుపొందలేదు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో శ్రీగణేశ్ విజయం సాధించారు. పాత హైదరాబాద్ జిల్లా పరిధిలో దానం నాగేందర్‌తో పాటు శ్రీగణేశ్ ఉన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి ముగ్గురు గెలవగా వారి లో గడ్డం ప్రసాద్ కుమార్‌కు స్పీకర్ పదవిని చ్చారు. ఇబ్రహీంపట్నం ఎంఎల్‌ఎ మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎంఎల్‌ఎ టి.రామ్మోహన్‌రెడ్డిలకు మంత్రి పదవి లభిస్తుందనే ప్రచారం జరుగుతోంది.

హైదరాబాద్, రంగారెడ్డిలలో ఒకరిద్దరికి అవకాశం..

రెండు జిల్లాల నుంచి మంత్రివర్గంలో ఎవరూ లేకపోవడంతో ఒకరిద్దరికి ఖాయంగా లభించనుందని రాజకీయ పరిశీలకుల అంచనగా ఉంది. ఈ నేపథ్యంలో బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎంఎల్‌ఎ దానం నాగేందర్ సైతం మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నారు. హైదరాబాద్ జిల్లాకే మంత్రి పదవి ఇవ్వాలని భావించే పక్షంలో ఆయనకు, జంట జిల్లాల నుంచి ఎవరో ఒకరికి ఇవ్వాలని భావిస్తే మల్‌రెడ్డి రంగారెడ్డి లేదా రామ్మోహన్ రెడ్డిలలో ఎవరో ఒకరికి మంత్రి పదవి లభిస్తుందని భావిస్తున్నారు. రాజధాని నగరమైన హైదరాబాద్‌కు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం లేకుండాపోయింది. జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, పండుగలు, ఉత్సవాల వంటి కార్యక్రమాలకే కాక వానలు, వరదలు వంటివి సంభవించినప్పుడు ప్రజల మధ్యకు వచ్చి భరోసానిచ్చేందుకు నగరం నుంచి మంత్రి అంటూ లేరు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లాకు ఇన్‌చార్జ్ మంత్రిగా వ్యవహరిస్తున్న పొన్నం ప్రభాకర్ హైదరాబాద్‌కు మంత్రిలేని లోటును తీరుస్తున్నారు. జిహెచ్‌ఎంసికి సంబంధించిన వివిధ కార్యక్రమాల అమలు, వర్షాకాల కార్యాచరణ వంటి కార్యక్రమాలపై సమీక్ష సమావేశాలు పొన్నం నిర్వహించారు. అయితే పొన్నం సొంత నియోజకవర్గం, జిల్లాకు కూడా సమయం ఇవ్వాల్సి రావడంతో హైదరాబాద్‌పై ఆయన పెద్దగా దృష్టిసారించలేకపోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మంత్రివర్గ విస్తరణలో ఎవరికి అవకాశం లభిస్తుందనే విషయం ఆసక్తిగా మారింది.

నీలం రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మరణీయం

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి నీలం రాజశేఖర్‌రెడ్డి కమ్యూనిస్టు పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి కొనియాడారు. నీలం రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా హిమాయత్‌నగర్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి చాడ వెంకట్‌రెడ్డి పూలమాలాలు వేసి నివాళులు అర్పించారు. కమ్యూనిస్టు భావజాలం పట్ల ఆకర్షితులైన నీలం రాజశేఖరరెడ్డి విద్యార్థి సంఘంలో చేరి అంచలంచెలుగా ఎదిగిన ఆయన సిపిఐ జాతీయ కార్యదర్శిగా బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారన్నారు. తన అన్న నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతిగా పనిచేసినా రాజశేఖర్‌రెడ్డి మాత్రం తాను నమ్మిన సిద్ధాంతం కోసంజీవింతాంతం పనిచేసిన మహనీయుడని కొనియాడారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ, రాష్ట్ర సమితి సభ్యులు రమావత్ అంజయ్య నాయక్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మణికంఠరెడ్డి, పుట్టా లక్ష్మణ్, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎం.అనిల్‌కుమార్, నాయకులు వాకిటి రఘు, బోయ శ్రీరాములు, రాజేందర్, నరసింహ, సురేందర్, సందీప్‌లు నీలం రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళులర్పించారు.

సౌత్‌గ్లాస్ పరిశ్రమ యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి జంగయ్య డిమాండ్

ప్రజాపక్షం/షాద్‌నగర్: సౌత్ గ్లాస్ పరిశ్రమ ప్రమాదంలో గాయపడిన కార్మికులకు రూ.40లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, పరిశ్రమ యాజమాన్యంపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో సిపిఐ ఫరూఖ్‌నగర్ మండల కమిటి సమావేశాన్ని నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శిగా పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు హాజరయ్యారు. ఈసందర్భంగా జంగయ్య మాట్లాడుతూ సౌత్‌గ్లాస్ పరిశ్రమలో రియాక్టర్ పేలి ఐదు మంది కార్మికులు అక్కడికక్కడే మృతి చెందడంతోపాటు 13 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారన్నారు. యాజమాన్యంపై హత్యా నేరం కింద కేసు నమోదు చేసేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు భద్రత సౌకర్యాలు లేకపోవడం, ఉద్యోగ భద్రత లేదని, కార్మికులకు తీవ్రంగా శ్రమ దోపిడికి గురవుతున్నారని వివరించారు. యాజమాన్యం నిర్లక్ష్యంతోనే కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయన్నారు. మృతిచెందిన కార్మికులతోపాటు గాయపడిన కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.శ్రీనునాయక్, బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, మండల కార్యదర్శి ఎండి అఖిల్, గడ్డం జంగయ్య, నేతలు లింగం నాయక్, చంద్రబాబు, ఎఐఎస్ఎఫ్ నాయకులు ఎం.పవన్ చౌహాన్, రాజు, రమేష్, శంకర్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి : ఎఐఎస్ఎఫ్

ప్రజాపక్షం/షాద్‌నగర్: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు పవన్ చౌహాన్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ చౌహాన్ మాట్లాడుతూ మున్సిపాలిటిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో వర్షాలకు పిచ్చిమొక్కలు పెరగడంతో పాటు చెత్తా చెదారం అక్కడికక్కడే ఉందన్నారు. మున్సిపల్ అధికారులు సకాలంలో స్పందించి ప్రభుత్వ పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా పెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, నాసిరకంగా భోజనం అందిస్తున్నారన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాపోయారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠ్యపుస్తకాలతోపాటు యూనిఫాంలను త్వరగా ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే చెల్లించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ షాద్‌నగర్ అధ్యక్షుడు విజయ్ చారి, కార్యదర్శి ఆకాష్ నాయక్, అరుణ్, రాహుల్, ప్రకాష్ ఉన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు

ప్రజాపక్షం/యాచారం : కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని బిజెవైఎం రాష్ట్ర లిగల్ సెల్ కన్వీనర్ పగడాల శ్రీ శైలం డిమాండ్ చేశారు. మంగళవారం మండల బిజెవైఎం అధ్యక్షులు నాగరాజు అధ్వర్యంలో మండల తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో విఫలం అయిందన్నారు. జాజ్ క్యాలండర్ ప్రకటించి తక్షణమే వివిధ ప్రభుత్వ శాఖలో ఉన్న ఉద్యోగాలను భర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర నాయకులు శాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్‌గౌడ్, బిజెపి మండల ప్రధానకార్యదర్శి కృష్ణ, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప, శ్రీనాథ్, నాగరాజు, వమోడి, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఇక నుంచి ఆన్‌లైన్‌లో

సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు

15 నుంచి అమలు చేయాలని ప్రభుత్వ నిర్ణయం

ప్రజాపక్షం/హైదరాబాద్ : ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులను ఇక నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. సిఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహించాలని సిఎం ఎ.రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్‌నెన్స్ ఆధ్వర్యంలో వెబ్‌సైట్ రూపొందించారు. సచివాలయంలో మంగళవారం ఈవెబ్‌సైట్‌ను సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో సిఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టిన నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇక ముందు సిఎం సహాయ నిధి దరఖాస్తులను ఈ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సిఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సిలు తమ సిఫార్సులేఖను జతచేసి అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అప్లికేషన్‌లో సంబంధిత దరఖాస్తుదారుల బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాలి. అప్‌లోడ్ చేసిన తర్వాత సిఎంఆర్ఎఫ్‌కు సంబంధించిన ఒక కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్‌ను సంబంధిత ఆస్పత్రులకు పంపించి నిర్ధారించుకుంటారు. అన్నివివరాలు సరిగ్గా ఉంటే సిఎంఆర్ఎఫ్ దరఖాస్తును ఆమోదించి చెక్ సిద్ధం చేస్తారు. చెక్‌పై తప్పనిసరిగా దరఖాస్తుదారుడి అకౌంట్ నెంబర్‌ను ముద్రిస్తారు. దీని వల్ల చెక్ పక్కదారి పట్టే అవకాశం ఉండదు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు చెక్‌లను స్వయంగా దరఖాస్తుదారులకు అందజేస్తారు. ఈనెల 15 తర్వాత సిఎంఆర్ఎఫ్ ధరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరిస్తారు. https//cmrf.telangana.gov.in\ సైట్ లో దరఖాస్తు అందుబాటులో ఉంటుందని ముఖ్యమంత్రి కార్యాలయం తెలియజేసింది.

రాష్ట్రంలోకి డ్రగ్స్ రాకుండా సైన్యంలా పహారా

సైనిక స్కూళ్ల మాదిరే పోలీస్ పిల్లలకు ప్రత్యేక స్కూల్స్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: తెంగాణకు ఆంధ్రఒడిశా సరిహద్దు (ఎఒబి) నుంచి గంజాయి వస్తోందనే సమాచారం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. చొరబాట్లు, ఇతర సమస్యలు రాకుండా దేశ సరిహద్దుల్లో సైన్యం ఎలా అప్రమత్తంగా ఉంటుందో, పహారా కాస్తుందో, అలాగే రాష్ట్ర సరిహద్దుల్లోనూ పోలీసులు అలా అప్రమత్తంగా ఉండి, పహారా కాసి తెలంగాణలోకి గంజాయి మొక్క, డ్రగ్స్ రాకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఆపై స్థాయి అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్ (సిసిసి)లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు శాఖలో సిబిసిఐడి, ఎసిబి, గ్రేహౌండ్స్, అక్టోపస్ వంటి విభాగాలు ఏర్పాటు చేశారని, ప్రస్తుతం సైబర్ నేరాలు, డ్రగ్స్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నందున సైబర్ సెక్యూరిటీ బ్యూరో, యాంటీ నార్కొటిక్స్ బ్యూరో ఏర్పాటయ్యాయన్నారు. దేశంలో ఎక్కడ తీవ్రవాద, ఉగ్రవాద కదలికలు, అరెస్టులు అయినా, బాంబు పేలుళ్లు జరిగినా అదనపు సమాచారం కోసం కేంద్ర హోం శాఖ నుంచి ఆయా రాష్ట్రాల పోలీసులు తెలంగాణ ఎస్ఐబి సహకారం కోరతారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. రాజకీయ వ్యవస్థపై నిఘా తగ్గించి నేరాలపై నిఘా పెట్టి నేరగాళ్లను పట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. గ్రేహౌండ్స్కు చెందిన 50 ఎకరాల స్థలంలో పోలీసు స్కూల్ ఏర్పాటు చేస్తామని, ఆరు నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందులో ఉంటుందని, హోంగార్డు నుంచి డీజీపీ పిల్లల వరకు చదువుకోవచ్చని ముఖ్యమంత్రి తెలిపారు. తన అన్న భూపాల్ రెడ్డి వనపర్తిలో కానిస్టేబుల్ గా పని చేసి తనను చదివించారని, తన అన్న పెంపకంతోనే తాను ఈ రోజు ముఖ్యమంత్రి స్థాయికి వచ్చానని సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని కాపాడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిఎం రాజకీయ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డిజిపి రవి గుప్తా, ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి బి.శివధర్‌రెడ్డి, టిజి న్యాబ్ డిజి సందీప్ శాండిల్య, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు శ్రీనివాసరెడ్డి, అవినాష్ మహంతి, తరుణ్ జోషి తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సంక్షేమ సంఘాలతో అభివృద్ధి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ప్రజాపక్షం/వనస్థలిపురం: కాలనీల సంక్షేమ సంఘాలతోనే కాలనీలు అభివృద్ధి చెందుతాయని ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్లోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటి హాల్‌ను ఎంఎల్‌ఎ సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కమ్యూనిటి హాల్‌లకు నిధులు మంజూరు చేశామని, మరింత అభివృద్ధి నిధులు కేటాయిస్తామని కాలనీవాసులకు హామీఇచ్చారు. సంక్షేమ సంఘాల ద్వారా కాలనీలను అబివృద్ధి చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో కాలనీలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, అనిల్ చౌదరి, మాధవరం నరసింహారావు, రమేష్‌నాయుడు, సుమన్ గౌడ్, మల్లేష్‌గౌడ్, రవి, వెంకటస్వామి, రాఘవేంద్రరావు, యాధి ముదిరాజ్, పోగుల రాంబాబు, కాలనీఅధ్యక్షులు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి నిట్టు కృష్ణ, అంజనేయులు పాల్గొన్నారు.

శివారు కాలనీల అభివృద్ధి లక్ష్యం

బిఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ప్రజాపక్షం/వనస్థలిపురం: బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ శివారులో ఉన్న కాలనీను అభివృద్ధి చేస్తామని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్లోని ఆఫీసర్స్ కాలనీలో పార్కు అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ శివారు కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశల వారీగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి డీఈ దామోదర్‌రావు, వాటర్ వర్క్స్ డిజిఎం రాజగోపాల్, జిహెచ్‌ఎంసి ఏఈ నరేందర్‌రెడ్డి, కాలనీ వాసులు మహేష్ గుప్తా, పవిత్ర, రఘుపతిరెడ్డి, రాజశేఖర్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్‌కు వినతి... బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మంగళవారం మర్వాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.

వైద్యుల సేవలు మరువలేనివి

ప్రజాపక్షం/శేరిలింగంపల్లి: అంతర్జాతీయ వైద్య దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి ప్రభుత్వ వైద్యశాలలో పలువురు వైద్యులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ రీజన్ కర్ణాకర్ గౌడ్, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్లు దినోత్సవం పురస్కరించుకొని వైద్య కేంద్రంలో శాలువా తో పాటు బోకే అందచేసి వైద్యులను ఘనంగా సత్కరించారు. డాక్టర్ వృత్తిలో వారు చేసిన సేవలను లయన్స్ క్లభ్ రీజియన్ చైర్మెన్ నందికంది కరుణాకర్ గౌడ్ కొనియాడారు. వైద్యరంగంలో సేవలు అందచేస్తున్న వైద్యులను సన్మానించుకోవడం ఆదృష్టంగా భావిస్తున్నట్లు లయన్ కరుణాకర్ గౌడ్ తెలిపారు. అనంతరం లయన్స్ జోన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రమాదవశత్తులో ఉన్న రోగులకు పునర్జన్మ అందించే గొప్ప వ్యక్తులు డాక్టర్లే అని తెలిపారు. వారు అందించే సేవలు ఎన్నటికీ మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో లయన్ జోన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్, లయన్స్ క్సభ్ ఆఫ్ శేరిలింగంపల్లి ఆధ్యక్షుడు ప్రసాద్,కార్యదర్శి, లక్ష్మీనారాయణగౌడ్, ట్రెజరర్ గండి చెర్ల జనర్దన్ రెడ్డి అశోక్ గౌడ్, స్వర్ణ లత తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరిస్తా

ఇబ్రహింపట్నం ఎంఎల్‌ఎ మల్‌రెడ్డి రంగారెడ్డి

ప్రజాపక్షం/యాచారం : మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఇబ్రహింపట్నం శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మేడిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు ఎంఎల్‌ఎను కలిసి కలిసి పాఠశాలలో ఉన్న సమస్యలను వివరించారు. అమేజాన్ కంపెనీకి చెందిన వారు విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న డైనింగ్ హాల్‌ను వేరే చోట నిర్మిస్తున్నారు. విద్యార్థులకు అనువైన చోట ఎర్పాటు చేయాలని ఎంఎల్‌ఎ దృష్టికి తెచ్చారు. పాఠశాల ఆవరణలో ఉన్న కరెంటు స్థంబాల వద్ద కరంటు షాక్ వస్తుంది. ప్రక్కకు మార్చాలని కొరారు. అలాగే పాఠశాలలో ఉన్న అండర్ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కొరారు. పాఠశాల అవరణలో పురాతన బిల్డింగ్ నిర్మాణం ను డిస్ మేంటల్ చేయడానికి పర్మిషన్ ఇప్పించాలని కొరారు. జిల్లా పరిషత్త్ సిఈఒకు ఫోన్ చేసి అర్డర్ ఇవ్వాలని ఎంఎల్‌ఎ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చర్ల సంపత్, మాజీ ఎంపిటిసి మోటే శ్రీశైలం, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎరుకలి బాల్ రాజ్,ఎంపిటిసి మొరగు శివలీలా రమేశ్, మాజీ వార్డు మేంబర్లు సురేశ్, దెంది సురేంధర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సిపిఐయం నాయకులు నర్సింహ్మ, లాజర్, జంగయ్య, నాయకులు సంగేం మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీల అభివృద్ధే లక్ష్యం

జెడ్‌పి చైర్‌పర్సన్ అనితా హరినాథ్‌రెడ్డి

ప్రజాపక్షం/షాబాద్ : గ్రామ పంచాయతీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితా హరినాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని వెంకమ్మగూడ, ఉబ్బకుంట గ్రామాల్లో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్యలతో కలిసి వివిధ పనులకు శంకుస్థాపన చేశారు. షాబాద్ మండలంలో వివిధ అభివృద్ధి పనుల గాను రూ.30 లక్షలతో వివిధ రకాల అభివృద్ధి పనులు , వెంకమ్మగూడలో ద్వాక్రా భవనం ప్రారంభించారు. ఈ సందర్భం గా అనితా హరినాథ్ డ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీలతో, వ్యక్తులతో ప్రమేయం లేకుండా జిల్లా అభివృద్ధే లక్ష్యం గా పనిచేస్తున్నానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవకురాలిగా పని చేస్తామన్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు హర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గవ అభివృద్ధి కోసం నావంతు బాధ్యతగా ప్రజలకు సేవకుడిలా పని చేస్తామని చెప్పారు. ప్రజలకు సేవలు అందించేందుకు ప్రభుత్వం నుండి అధిక నిధులు మంజూరు చేసి గ్రామాల్లో మౌలిక వసతులు కల్



అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తాం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి : అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ; షాది ముబారక్ చెక్కులను ఆయన అందించి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం పూర్తిగా అప్పులకుప్పగా మారిందని, అయినప్పటికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో కళ్యాణలక్ష్మి కి సంబంధించిన చెక్కులకు ఏవిధమైన ఆటంకం కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుని ఆడబిడ్డల తల్లులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు మహిళల కోసం తీసుకోస్తుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ గ్రామీణ తాహసిల్దార్ సుందర్ రాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లు నర్సింహ రెడ్డి, ఎంపిటిసి నాగరాజు, గోవింద్ యాదవ్, ధర్మాపూర్ నర్సింహరెడ్డి, మేఘారెడ్డి, మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన పార్టీలు రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలను నియమించాలి

బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ సాగర్

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధిః రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు రాష్ట్రంలో బీసీలకే అవకాశం కల్పించి రాష్ట్ర అధ్యక్షులుగా వెంటనే ప్రకటించాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్ డిమాండు చేశారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాయలంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ బీసీ వాదం వైపు చూస్తున్న ఈ తరుణంలో రాష్ట్ర జనాభాలో 50 నుండి 55 శాతం ఉన్న బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించి రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలను ప్రకటించాలని ఆయన డిమాండు చేశారు. ప్రధాన పార్టీలు బీసీల పక్షాన ఆలోచించి సరియైన నిర్ణయాలు తీసుకుని తగిన గుర్తింపు బీసీలకు ఇవ్వలేని పరిస్థితి ఉంటే మాత్రం భవిష్యత్తులో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ఆగ్రహాన్ని చవి చూడవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మి కాంత్, బీసీ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం పాల్గొన్నారు.



బీట్ ఆఫీసర్స్ నివాస భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధిః ఫారెస్ట్ బీట్ అధికారుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఫారెస్టు బీట్ అధికారుల కోసం హన్వాడ మండలం పిల్లిగుండు గ్రామంలో నిర్మించిన నివాస భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అడవుల సంరక్షణ కోసం ఫారెస్టు బీట్ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని అడవులు సంరక్షణ కోసం అనుక్షణం ఎంతో కష్టపడుతున్నారని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని ఎదుర్కొని సమాజం బాగుండాలంటే అడవులు బాగుండాలనే ఆశయంతో బీట్ అధికారులు 24/7 పనిచేస్తున్నారని ఆయన అభినందించారు. అనంతరం ప్రజలతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణా సుధాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఎఫ్ఓ సత్యనారాయణ , పిడి డిఆర్డిఎ నర్సింహులు, ఎంపిపి బాల్‌రాజు, ఎంపిటిసి మునేమ్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖద్రీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్, నాయకులు బి.సుధాకర్ రెడ్డి, లింగం నాయక్, శేఖర్ నాయక్, వెంకటాద్రి, వేముల కృష్ణయ్య, అధికారులు అనఅధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ప్రజాపక్షం/అడ్డాకుల : మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం వనపర్తి నియోజకవర్గం బలీదుపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గుడిసె చిన్న బూసన్న గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధ చెందుతూ సోమవారం రోజు తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి ప్రగాఢ సానుభూతి పంపుతూ స్థానిక నాయకుల ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటరెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మొగులయ్య, దేవరాజు, మన్యం, కురుమూర్తి, శ్రీనివాసులు, ఆంజనేయులు, వెంకటేశ్, శివ, యాదయ్య సాగర్, ఎంపీటీసీ గణేష్, మాజీ సర్పంచు పద్మ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

హోరా హోరీగా తైబజార్ వేలం

ప్రజాపక్షం/బాలానగర్ : బాలానగర్ తై బజార్ వేలంపాట మంగళవారం హోరా హోరీగా కొనసాగింది. బాలానగర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎంపిడిఓ, ఎంపీఓ , ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన తై బజార్ వేలం పాటలో గ్రామానికి చెందిన జోగని శేఖర్, అస్మా, సుల్తానా, కటవత్ జగదీశ్, బోయ కిరణ్, భాగం నరసింహ, పోచమొని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ వేలం పాటలో చివరికి 5,47,500 రూపాయలకు బాలానగర్ తై బజార్ వేలంను జోగిని శేఖర్ దక్కించుకున్నారు. రెండవ స్థానంలో మైనార్టీ మహిళా అస్మా సుల్తానా నిలిచారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

పారదర్శకంగా అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియ

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. హైదరాబాద్ దేశోద్ధారకభవన్‌లో మంగళవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రధాన అసోసియేషన్ లే కాకుండా కుల సంఘాల పేరిట కూడా సంఘాలు ఏర్పాటు అవుతుండడంతో జర్నలిస్టుల మధ్య ఐక్యత కొరవడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిజానికి గౌరవం రావాలంటే అర్హులైన వారికే అక్రిడిటేషన్ అవసరమని, అయితే ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రస్తుతం తెలంగాణలో 22వేల మందికి అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, ఒక హైదరాబాదులోని 4,500 మంది ఉన్నారని చెప్పారు. అక్రిడిటేషన్లు అర్హులకు మాత్రమే అందాలని, ఇందుకు రానున్న రోజుల్లో ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి ఒకే ప్రాంతం అని కాకుండా నగరానికి నాలుగు దిక్కులలో స్థలాలను గుర్తించే ఆలోచన ఉందని అన్నారు. మండల స్థాయి మొదలుకుని జిల్లా, రాష్ట్రస్థాయిలలో గుర్తించి స్థలాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను అనుసరించి ఇళ్ల స్థలాలను జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సైతం సిద్ధంగా ఉన్నదని, అతిత్వరలో అందజేస్తామని శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనుమళ్ల గంగాధర్, కె.ఎన్.హరి ఇతర సభ్యులందరూ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, సాక్షి ఫోటో ఎడిటర్‌గా ఉద్యోగ విరమణ చేసిన కె.రవికాంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన కె.విరాహత్‌అలీ, రాష్ట్ర కార్యదర్శి వి.యాదగిరి, కోశాధికారి ఎం.వెంకట్‌రెడ్డి, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బొమ్మగాని కిరణ్ కుమార్, టియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.అనిల్‌కుమార్, కె.రాజేష్, సయ్యద్ గౌస్ మొయినుద్దీన్ లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఐజెయు జాతీయ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఐజెయు జాతీయ కార్యదర్శి వై.నరేందర్‌రెడ్డి, హెచ్‌యుజె అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, ప్రముఖ సంఘ సంస్కర్త కన్నాట్ సురేంద్రన్, తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.హెచ్.ఎం.కె. గాంధీ, నక్క శ్రీనివాస్, ఎం.ఎ. సర్వర్, ఎండి. అలీముద్దీన్, పి.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భారీగా బెల్లం పట్టివేత..

660 కిలోల బెల్లం, 30 కేజీల అలం స్వాధీనం

ప్రజాపక్షం/హైదరాబాద్: పంటలు పండించే పంట పొలాల్లో నాటుసారా తయారీ సన్నాహాలను ఎక్సైజ్‌శాఖ భగ్నం చేసింది. గిరిజన తండాల ముసుగులో కొందరు వ్యాపారులు తమ లాభాల కోసం నాటుసారా తయారీకి పూనుకుంటున్నారు. నిత్యం తండాల్లో దాడులు నిర్వహిస్తు నాటుసారాను అరికడుతూ, గిరిజనుల్లో సారాపై చైతన్యం సదాస్సులతో వారిలో స్ఫూర్తిని నింపుతున్నా.. కొందరు అక్రమార్కులు అధిక సంపాదానకు నాటుసారా తయారీకి పూనుకుంటున్నారు. ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ ఆగస్టు 31 నాటికి తెలంగాణలో నాటుసార తయారీ, అమ్మకాలు, రవాణను లేకుండా చేయాలని అదేశాలు జారీ చేయడంతో అప్రమత్తమైన అబ్కారీ శాఖ ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తు ఉన్నా.. ఎక్కడో ఒక దగ్గర నాటుసారా తయారీకి అవసరమైన ముడి సరుకుగా ఉన్న బెల్లం, అలంను బ డా వ్యాపారులు సరపరా చేస్తు సోమ్ము చేసుకుంటున్నారు. అచ్చంపేట నియోజకవర్గం, లింగాల మండలం రాయవరం గ్రామంలో పంట పొలాల్లో తయారు చేస్తున్న నాటుసారా బ ట్టిలను ధ్వంసం చేయడంతో పాటు బెల్లాన్ని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. వ్యవసాయ పొలాల్లో నాటుసారా తయారీకి అవసరమైన బెల్లాన్ని నిల్వ చేశారనే సమాచారం అం దుకున్న తెలుకపల్లి ఎక్సైజ్ సిఐ రమణయ్య తన సిబ్బంది తోపాటు వెళ్లి దాడులు నిర్వహించడంతో 22 బ్యాగుల బెల్లం లభించింది. బెల్లంతో పాటు 30 కేజీల అలం కూడ పట్టుబడింది. 22 సంచుల్లో 660 కిలోల బెల్లంతో పాటు 10 లీటర్ల నాటుసారాను పట్టుకున్నారు. నాటుసారా తయారీ చేయడానికి తయారు చేసిన వంద లీటర్ల బెల్లం పానకాన్ని నేలపాలు చేశారు. నాటుసారా తయారీ కోసం బెల్లాన్ని తీసుకవచ్చిన వి. శ్రీనుపై, బెల్లం అమ్మకాలు జరిపిన వ్యాపారి బిజనపల్లి భాస్కర్ శెట్టిపై కేసు నమో దు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ బెల్లం, అలం విలువ రూ. 50 వేలు ఉంటుందాని సిఐ తెలిపారు. ఈ దాడిలో ఎక్సైజ్ ఎస్ఐ జనార్ధన్, సిబ్బంది గోపాల్ రెడ్డి, నాగార్జున, కృష్ణా, మాజా యిద్‌లు పాల్గోన్నారు. బెల్లాన్ని పట్టుకున్న ఎక్సైజ్ సిబ్బందిని నాగర్‌కర్నూల్ ఎక్సైజ్ సూపరిండెంట్ గాయత్రీ, ఏఈఎస్ సుధాకర్ అభినందించారు.

విద్య,వైద్యం, మహిళాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం

మంత్రి సీతక్క

ప్రజాపక్షం/అచ్చంపేట : విద్యా, వైద్యం తోపాటు మహిళాసాధికారత అభివృద్ధికి , మహిళా ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖమంత్రి సీతక్క అన్నారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె అచ్చంపేట పట్టణంలోని ఎసిఆర్ గార్డెన్‌లో మహిళాసమైక్యతో ముఖాముఖి మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె 50కోట్ల 10లక్షల చెక్కులు పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మెప్మా మహిళాగ్రూపులకు ఈనిధులు ఇస్తున్నట్లు తెలిపారు. మహిళా గ్రూపులకు ఈనిధులను మంచిగావాడుకొని ఆర్థికపరిపుష్టికావాలని సూచించారు. కోటి మందిమహిళలు కోటిశ్వరులు కావాలనేది సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని అందులో భాగంగానే ఈనిధులు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మొదటిసంవత్సరం 20వేలకోట్ల వడ్డీలేని రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. యూనిఫామ్ నిర్వహణనుంచి 30లక్షల విద్యార్థులకు బట్టలు కుట్టించామని, మరో 30లక్షల మంది విద్యార్థులకు కుట్టించనున్నట్లు ఆమె తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు రూ.10లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం అమ్రాబాద్ మండలం తెలుగుపల్లిగ్రామంలో 3.50కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బాబాలికల నూతన భవనాన్ని ప్రారంభించారు. అచ్చంపేట నియోజకవర్గంలో 514మహిళా సంఘాలకు రూ.50.10కోట్లు నిధులు అందించామన్నారు. నల్లమలలో ఏదికోరిన తమప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లికృష్ణారావు ,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోడుభూములకు చెంచులకు హక్కుకల్పించాలి

అడవిలో ఉన్న పోడుభూములు చెంచులకు హక్కుకల్పించాలని మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గంలోని నల్లమలలో సుడిగాలి పర్యటన చేశారు. ఈసందర్భంగా మన్ననూరులోని వనమాలిక అతిథిగృహంలో మంత్రులకు పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించారు. అనంతరం చెంచులతో ముఖాముఖి మాట్లాడుతూ వారి సమస్యలను అడిగితెలుసుకొనిమీరు ఇచ్చిన దరఖాస్తు నాకు రాజముద్రలాదాచి ప్రతి ఒక్కరికి ప్రతిపనిని పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా డిఎఫ్ఓ, జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్, ఎమ్మెల్యే వంశీకృష్ణతో చర్చించి దున్నిన పోడుభూములను వ్యవసాయం చేసుకొని ఇవ్వాలని ఆదేశించారు కాని కొత్తభూములు సాగుచేయోద్దని ఆమె అన్నారు. అడవిని నరికితే పంటపొలం మాత్రమే అవుతుందని అడవినిపెంచుకుంటే ఆరోగ్యంతోపాటు ఆదాయం కూడా వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు అమ్రాబాద్ జడ్పిటిసి డాక్టర్ అనురాధ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రైతు బీమా చెక్కు పంపిణీ

ప్రజాపక్షం / పెబ్బేరు : పెబ్బేరు మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్ల నాగరాజు గత 20 రోజుల కింద రోజువారి పని చేస్తుండగా ఆకస్మాత్తుగా చనిపోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీమా కింద వారి కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కును ఎమ్మెల్యే మెగారెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ , సురేందర్ గౌడ్ , వెంకటేష్ సాగర్ , రామన్ గౌడ్ , రాముడు, శాఖాపూర్ గ్రామ అధ్యక్షులు పుట్ట తిరుపతయ్య, గొల్ల రామకృష్ణ, సహదేవుడు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు తప్పనిసరి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రజాపక్షం / వనపర్తి టౌన్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాల ఏర్పాట్లపై జిల్లా సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎక్కడక్కడ మరుగుదొడ్లు, తాగునీటి వసతి అవసరం ఉందో గుర్తించి వాటిల్లో వేగంగా నిర్మాణాలు ప్రారంభించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్పందిస్తూ 154 అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, 50 కేంద్రాల్లో తాగునీటి వసతి, 10 కేంద్రాల్లో అప్గ్రేడషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మిబాయి, పంచాయతీరాజ్ కార్య నిర్వాహక, ఇంజనీర్ మల్లయ్య, సిడిపిఓలు , సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పదవులు శాశ్వతంకాదు సేవలు చిరస్మరణీయం

మంత్రి జూపల్లికృష్ణారావు

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : ప్రజాప్రతినిధులకు పదవులు శాశ్వతంకాదని చేసిన సేవలు ప్రజల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని టూరిజం ఎక్సైజ్ శాఖమంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. ఎంపిపి సొంతఖర్చులతో త్రిచక్రాల సైకిళ్లు, దుస్తులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లికృష్ణారావు పాల్గొని 20మంది వికలాంగులకు మూడుచక్రాల సైకిళ్లు మండలపరిధిలోని అన్నిగ్రామాల పారిశుద్ధ్యకార్మికులకు పంపిణీచేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంపిపి సొంతఖర్చులతో వికలాంగులకు సైకిళ్లను, పారిశుద్ధ్యకార్మికులకు నూతన దుస్తులను పంపిణీచేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్, జడ్పిటిసి మేకలగౌరమ్మచంద్రయ్య, గ్రంథాలయ జిల్లా మాజీచైర్మన్ నాగపూర్ విష్ణు, తాజామాజీ సర్పంచులు వెంకటేశ్వర్‌రెడ్డి, సత్యం, చిన్నయ్య, ధర్మేందర్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసీల్దార్ భవనం ప్రారంభోత్సవం

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి ః పెద్దకొత్తపల్లి మండలకేంద్రంలో ఎస్‌టిఎఫ్ నిధులతో రూ.కోటి 75లక్షలతో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్ అధ్యక్షతన మంగళవారం టూరిజం ఎక్సైజ్‌శాఖమంత్రి జూపల్లికృష్ణారావు ప్రారంభించారు. ఎమ్మార్వో భవన నిర్మాణానికి అదనంగా రూ.40లక్షలు నిధులుకావాలని మంత్రి జూపల్లికి పంచాయతీరాజ్ ఏఈ కోరారు. కార్యక్రమంలో ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్, జడ్పిటిసి మేకలగౌరమ్మచంద్రయ్య, తహసీల్దార్ ఎండి యూసుఫ్‌అలీ, వైస్ ఎంపిపి దీప్తిలక్ష్మణరావు, ఎంపిటిసిలు రవికుమార్ శశికళ శివశంకర్, తలారి వెంకటస్వామి, రామచంద్రయ్య, ప్రతాపరెడ్డి, తాజామాజీసర్పంచులు వెంకటేశ్వర్‌రెడ్డి, చిన్నయ్య, సత్యం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టేట్‌ర్యాంకు విద్యార్థినికి ఘనంగా సన్మానం

ప్రజాపక్షం/కల్వకుర్తి : తెలంగాణ ఇంటర్‌పరీక్ష ఫలితాల్లో స్టేట్ 4వర్యాంకు సాధించిన కల్వకుర్తి ప్రభుత్వ స్కూల్‌పూర్వ విద్యార్థిని ఆదిలక్ష్మి ని ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన, ఉపాధ్యాయులు శాలువాకప్పి మంగళవారం ఘనంగా అభినందించారు. ప్రభుత్వహైస్కూల్ విద్యార్థులు విద్య విజ్ఞానం , చదువు, క్రమశిక్షణతోఉంటూ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడంలో ముందువరుసలో ఉంటారని చెప్పడానికి మాపూర్వవిద్యార్థిని ఆదిలక్ష్మి నిదర్శనమన్నారు. ఇప్పుడున్న పదోతరగతి విద్యార్థులు ఆదిలక్ష్మి ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులుబాగా చదివి ఉత్తమమైన ర్యాంకులుసాధించి పాఠశాలకు, కళాశాలకు మంచిపేరుతేవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్, అధ్యాపకులు వేణు, రాజేష్, శ్రీనివాస్,లక్ష్మి కాంత్, సాగర్, సంతోష్, జైపాల్‌రెడ్డి, వెంకటరమణ, కవిత, రియాజ్ పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను సన్మానించిన నాయకులు

ప్రజాపక్షం/వంగూర్ : రాష్ట్రశిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క నల్లమల పర్యటన అచ్చంపేట నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మంగళవారం అచ్చంపేట ఎంఎల్ఏ డాక్టర్‌వంశీకృష్ణ, మండలకాంగ్రెస్‌పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీసర్పంచ్ ,శంకర్‌యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మైనార్టీలకు ఎల్లప్పుడూ సహకారం

ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : ముస్లిం మైనార్టీలకు ఎల్లప్పుడూ నాసహకారం ఉంటుందని ఎమ్మెల్యే కూచుకుళ్లరాజేష్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని మినీట్యాంక్‌బండ్‌పై ఉన్న హజరత్‌బాలేషహీద్ రహమతుల్లా అలైదర్గా ఉర్సు ఉత్సవాలలో ఆయన పాల్గొని దర్గాముతపల్లి, ముస్లిం మతగురువుల ఆశీర్వచనాలు అందుకున్నారు. గంధోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లింలతో కలిసి పాల్గొన్నారు. ముస్లింమైనార్టీలకు నావంతుగా ఎప్పుడు సహకారం ఉంటుందన్నారు. ఏ సమస్య ఉన్న ఏఅవసరం ఉన్న అభివృద్ధికోసం ముందు ఉంటానన్నారు. అనంతరం దర్గా ముతవల్లి మహ్మద్ అయాజ్‌ఖాన్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముస్లిమత పెద్దలు మహ్మద్‌సాదిక్, ఫాషా, షేఖ్‌యాకుబ్, బవాజిర్, అబ్దుల్‌హాక్, ముస్లిం మైనార్టీ నాయకులు మహ్మద్‌ఖాదర్, మహ్మద్‌పాషఖాద్రీ పాల్గొన్నారు.

వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

ప్రజాపక్షం / చిన్నంబావి : చిన్నంబావి మండలంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ , జడ్పీటీసీలు మాట్లాడుతూ కరెంట్ ఏఈ అప్పల నాయుడును ప్రజా ప్రతినిధులు లేకుండా సబ్ స్టేషన్‌కు భూమి పూజ ఏ విధంగా చేస్తారని నిలదీశారు. మిషన్ భగీరథ ఏఈ తేజాను ప్రశ్నించిన కొప్పునూరు గ్రామ ఎంపీటీసీ తగరం లక్ష్మీ కొప్పునూరు గ్రామంలో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్లు సరిగా లేవని, గ్రామంలో అదేవిధంగా మిషన్ భగీరథ నీళ్లు సరిగా లేవని, తోక పురుగులు వస్తున్నాయన్నారు. వర్షకాలంలో సీజన్ పశువులకు , గొర్రెలకు గాలికుంటు వ్యాధులు రాకుండా టీకాలు వేయాలన్నారు. పలు సమస్యలను వెంటనే స్పందించాలన్నారు. అనంతరం ఎంపీపీ, ఎంపీటీసీలను శాలువాతో సన్మానించి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమ్మ, వైస్ ఎంపీపీ పుష్పలత, కో ఆప్షన్ ఖాజాపాషా, వివిధ గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సేవ చేస్తేనే గుర్తింపు

ప్రజాపక్షం / పాన్‌గల్ : ఎం

పచ్చదనానికి మొదటి ప్రాధాన్యత

పజాపక్షం/చర్లపల్లిః మున్సిపాలిటీలో పచ్చదనానికి మొదటి ప్రాధాన్యతనిస్తానని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.మంగళవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి శిల్పా నగర్ నర్సరీలు,పార్కులను పరిశీలించారు.చెరువు గట్టు మీద ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో రెండు మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిషనర్,వైస్ చైర్మన్,కౌన్సిలర్ గోక కళావతి,మున్సిపల్ డిఈ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.15 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులు

ప్రజాపక్షం/మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్‌లోని విష్ణుపురి కాలనీలో రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత ఖచ్చితంగా పాటించాలని, త్వరితగతంగా పూర్తి చేయాలని అధికారులను, కంట్రాక్టర్‌ను కోరారు. జిహెచ్ ఎంసి ఏఈ దీపక్,మూర్తి, వెంకటేష్, హనుమాన్, రామ్మోహన్ రావు, వేణు, రవి తదితరులు కార్పొరేటర్ వెంట ఉన్నారు.

కాప్రా,ఎఎస్‌రావు నగర్ లయన్స్ క్లబ్ కమిటీ ఎన్నిక

పజాపక్షం/చర్లపల్లిః కాప్రా,ఏఎస్ రావు నగర్ లయన్స్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్ష,కార్యదర్శులుగా ఎం శ్రీదేవి,సిహెచ్ వరప్రసాద్, కోశాధికారిగా పివి నరేష్‌లు ఎన్నుకుని మాజీ అధ్యక్షులు కంతేటి విజయ్‌కుమార్, మొదటి డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇన్నారెడ్డిలు ప్రమాణ స్వీకారం చేయించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న డిస్ట్రిక్ట్ 320సి గవర్నర్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా క్లబ్ చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.ప్రపంచ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా డాక్టర్ అన్వేష,దినేష్,అనిల్,సంతోష్‌రావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళ్లెం కృష్ణారెడ్డి,శేఖర్‌రెడ్డి,రామారావు,మురళీచారి, మనోజ్,పిడిజి కెఎన్‌రెడ్డి,బివిరావు,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన వెల్ఫేర్ స్థలంలో సూచిక బోర్డు ఏర్పాటు చేసిన ఎంఆర్ఒ

ప్రజాపక్షం/దుండిగల్ ః దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో డి.పోచంపల్లి 120/11 లో గిరిజన వెల్ఫేర్ సంబంధించిన ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తే సహించేది లేదని మండల తహాసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ అన్నారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ, మండల పరిధిలోని దొమ్మర పోచంపల్లి సర్వేనెంబర్ 120/11 పూర్తిగా 2004 లో మూడు ఎకరాలు పైగా భూమి ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి కేటాయించడం జరిగిందని కోట్లు విలువ చేసే స్థలాన్ని కబ్జాలకు గురీ చేస్తుండడం తమ దృష్టికి రావడం జరిగిందని కొన్ని నిర్మాణాలను కూడా కూల్చివేసిన మళ్లీ తిరిగి కాలం చెల్లిన కోర్టు ఆర్డర్లతో నిర్మాణాలు కొనసాగిస్తు ఉండడం చేత ఆ యొక్క భూమిలో సూచిక బోర్డు ఏర్పాటు చేశామని, పూర్తిగా స్వాధీనం చేసుకొని ఫన్సింగ్ ఏర్పాటు చేసి సంక్షేమ శాఖకు కేటాయించడం జరుగుతుందని ఎవరైనా కబ్జాలకు ప్రయత్నం చేసి బోర్డులను తొలగిస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రూ.1.3లక్షలతో బాక్స్ నిర్మాణ పనులు ప్రారంభించిన కార్పొరేటర్

ప్రజాపక్షం/మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని బిజెఆర్ నగర్ ప్రాంతంలో కోటి మూడు లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన బాక్స్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ వై. ప్రేమ్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటి ఇంజనీర్ లౌక్యా, ఏఈ శ్రీకాంత్, వర్క్స్ ఇనస్పెక్టర్ రజనీ కాంత్ , డివిజన్ నేతలు ఉమేష్‌సింగ్, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, బికె శ్రీనివాస్, సంపత్‌రావు, బ్రహ్మయ్య, అచ్చిరెడ్డి, రాము,నర్సింగ్ రావు, కిషోర్, శ్రీనివాస్, రాము, ములుగు శీను, అరుణ్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి

బిజెవైఎం మండల అధ్యక్షులు దగ్గుల శ్రీహరి గౌడ్

ప్రజాపక్షం/నవాబుపేట ః నవాబుపేట మండల కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలపై డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షులు దగ్గుల శ్రీహరి గౌడ్ మాట్లాడుతూ, గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1ః100 ప్రకారం క్వాలిఫై చేయాలి. గ్రూప్2 గ్రూప్3 నోటిఫికేషన్ లలో అదనంగా పోస్టులను పెంచాలి. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. అన్ని నియామకాల మహిళ అభ్యర్థులకు 33 రిజర్వేషన్ కేటాయించాలి. జాబ్ క్యాలెండర్ ని వెంటనే విడుదల చేయాలి. అదేవిధంగా పోలీస్ కానిస్టేబుల్ నియామకాల అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో నంబర్ 46ను వెంటనే రద్దు చేయాలి. అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ సెల్ కన్వీనర్ వి.హనుమంత, ఐటీ సెల్ కన్వీనర్ యు హనుమంత్, మండల ప్రధాన కార్యదర్శులు, శివచందర్ రెడ్డి, శివకుమార్ యాదవ్, ప్రభాకర్ చారి, ఉపాధ్యక్షులు, శివప్రసాద్ గౌడ్, కరుణాకర్, కార్యదర్శులు, హరికృష్ణ, సుదర్శన్, మరియు బీజేవైఎం నాయకులు, నితీష్ గౌడ్, మురళి, సంపత్, ప్రశాంత్, శ్రీకాంత్, శ్రీనివాస్, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

రైతుల సహకారంతో భూ సర్వే పనులు ప్రారంభం

ప్రజాపక్షం / కొడంగల్ ః రైతుల సహకారంతో మెడికల్ కాలేజ్ భూ సర్వే పనులు ప్రారంబించడం జరిగిందని తహశీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 19 అసైన్డ్ భూమిలో దాదాపు 45 మంది రైతులు సాగు చేసుకుంటుండగా వారితో దశాల వారిగా మంతానాలు చేసి మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, వెటర్నరీ కాలేజ్ నిర్మాణాలకు ఒప్పందం చేయడం జరిగిందన్నారు. ఈ శుభసందర్భంగా రైతుల సహకారంతో భూ సర్వే పనులు ప్రారంబించడం జరిగిందన్నారు. సర్వే పనులు చేపట్టి త్వరలోనే అట్టి భూమిని మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. సర్వే పనులు ప్రారంబం కావడంతో అట్టి భూములను పరిశీలించేందుకు ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అక్కడికి వెళ్లడంతో అక్కడ సాగు చేసుకుంటున్న రైతులు కొంత మంది మాకు న్యాయం చేయాలని భూమికి భూమి ఇచ్చేందుకు కృషి చేయాలని వేడుకోవడంతో దీనిపై ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రతి రైతుకు న్యాయం చేస్తామని హామిలుత ఇవ్వడంతో రైతులు శాంతించారు. వీరితో పాటు యూత్ కాంగ్రెస్ నాయకుడు కృష్ణంరాజు, తహశీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

రైతులు దేవుడితో సమానం

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

ప్రజాపక్షం/నవాబుపేట్ ః పంట పండించే రైతు దేవుడితో సమానం రైతు కష్టపడి పంట పండించకపోతే మనకు కడుపు నిండదు అని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం నవాబ్ పేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో రైతు భరోసా పథకం పై రైతుల నుండి ముఖాముఖి ద్వారా పలు సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఏఏ పంటలను ఎక్కువగా పండిస్తారని, పంటలు పండించే క్రమంలో పలు సమస్యల పైన రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, మన దేశం 70 శాతం వ్యవసాయం పై ఆధారపడి ఉందన్నారు. రైతుల నుండే నేరుగా సమస్యలు తెలుసుకోవడానికి గ్రామాలను సందర్శిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు రైతులకు చేరాలన్న సదుద్దేశంతో రైతుల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని ఆయన అన్నారు. కూరగాయ పంటలు పండిస్తున్న రైతుల రవాణా సౌకర్యం లేక సరి అయిన సమయంలో మార్కెట్ కు తరలించలేక పోతున్నామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, రవాణా సౌకర్యం కోసం తన వంతు సహాయం చేస్తానని రైతులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు.

నవాబ్ పేట్ మండలాన్ని వెజిటేబుల్ జోన్ గా ప్రకటించాలి ః వ్యవసాయ రైతులు

రైతు భరోసా ను వాస్తవ రైతులకు అందేలా చూడాలని, రైతు భరోసాతో పాటు ఎరువులు, విత్తనాలను సబ్సిడీలో అందించాలని కలెక్టర్ కు విన్నవించారు. నవాబ్‌పేట్ మండలాన్ని వెజిటేబుల్ జోన్ గా ప్రకటించి పండించిన పంటలను మార్కెట్ కు తరలించేందుకు వీలుగా రవాణా సౌకర్యం కల్పించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ల ద్వారా రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లకు సబ్సిడీలు కల్పించాలని రైతులు కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించి తదనుగుణంగా సంబంధిత పంటలు వేసేందుకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని రైతులు కోరారు.

రైతు భరోసా పై రైతుల అభిప్రాయ సేకరణలో భాగంగా పీఎసిఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి, జిల్లా సహకార అధికారి ఈశ్వరయ్య, తహసిల్దార్ జయరాం నాయక్, ఎంపీడీవో అనురాధ,వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, పిఎసిఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత సమాజం కావాలి

ప్రజాపక్షం/వికారాబాద్ జిల్లా ప్రతినిధి ః మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల, ట్రాంజెండర్ సాధికారత శాఖ వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక దవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని వికారాబాద్ పట్టణంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా నుంచి జగ్జీవన్ రావ్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ విద్యార్థులతోటి పోలీస్ డిపార్ట్మెంట్ నార్కటిక్ డిపార్ట్మెంట్ తోటి నిర్వహించడం జరిగింది.అలాగే వికారాబాద్ కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు అంతర్జాతీయ మాదకదవ్యాల మరియు దుర్వినియోగం, అక్రమ రవాణా దినోత్సవం అవగాహన సదస్సు విద్యార్థుల తోటి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు అనేవి తాత్కాలిక సుఖాల కోసం ఉపయోగపడతాయి వీటి అలవాటు వల్ల మనుషుల యొక్క ఆరోగ్యం శారీరకంగా మానసికంగా బలహీనపడి, కుటుంబ సమస్యలు, ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటారు.కాబట్టి విద్యార్థులందరూ మాదక ద్రవ్యాలు వినియోగించద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో మాదక ద్రవ్యాలలో గంజాయిని పట్టుకున్నామని వారికి తగిన శిక్షలు పడ్డాయని కాబట్టి ఇటువంటి మాదకద్రవ్యాలు వినియోగించవద్దని అవి శరీరానికి మనసుకు ప్రమాదకరమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని ఏ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు వాడటం వల్ల మనిషి బలహీన పడతారని వికారాబాద్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో జీవన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడడం వల్ల మనిషి శారీరకంగా మానసికంగా నాశనమవుతాడని దానికి చికిత్స ఇచ్చిన కోలుకునే అవకాశాలు తక్కువ అని దానికి నివారణే ముఖ్యమని తెలపడం జరిగింది. కార్యక్రమంలో బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ వెంకటేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు అనగా, గంజా యి, హెరాయిన్, కొకైన్ మత్తు పదార్థాలు, ఇంజక్షన్లు, వైట్నర్స్, ఉన్నాయని యువత ఈ మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను కిక్కు కోసం నాశనం చేసుకుంటున్నారని వీటితో ఎటువంటి ఉపయోగం లేదని యువత అందరూ మత్తు పదార్థాలు వాడొద్దని ప్రతి సంవత్సరం జూన్ జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటా ము.

2024సంవత్సరం థీమ్: సాక్ష్యం స్పష్టంగా ఉంది, నివారణలో పెట్టుబడి పెట్టండి అనే థీమ్ ఉండడం జరిగింది. తదుపరి అడిషనల్ కలెక్టర్ సుధీర్ గారి చేతుల మీదుగా మాదక దవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సంబంధించిన పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. తదుపరి విద్యార్థుల తోటి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ ఆఫీసర్, జయసుధ,తాండూర్ డవ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు శ్రీనివాసులు సంజీవయ్య, పోలీస్ అధికారులు, డిసిపియు ఇంచార్జ్ శ్రీకాంత్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మిరుపూరు వెంకటేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, మహిళా సాధికారత కేంద్రం బృందం,చైల్డ్ లైన్ టీం, డిసి పిఓటీం విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

టాటా.. బైబై.. ఇక సెలవు!

✻ జిల్లా పరిషత్ సర్వసభ్యుల చివరి సమావేశం ✻ ప్రజా ప్రతినిధులకు శాలువాలతో సన్మానం

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: మేడ్చల్ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లటంలో విశేష కృషి చేసిన జిడ్‌పిటిసి, ఎంపిపి ప్రజాప్రతినిధుల సేవలు మరువలేనివని, వీరికి జిల్లా అధికారులందరూ వెన్నంటి సహకరించారని జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి కొనియాడారు. మంగళవారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్యుల చివరి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజల ద్వారా ఎన్నుకోబడిన స్థానిక ప్రజాప్రతినిధులు ఎవరికి వారు తమ ప్రాంతాలు, గ్రామాల అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించారన్నారు. పదవీ కాలం ముగిసినా ప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజా సేవలో ఉంటూ ప్రజల నుండి గుర్తింపు పొందాలని సూచించారు. అనంతరం ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలను శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ రాను న్న కాలంలో అ ధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పరస్పర సహకారంతో ఆయా ప్రాంతాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. తమ ఐదేళ్ల పాలనా కాలంలో ప్రతి గ్రామం లో వ్యవసాయం, రోడ్లు, వైకుంఠధామాలు, విద్యుత్, నర్సరీలు, డంపింగ్ యార్డుల్లాంటి ప్రజా సంబంధిత పనులను పూర్తి చేయగలిగామన్నారు.

నకిలీ విత్తనరహిత రాష్ట్రంగా మార్చుదాం

మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి

ప్రజాపక్షం/శామీర్‌పేట ః తెలంగాణ రాష్ట్రాన్ని నఖిలీ విత్తనరహిత రాష్ట్రంగా మార్చుదామని మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండల కేంద్రంలోని ఆరెంజ్‌బౌల్ చౌరస్తా వద్ద నకిలీ నిషేధిత పత్తి విత్తనాలను ఎస్‌వోటి, శామీర్‌పేట పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో డిసిపి కోటిరెడ్డి మాట్లాడుతూ సూర్యాపేటకు చెందిన గుండా రాజు ఆదేశాలతో డిసిఎం వాహనంలో 40 సంచుల నిషేధిత పత్తి విత్తనాలను 80 బ్యాగుల్లో సుమారుగా 800 కిలోలు ఎవరికి అనుమానం రాకుండా విత్తన సంచులపై 100 ఖాళీ కూరగాయల బాక్సులను కప్పుకుని మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి మండలం కేంద్రంగా నఖిలీ పత్తి విత్తనాలను సూర్యపేటకు తరలిస్తున్నట్లుగా తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు శామీర్‌పేట ఆరెంజ్‌బౌల్ చౌరస్తా వద్ద శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, ఎస్‌వోటి పోలీసులు, సిబ్బందితో కలిసి రాజీవ్ రహదారిలో వాహన తనికీలు చేపట్టగా డిసిఎం వాహనం (టిఎస్18 టి 6999)లో తరలిస్తున్న నకిలీ విత్తనాలను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ఒక మొబైల్ ఫోన్, డిసిఎం వాహనంతో పాటు మల్లేషం(32)ను అదుపులోకి తీసుకున్నారు. నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్న గుండా రాజును త్వరలో పట్టుకుంటామని చెప్పారు.

ఇటీవలి కాలంలో అనేక మంది రైతులు నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేసిన తర్వాత పంట చేతికి రాక పంటకు పెట్టిన పెట్టుబడి డబ్బులు రాకపోవడంతో ఎందరో రైతులు మనస్తాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. నఖిలీ విత్తనాలను కొనుగోలు చేయకూడదని ఒకవేళ మీ దృష్టికి వస్తే 100 కు డయల్ చేయాలని 9490617444 వాట్సాప్ నెంబర్ ద్వార సమాచారాన్ని చేరవేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి నకిలీ విత్తనాలను నిర్మూలించి నకిలీ విత్తనాల బారి నుంచి రైతులను కాపాడాలని కోరారు. నఖిలీ విత్తనాలను పట్టుకున్న ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్, ఎస్‌వొటి మేడ్చల్ ఇన్స్‌పెక్టర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, వ్యవసాయాధికారి రమేష్, ఎస్‌వోటి, శామీర్‌పేట పోలీసులను అభినందించి రివార్డులు ప్రకటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ ఏసిపి రాములు, ఎస్ఐలు మునీందర్, అనిత, హారిక, సిబ్బంది పాల్గొన్నారు.

సిమెంట్ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

వెంకటాపురం వాసులు

ప్రజాపక్షం/మల్కాజిగిరి: వెంకటాపురం డివిజన్ పరిధిలోని సాయి బృందావన్ కాలనీలో ప్రమాదకరంగా మారిన ఇనుప విద్యుత్ స్థంభాలను వెంటనే మార్చి వాటి స్థానంలో సిమెంట్ స్థంభాలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రతినిధులు అనీల్, కిషోర్‌గౌడ్, లక్ష్మణ్, సుభాష్, బాగ్వనేందర్ తదితరులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డని కల్సి వినతిపత్రం సమర్పించారు. ఇనుప విద్యుత్ స్థంభాలు కాలం చెల్లాయని, విద్యుత్ షాక్ కొట్టే ప్రమాద పరిస్థితిలో ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎల్లగూడెంకు నిధులు కేటాయించలేదు ః గొనె హన్మంతరెడ్డి

ప్రజాపక్షం/శామీర్‌పేట ః బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ఎల్లగూడెం అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు మంజూరు చేయలేదని మూడుచింతలపల్లి మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు, కేశవరం ఎంపిటిసి గోనె హన్మంతరెడ్డి అన్నారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలం ఎల్లగూడెంలో సిసి రోడ్డుకు ఎంపిటిసి నిధులు రూ.4 లక్షలతో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా హన్మంతరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయాంలో రోడ్డు మంజూరుకు నిధులు కేటాయించాలని పలుమార్లు ప్రభుత్వానికి వినతులు చేసిన పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశానని చెప్పారు. అద్రాస్‌పల్లి మెయిన్ రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింహాయాదవ్, మాజి సర్పంచ్ పత్తి యాదగిరి, మాజి ఉపసర్పంచ్ జహంగీర్, గ్రామాధ్యక్షుడు నాగేష్, నాయకులు దయాకర్, నర్సింహా, మంద సంజీవ, ఎల్లం రమేష్, ఎల్లం ప్రవీన్, గోనె సంజీవరెడ్డి, శంకర్‌రెడ్డి, మల్లేష్, అంజనేయులు, బిల్ కలెక్టర్ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులందరికీ రైతు భరోసా కల్పించాలి

ఎంపిపి ముద్దప్పదేశ్‌ముఖ్

ప్రజాపక్షం / కొడంగల్ ః సాగు చేసే ప్రతి రైతుకు రైతు బరోసా కల్పించాలని రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం కొడంగల్ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం హస్నాబాద్ చైర్మెన్ కట్కం శివకుమార్ ఆద్వర్యంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతు బరోసా పథకంపై రైతుల అభిప్రాయాలు, సూచనలను సేకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ అభిప్రాయాలను వెల్లిబుచ్చారు. అనంతరం ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, పిఎసిఎస్ చైర్మెన్ కట్కం శివకుమార్‌గుప్త లు రైతులను ఉద్దేశించి మాట్లాడుతు గత ప్రభుత్వం రైతులతో పాటు రియల్ ఎస్టేట్, భీడు భూములకు, గుట్టలకు వ్యవసాయానికి పనికి రాని భూములకు కూడా రైతు బంధు వర్తింపజేసి వందల ఎకరాల భూస్వాములకు కూడా డబ్బులు ఇవ్వడంతో అసలైన రైతులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రైతు బరోసా పథకం పేరుతో సాగుచేసే రైతులతో పాటు, కౌలు రైతులకు కూడా రైతు బరోసా పథకం వర్తింపజేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలోనే మొట్టమొదటగా రేవంత్‌రెడ్డి సోంత నియోజకవర్గం నుంచి రైతుల వివరాలు సేకరించాలని అధికారుల ఆదేశాల మేరకు కొడంగల్ వ్యవసాయ శాఖ అధికారుల నేతృత్వంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 10 ఎకరాల లోపు సాగుచేసే రైతులతో పాటు కౌలు రైతులకు రైతు బరోసా పథకాన్ని అమలు చేయాలని రైతులు కోరారు. రియల్ ఎస్టేట్ భూములు, గుట్టలు, వ్యవసాయానికి పనికి రాని భూములకు, వందల ఎకరాల భూస్వాములకు ఈ పథకం వర్తించదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. చిన్న, సన్నకారు రైతులను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టిలో పెట్టుకుని మరింత న్యాయం చేసే విధంగా కార్యచరణ రూపొందించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్‌లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు చిన్ననందిగామ సాయిలు, సయ్యద్ అంజాద్, చిదిరి వినోద్‌కుమార్, బస్వరాజ్, రఘుపతిరెడ్డి, అగ్రికల్చర్ ఏడిఏ శంకర్‌రాథోడ్, ఏవో లావణ్య, తహశీల్దార్ విజయ్‌కుమార్‌లతో పాటు రైతులు తదితరులున్నారు.

ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించండిః శంకర్‌నాయక్

ప్రజాపక్షం / కొడంగల్ ః నడిరోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్థంబాన్ని తోలగించాలని కొడంగల్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం వార్డులో పర్యటించి అక్కడ ఉన్నటువంటి సమస్యలను తెలుసుకున్న వాటి పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. కోస్గి రోడ్ నుంచి గౌరారం వెళ్లే రహదారిలో బాలాజీనగర్ మూలమలుపు వద్ద ఇనుప కడ్డీలతో ఉన్న విద్యుత్ స్థంబాలు అతి ప్రమాదకరంగా మారాయని పలుమార్లు అధికారులకు పిర్యాధులు చేసిన ఎవ్వరు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. విద్యుత్ అధికారులు ఇకనైన నిర్లక్ష్యం వీడి బాలాజీనగర్‌లో 24 గంటల పాటు నిరంతర విద్యుత్ అందివ్వాలని, ప్రమాదకరంగా మారిన ఇనుప కడ్డీల విద్యుత్

క్రీడ

జింబాబ్వే సిరీస్ టు ఛాంపియన్స్ ట్రోఫీ

టీమ్‌ఇండియా బిజీ షెడ్యూల్ ఇదే!

2024 టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచాక విరాట్ కోహ్లీ, రోహిత్, జడేజా టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో చాలా మంది యంగ్ ప్లేయర్‌లకు తమ సత్తా నిరూపించుకునే అవకాశం లభించనుంది. అయితే టీమ్‌ఇండియా నెక్ట్స్ వరుస షెడ్యూల్స్‌తో బిజీ కానుంది. 2025 ఫిబ్రవరిలో జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ వరకు ఫుల్ బిజీగా ఉండనుంది. ఈ నేపథ్యంలో భారత జట్టు ఆడబోయే షెడ్యూల్ వివరాలను తెలుసుకుందాం.

*** జింబాబ్వేలో భారత పర్యటన:** జులై 6 నుంచి ప్రారంభమయ్యే ఐదు మ్యాచ్‌ల టి20I సిరీస్ కోసం జింబాబ్వేలో భారత్ పర్యటించనుంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో యంగ్ టీమ్ బరిలో దిగనుంది.

*** శ్రీలంకతో టీ20, వన్డే సిరీస్:** జులై 27 నుంచి శ్రీలంకలో భారత్ మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. ఈ సిరీస్‌లో టీ20ల్లో ఆడకపోయినప్పటికీ వన్డే కోహ్లీ, రోహిత్ ఆడే అవకాశం ఉంటుంది.

*** భారత్‌లో పర్యటించనున్న బంగ్లాదేశ్:** సెప్టెంబర్, అక్టోబర్‌లో బంగ్లాదేశ్ రెండు టెస్ట్ మ్యాచ్‌లు, మూడు టీ20ల సిరీస్ కోసం భారత్‌లో పర్యటి ంచనుంది. ఈ టెస్ట్ సిరీస్ 2023– 2025 ఐసిసి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో కౌంట్ అవుతుంది. ఈ సిరీస్ రెండు జట్లకు కీలకం కానుంది.

*** ఇండియాకి కివీస్:** 2024 అక్టోబర్, నవంబర్‌లలో మూడు టెస్ట్ మ్యాచ్‌ల కోసం న్యూజిలాండ్ భారత్‌ను సందర్శించనుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించడానికి ఈ రెండు జట్లకు ఈ సిరీస్ ఎంతో కీలకం.

*** భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా:** 2024 నవంబర్‌లో భారత్, దక్షిణాఫ్రికా నాలుగు మ్యాచ్‌ల టీ20I సిరీస్ ఆడుతాయి. టీ20 ప్రపంచ కప్ ఫైనల్ తర్వాత మళ్లీ ఈ రెండు జట్లు ఈ సిరీస్ కోసం తొలిసారి తలపడుతాయి.

*** బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ:** 2024 నవంబరు నుంచి జనవరి 2025 వరకు ఐదు టెస్టుల సిరీస్ కోసం భారత్ ఆస్ట్రేలియా వెళ్తుంది. కీలక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం తలపడుతాయి.

*** ఇంగ్లాండ టూర్ ఆఫ్ ఇండియా:** 2025 జనవరి, ఫిబ్రవరిలో ఇంగ్లాండ ఐదు టి20లు, మూడు వన్డేల కోసం భారత్ పర్యటనకు రానుంది. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఈ సిరీస్ రెండు జట్లకు కీలకం కానుంది.

*** ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ:** 2025 ఫిబ్రవరి, మార్చిలో పాకిస్థాన్‌లో జరుగుతున్న ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ పాల్గొంటుంది. అయితే భారత్ పాక్ వెళ్లడంపై ఇంకా స్పష్టత రాలేదు.

యూరో కప్ క్వార్టర్స్‌కు పోర్చుగల్

క్షమాపణలు చెప్పిన రొనాల్డ్

న్యూఢిల్లీ : జర్మనీ వేదికగా జరుగుతున్న ప్రతిష్మాత్మక యూరో ఛాంపియన్‌షిప్‌లో పోర్చుగల్ క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. స్లోవేనియాతో ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో పెనాల్టీ షూటౌట్‌లో పోర్చుగల్ 30 గోల్స్ తేడాతో స్లోవేనియాపై విజయం సాధించి క్వార్టర్స్ బెర్తును ఖాయం చేసుకుంది. యూరో కప్‌లో పసికూన జార్జియా చేతిలో పరాజయం పాలై తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న పోర్చుగల్, ఆ తర్వాత వరుస విజయాలతో యూరో కప్ క్వార్టర్ ఫైనల్స్ చేరింది. అయితే ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత క్రిస్టియానో రొనాల్డో ఫ్యాన్స్‌కు క్షమాపణలు చెప్పడం సంచలనంగా మారింది. ఎందుకంటే? ఈ మ్యాచ్‌లోని రౌండ్ 16లో పోర్చుగల్‌తో స్లోవేనియా తలపడింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు ఎలాంటి గోల్స్ చేయలేదు. దీంతో ఇరు జట్ల స్కోర్ 00గా నమోదైంది. అంతే కాకుండా మ్యాచ్ అదనపు సమయానికి దారి తీసింది. ఈ అదనపు సమయం ఆరంభంలోనే పోర్చుగల్‌కు బంగారం లాంటి అవకాశం దక్కింది. పోర్చుగల్ పెనాల్టీని సంపాదించింది. స్టార్ ప్లేయర్ రొనాల్డో కొట్టిన కిక్‌ను స్లోవేనియన్ గోల్ కీపర్ జాన్ ఓబ్లాక్ సేవ్ చేశాడు. దీంతో పోర్చుగల్‌కు అందివచ్చిన అవకాశం చేజారింది. దీంతో రొనాల్డో కన్నీళ్లు పెట్టుకున్నాడు.

ఈ అదనపు సమయంలోనూ ఇరు జట్లు ఎలాంటి గోల్స్ చేయకపోవడం వల్ల మ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌కు మళ్లింది. పెనాల్టీ షూటౌట్‌లో రొనాల్డో మొదటి కిక్‌ని గోల్‌గా మలిచాడు. ఈ గోల్ చేసిన అనంతరం రొనాల్డో పోర్చుగల్ అభిమానులకు క్షమాపణలు చెప్పుకుంటూ సంబరాలు చేసుకున్నాడు. ఆ తర్వాత మిగిలిన ఆటగాళ్లు కూడా గోల్స్ చేయడంతో 30తో స్లోవెనియాపై పోర్చుగల్ విజయం సాధించి క్వార్టర్స్ చేరింది. పోర్చుగల్ గోల్‌కీపర్ డియోగో కోస్టా స్లోవేనియా ప్లేయర్లు కొట్టిన మూడు కిక్‌లను అద్భుతంగా సేవ్ చేసిన స్లోవెనియా గోల్ కీపర్ ఓబ్లాక్‌ను రొనాల్డో మెచ్చుకున్నాడు. ప్రారంభంలో దుఃఖం ముగింపులో ఆనందం అంటూ ఆన్ ఫీల్డ్ ఇంటర్వ్యూలో రొనాల్డో ఆనందం వ్యక్తం చేశాడు. ఫుట్ బాల్ అంటే అదే. ఇవి వర్ణించలేని క్షణాలంటూ భావోద్వేగానికి గురయ్యాడు. అయితే రొనాల్డో క్షమాపణలు చెప్పే వీడియో వైరల్ కావడంతో ఈ స్టార్ ప్లేయర్‌పై సానుభూతి వెల్లువెత్తింది. రొనాల్డో క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. రొనాల్డో చాలా మంచి ఆట గాడని, ఆటలో ఇవన్నీ సహజమని క్షమాపణలు చెప్పాల్సిన పని లేదని పలువురు కామెంట్లు చేస్తున్నారు.

తప్పులు చూపినందుకు టార్గెట్

నా కెరీర్ ముగించాలనేదే వాళ్ల ప్లాన్'

టార్ రెజ్లర్ బజరంగ్ పునియా జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా)పై తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశాడు. నాడాలోని లోపాలు ఎత్తి చూపినందుకు గానూ వారు తనను లక్ష్యంగా చేసుకుని, రెజ్లింగ్‌లో కొనసాగకుండా కుట్రలు పన్నుతున్నారంటూ ఆరోపించాడు. నాడా నన్ను టార్గెట్ చేసిందని ఈ చర్యలతో స్పష్టమవుతోంది. నన్ను రెజ్లింగ్‌లో కొనసాగకుండా చేయాలని కుట్ర పన్ను తున్నారు. వాళ్ల దగ్గర ఎటువంటి సమా ధానాలు లేవు. అంతే కాకుండా తాము తమ తప్పులకు బాధ్యత కూడా తీసుకోవడం లేదు. కేవలం అథ్లెట్‌ను వేధించడమే లక్ష్య ంగా పెట్టుకున్నారు. వారి లోపాలను ఎవ రూ ప్రశ్నించకూడదని నాడా అనుకుం టోంది. ఎవరైనా అలా చేస్తే వాళ్లను టార్గెట్ చేస్తోంది. వాళ్లను ఆటలో కొనసాగకుండా చేయాలను కుంటోంది. నాడా అహం కార ంపై నేను కచ్చి తంగా పోరాడుతాను. దీనికి మా లాయర్ త్వరలోనే బదులిస్తాడు' అం టూ బజ్‌రంగ్ ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశాడు.

మోక్షజ్ఞ ఉహించని మేకోవర్

ఎప్పుడు నుంచో టాలీవుడ్ లో మంచి మోస్ట్ అవైటెడ్ గా ఉన్న కొన్ని క్రేజీ డెబ్యూ లలో నందమూరి నటసింహం నందమూరి వారసుడు నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ ఎంట్రీ కూడా ఒకటి. ఎప్పుడో సింహా సమయం నుంచి కూడా బాలయ్య అభిమానులు నందమూరి అభిమానులు మోక్ష ఎంట్రీ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే మధ్యలో బాలయ్య చాలా సార్లు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేస్తూ వచ్చారు. అయితే ఫైనల్ గా ఇప్పుడు మోక్షజ్ఞ టాలీవుడ్ ఎంట్రీకి అంతా క్లియర్ అవుతుంది. ఇక ఈ సమయంలో తన లేటెస్ట్ మేకోవర్ చూసి అయితే బాలయ్య అభిమానులు మురిసిపోతున్నారు. ఇన్ని రోజులు సాధారణ సింపుల్ లుక్ లోనే కనిపించిన మోక్షజ్ఞ లేటెస్ట్ గా ఒక సూపర్ స్టైలిష్ లుక్ లోకి మారిపోయాడు. అసలు ఇంత మార్పా అనే విధంగా ఊహించని లెవెల్లో తాను కనిపిస్తున్నాడు. దీంతో తాం నయా లుక్ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ లో మంచి వైరల్ గా మారిపోయింది.

రీల్

వెంకటేష్‌తో మరో హీరోయిన్

టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ చివరిసారిగా సైంధవ్ సినిమాలో కనిపించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. ఇప్పుడు తన తదుపరి చిత్రం కోసం రెడీ అవుతున్నారు. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో యస్‌విసి 58 పేరుతో తెరకెక్కుతున్న కాప్ డ్రామాలో నటించనున్నారు. ఈ సినిమాలో ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరిలు కథానాయికలుగా నటిస్తున్నారు. ప్రీ లుక్ పోస్టర్ ప్రకారం, ఐశ్వర్య రాజేష్ ఎక్సలెంట్ భార్య పాత్రలో నటిస్తుండగా, మీనాక్షి మాజీ ప్రియురాలిగా కనిపించనుంది. రేపు ఉదయం 11:16 గంటలకు పూజా కార్యక్రమాలతో సినిమా ప్రారంభం కానుంది. శ్రీ వెంకటేశ్వరా క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు భారీ బడ్జెట్తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నా రు. ఈ చిత్రానికి సంబంధించిన మరి న్ని వివరాలు రేపు వెల్లడి కానున్నాయి.

మాస్, యాక్షన్ కలయికగా తిరగబడర సామీ' ట్రైలర్

రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'తిరగబడర సామీ' ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకుంది. ఈ సినిమాను దర్శకుడు ఏఎస్.రవికుమార్ చౌదరి తెరకెక్కించగా, పూర్తి యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ సినిమా రానుందని మేకర్స్ తెలిపారు. ఇక తాజాగా ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకునే విధంగా కట్ చేశారు చిత్ర యూనిట్. పిరికివాడిగా ఉండే హీరో, తన చుట్టూ ఏం జరుగుతున్నా పట్టించుకోడు. అయితే హీరోయిన్ మాత్రం తిరగబడే టైప్, ఆమె కారణంగా హీరో ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటాడా అనేది ఈ సినిమాలోని మెయిన్ ప్లాట్ గా ఉండనున్నట్లు ఈ ట్రైలర్ చూస్తే అర్థమ వుతోంది. ఈ సినిమాలో మాళ్వి మల్హోత్రా హీరోయిన్ గా నటిస్తోండగా మన్నారా చోప్రా ఓ కీలక పాత్రలో నటిస్తోంది. మక్రంద్ దేశ్ పాండే విలన్ పాత్రలో నటిస్తుండగా జెబి, భోలె శావలి సంగీతాన్ని అందిస్తున్నారు.

పార్లమెంట్‌లో వాస్తవాలు మాట్లాడిన రాహుల్ గాంధీ

కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో వాస్తవాలు మాట్లాడారని, దేశం కోసం వాస్తవాలు మాట్లాడిన రాహుల్ గాంధీకి ధన్యవాదాలు అని మాజీ ఎం.పి, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంత రావు అన్నారు. గాంధీ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ హిందువుల మధ్య విద్వేషాలను పెంచొద్దన్నారు. హింసను ప్రోత్సహించొద్దన్నారు. న్యాయం గురించి మాట్లాడుతున్న రాహుల్ గాంధీ ఎందుకు క్షమాపణ చెప్పాలని బిజెపిని ఆయన ప్రశ్నించారు. బిజెపి ఓటమి అంచుల నుండి బయట పడిందన్నారు. ఇప్పుడు మోదీ ప్రభుత్వం మెజారిటీ ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం మూడు కొత్త చట్టాలను తెచ్చిందని, కానీ మూడు చట్టాలు ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు కనిపిస్తుందని సందేహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను అణగదొక్కేందుకే చట్టాలు తెచ్చినట్లు అనిపిస్తుందన్నారు. హాజిపూర్‌లో జరిగిన ఘటన మర్చి పోలేనిదన్నారు. నాలుగు ఏళ్లు అవుతున్న ఆ కేసులో హైకోర్ట్ అప్రూవల్ ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. నల్లగొండ కోర్ట్ కూడా నిదితున్ని శిక్షించాలని తీర్పు ఇచ్చిందన్నారు. ఈ కేసును డిజిపి రవి గుప్తా సీరియస్‌గా తీసుకోవాలని కోరారు. హై కోర్ట్ న్యాయ మూర్తికి లేఖ కూడా రాశాను అని హనుమంత రావు తెలిపారు.

దేవాలయ భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లు

ప్రజాపక్షం/హైదరాబాద్: దేవాదాయ భూముల పరిరక్షణ, దేవాదాయ శాఖకు ఆదాయమే లక్ష్యంగా దేవాదాయ శాఖ భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ అధికారులకు ఆదేశించారు. ఆదాయంలేని, శిథిలావస్థకు చేరుకున్న దేవాలయాల పురోగతికి కామన్ గుడ్ ఫండ్ నిధులు వెచ్చించి, సిజిఎఫ్ నిధులకు సార్థకతను చేకూర్చాలని అధికారులకు సూచించారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో దేవాలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించి, భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సౌకర్యాల కల్పనతో పాటు తెలంగాణ సంస్కృతిని చాటేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. బోనాల జాతర నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి బోనాల పోస్టర్, క్యాలెండర్ ను ఆవిష్కరించనున్నట్లు మంత్రి తెలిపారు. మంగళవారం సెక్రటేరియట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో దేవాదాయ భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, బోనాల ఉత్సవాలకు నిధుల మంజూరు, కామన్ గుడ్ ఫండ్ (సిజిఎఫ్) నిధులు తదితర అంశాలపై మంత్రి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావు, అడిషనల్ కమిషనర్ లు జ్యోతి, కృష్ణవేణి, డిప్యూటి కమిషనర్ రామ కృష్ణారావు, అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, ఎస్సీ మల్లికార్జున్ రెడ్డి, డిఈ ఓం ప్రకాశ్, ఈఈ కనకదుర్గా ప్రసాద్, రెడ్కో నుండి ప్రాజెక్ట్ డైరక్టర్ బివి రామకృష్ణ, జనరల్ మేనేజర్ జీఎస్వీ ప్రసాద్, సిజిఎఫ్ కమిటి ఇతర మెంబర్లు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

దేశమంతా విస్తరించిన 'నైరుతి'

ఆరు రోజులు ముందుగా ప్రవేశించిన రుతుపవనాలు

న్యూఢిల్లీ : నైరుతి రుతుపవనాలు జూన్ మధ్యస్థంలో కాస్త మందగించినప్పటికీ సాధారణ సమయం కంటే ఆరు రోజుల ముందుగానే దేశమంతటా విస్తరించాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. మంగళవారం నైరుతి రుతుపవనాలు రాజస్థాన్, హర్యానా, పంజాలోకి ప్రవేశించాయి. దీంతో ఈనెల 8వ తేదీన నాటికి దేశమంతా విస్తారించాల్సి ఉన్న రుతుపవనాలు మంగళవారం నాడే వచ్చినట్లు ఐఎండి ఒక ప్రకటనలో పేర్కొంది. కాగా, రుతుపవనాలు సాధారణం కంటే రెండు, ఆరు రోజుల ముందుగానే మే 30న కేరళ, ఈశాన్య ప్రాంతంలోకి వచ్చాయి. జూన్ 11 నుండి జూన్ 27 వరకు దేశంలో 16 రోజులు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది, ఇది జూన్‌లో మొత్తం సాధారణం కంటే తక్కువ వర్షపాతానికి దారితీసింది. జూన్‌లో సాధారణ వర్షపాతం 165.3 మిమీకు గానూ, 147.2 మిమీ వర్షపాతం నమోదైంది, ఇది 2001 నుండి తక్కువ వర్షపాతం నమోదు కావడం ఏడవసారి. దేశంలో నాలుగు నెలల రుతుపవనాల సీజన్‌లో నమోదైన మొత్తం 87 సెంటీమీటర్ల వర్షపాతంలో జూన్ వర్షపాతం 15 శాతం. సాధారణంగా, నైరుతి రుతుపవనాలు జూన్ 1 నాటికి కేరళలో ప్రారంభమై, జూలై 8 నాటికి దేశం మొత్తం విస్తరిస్తాయి. సెప్టెంబర్ 17 నాటికి వాయువ్య భారతదేశం నుండి వెనక్కి వెళ్ళడం ప్రారంభించి అక్టోబర్ 15 నాటికి పూర్తిగా వెళ్లిపోతాయి. కాగా, ఈ ఏడాది రుతుపవనాలు షెడ్యూల్ కంటే ముందే దేశం మొత్తం విస్తరించగా, ఇలా జరగడం ఇది వరుసగా మూడవ సంవత్సరం కావడం గమనార్హం. 2022, 2021లోనూ రుతుపవనాలు దేశవ్యాప్తంగా జులై 2న కురిశాయి. 2011 నుండి, రుతుపవనాలు సాధారణ తేదీ కంటే ఏడు సార్లు ముందుగా దేశంలో విస్తరించాయి. గత సంవత్సరం, రుతుపవనాలు జూన్ 8న కేరళలోకి ప్రవేశించాయి, ఇది సాధారణ తేదీ కంటే ఏడు రోజులు ఆలస్యం. ఇక రానున్న నాలుగైదు రోజుల్లో వాయువ్య, తూర్పు, ఈశాన్య భారతంలో రుతుపవనాలు చురుకుగా ఉంటాయని ఐఎండి మంగళవారం తెలిపింది. జులై 2–6 మధ్యకాలంలో బీహార్, అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ, ఉపహిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలలో అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి అంచనా వేసింది. జులై 5–6 తేదీలలో అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గోవా, మధ్య మహారాష్ట్ర, గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాలు, కర్ణాటక తీరప్రాంతాల్లో ఈ సమయంలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. జులైలో భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ సోమవారం తెలిపిన విషయం తెలిసిందే. భారీ వర్షాల వల్ల పశ్చిమ హిమాలయ రాష్ట్రాలు, దేశంలోని మధ్య ప్రాంతాల్లోని నదీ పరీవాహక ప్రాంతాల్లో వరదలు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈశాన్య రాష్ట్రాలు తీవ్ర వరదలతో అల్లాడిపోతున్నాయి. ఈ ఏడాది వరదల కారణంగా 20 జిల్లాల్లో 6.71 లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారు, అసోం వరద పరిస్థితి క్లిష్టంగా ఉంది. మణిపూర్, మిజోరాంలో భారీ వర్షాల కారణంగా నదులు ప్రమాదస్థాయికి చేరాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. 2023 జులై, ఆగస్టులలో హిమాచల్ ప్రదే శ్, ఉత్తరాఖండ్‌లలో వినాశకరమైన వరదలు సంభవించాయి. భారతదేశంలో 2024 రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని ఐఎండి ముందుగా అంచనా వేసింది, దీర్ఘకాల సగటు 87 సెం.మీలో 106 శాతం సంచిత అవపాతం అంచనా వేయబడింది.

గతంలో జాబ్ క్యాలండర్ ఇవ్వలేదేం?

కెటిఆర్, హరీశ్ రావును ప్రశ్నించిన చనగాని దయాకర్

ప్రజాపక్షం/హైదరాబాద్ : పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ సర్కార్ హయంలో ఎందుకు జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని మాజీమంత్రి కెటిఆర్‌ను టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్కార్ హయంలో ఇచ్చిన నోటిఫికేషన్‌లలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని విమర్శించారు. అక్రమాలతో కూడుకున్న నోటిఫికేషన్‌లతో నిరుద్యోగులు పరీక్షలు రాలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అమలు కాని జాబ్ క్యాలండర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆలోచనతో అమలు జరుగుతుందన్నారు. హరీశ్ రావు నిరుద్యోగుల పరీక్షలను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. మోతిలాల్‌ను బలి పశువును చేద్దాం అని హరీశ్ రావు కుట్ర చేశాడని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. హరీశ్ రావు ఎప్పుడు శవాల దగ్గర చలి కాచుకుంటాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలండర్‌తో నిరుద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తెలంగాణలో నిరుద్యోగ సమస్యకు నిర్మూలన దిశగా కృషి చేస్తుందన్నారు. నిరుద్యోగ ద్రోహులు, మళ్లీ నిరుద్యోగుల గురించి మాట్లాడడం నీసిగ్గగా ఉందని చనగాని దయాకర్ బిఆర్ఎస్ పార్టీ నేతలపై తీవ్ర స్థాయిలో విమర్శించారు.

ఖర్గే, ధనఖర్ మధ్య మాటల యుద్ధం

ఖర్గే స్థానంలో జైరామ్ రమేష్ ఉంటే బాగుంటుందన్న రాజ్యసభ చైర్మన్

న్యూఢిల్లీ : రాజ్యసభలో మరోసారి వాడీవేడీ వాతావరణం నెలకొంది. చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేల మధ్య మరోసారి మాటల యుద్ధం కొనసాగింది. ఖర్గే వ్యవహరిస్తున్న తీరును తప్పుపట్టిన ధన్‌ఖర్.. ఛైర్మన్‌ను అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖర్గే స్థానంలో జైరాం రమేశ్ కూర్చుంటే బాగుంటుందన్నారు. 'ఛైర్మన్ పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూ చూడలేదు. సమావేశం మధ్యలో తరచూ లేచి మీకు తోచింది మాట్లాడుతున్నారు. అయినా.. మీ గౌరవాన్ని కాపాడేందుకు చాలా ప్రయత్ని ంచారని ఖర్గేపై మండిపడ్డారు. దీంతో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఏదో చెప్పడానికి లేచి నిలబడితే ఛైర్మన్ ఆయన్ను వారించారు. 'మీరు చాలా తెలివైన వారు. ప్రతిభావంతులు. ఖర్గే చేయాల్సిన పని మీరు చేస్తున్నారు. వచ్చి ఆయన స్థానంలో కూర్చోండి' అని ధన్‌ఖర్ సూచించారు. దీనిపై ఖర్గే స్పందిస్తూ.. 'కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ స్థానం కల్పించారు. బాధ్యతలు అప్పగించారు. ఆమె వల్లే నేను ఇక్కడ కూర్చున్నా'' అని బదులిచ్చారు.

విఆర్ఓలను రెవెన్యూశాఖలోనే కొనసాగించాలి

చిన్నారెడ్డికి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల జాయింట్ ఆక్షన్ కమిటీ వినతి

ప్రజాపక్షం/హైదరాబాద్ : గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్ఓలకు తీవ్ర అన్యాయం చేసిందని, దానిని సరిదిద్దడం ద్వారా న్యాయం చేయాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల జాయింట్ ఆక్షన్ కమిటీ నాయకులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డిని కోరారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ గోల్కొండ సతీష్ నేతృత్వంలో ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం భారత రాజ్యాంగ హక్కులకు విరుద్ధంగా లాటరీ పద్ధతి ద్వారా గత రాత్రికి రాత్రే విఆర్ఓలకు ఆర్డర్లు ఇచ్చి కలెక్టర్లను ఆర్డిఓ లను డిఆర్ఓలు, తాసిల్దారులను పాటు పోలీసులను వారి ఇళ్లకు పంపి బెదిరింపులకు గురిచేసి కార్లలో ఎక్కించుకొని పోయి బలవంతంగా వీఆర్వోలను ఇతర శాఖల్లో పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర శాఖల్లో విఆర్ఓలు మానసికంగా చాలా ఇబ్బంది పడుతున్నారని, కొంత మంది విఆర్ఓలకు గత రెండెళ్లుగా జీతాలు కూడా రావట్లేదని, చాలా మంది ప్రభుత్వేతర శాఖల్లోకి పంపడంతో తమ మానిటరీ బెనిఫిట్స్ కోల్పోతున్నారని తెలిపారు. విఆర్ఓలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవడం ద్వారానే తమ సమస్యలన్ని పరిష్కరించాలని చిన్నారెడ్డిని కోరారు. సెక్రటరీ జనరల్ హరాలే సుధాకర్ రావు, అదనపు సెక్రటరీ జనరల్ పల్లేపాటి నరేష్, వైస్ చైర్మన్లు ప్రతిభ, చింతల మురళిలు చిన్నారెడ్డిని కలిసివారిలో ఉన్నారు.

'హరిత జీవనశైలి'ని అలవరుచుకోవాలి: డి.వై.చంద్రచూడ్

న్యూఢిల్లీ : వాతావరణ మార్పులను విస్మరించకుండా ఉండకూడదని, కర్బన ఉద్గారాలను నియంత్రించి 'హరిత జీవనశైలి'ని అలవరుచుకోవాలని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ ఉద్ఘాటించారు. ఢిల్లీ నుండి మంగళవారం నాడు ఆయన కర్కర్‌దూమా, శాస్త్రి పార్క్, రోహిణి ట్రయల్ కోర్టులకు శంకుస్థాపన చేశారు. సందర్భంగా చంద్రచూడ్ మాట్లాడుతూ ఈ ఏడాది ఢిల్లీ రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలను చూసిందని, వరుసగా రెండు వడగాలుల సీజన్‌ను చూసిన వెంటనే ఒకే రోజు రికార్డు స్థాయిలో వర్షం కురిసిందన్నారు. మన మౌలికసదుపాయాలను మనం జీవిస్తున్న వాస్తవాన్ని ప్రతిబింబించాలని, ఇక ఎంత మాత్రం వాతావరణ మార్పులను విస్మరించకూడదని చెప్పారు.